www.andhrajyothy.com

వెల (Price) : Rs. 8.00

విజయవాడ సిటీ*

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

పేజీలు: 16 + 16 + 32
పేజీల ఆదివారం అనుబంధం

సంపుటి (Volume) : 60
సంచిక (Issue) : 288

ఆదివారం | 2-2-2020

శ్రీవికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, శుక్లపక్షం; తిథి: అష్టమి రా. 8.04 తదుపరి నవమి; నక్షత్రం: భరణి రా. 11.12 తదుపరి కృత్తిక; వర్జ్యం: ఉ. 7.25-9.10; దుర్ముహూర్తం: సా. 4.37-5.22; అమృతఘడియలు: సా. 5.56-7.41; రాహుకాలం: సా. 4.30-6.00; సూర్యోదయం: 6.51; సూర్యాస్తమయం: 6.07

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nalgonda | Nizamabad and Bangalore



● ఆర్థిక వ్యవస్థకు ఊతం...

ఈ బడ్జెట్ ఆర్థిక వృద్ధి వేగాన్ని పెంచుతుంది. కొత్త దశాబ్దంలో ఆర్థిక వ్యవస్థ పునాదులను బలోపేతం చేస్తుంది. ప్రజల ఆదాయం, పెట్టుబడులతో పాటు డిమాండ్, వినియోగాన్ని పెంచుతుంది. ఆర్థిక వ్యవస్థ, రుణ పరపతిని శక్తిమంతం చేస్తుంది. కనిష్ఠ ప్రభుత్వం.. గరిష్ఠ పాలన అన్న మా ప్రభుత్వ విధానానికి ఈ బడ్జెట్ మరింత ఊతమిస్తుంది. పన్నుల ప్రక్రియను కూడా ఇది సులభతరం చేసింది. ఉద్యోగ కల్పన అవకాశాలను పెంచేందుకే ప్రాధాన్యమిచ్చింది. రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేందుకు ఈ బడ్జెట్ దోహదపడుతుంది.

- ప్రధాని నరేంద్రమోదీ

ఆశలపై.. నీళ్లు!

అంకెల్లో బడ్జెట్ రూ.కోట్లలో

మొత్తం బడ్జెట్	30,42,230
పన్ను ఆదాయం	16,35,909
పన్నేతర ఆదాయం	3,85,017
మూలధన వసూళ్లు	10,21,304
రెవెన్యూ లోటు	6,09,219
ద్రవ్య లోటు	7,96,337

అంతా ఆశించినట్లు ఆదాయ పన్ను రేట్లు తగ్గించారు! కానీ, తగ్గింపు కావాలా!? రాయితీలు కావాలా!? అంటూ మెలిక పెట్టారు! కంపెనీలకు డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ ట్యాక్స్ ఎత్తేశారు! ఇన్వెస్టర్ల నుంచి పన్ను పీకడానికి ఎత్తులు వేశారు! ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రైవేటు ఉద్యోగుల 'కనీస పింఛను' పెంపు ఆకాంక్షను పట్టించుకోలేదు! రైతులకు 16 అంశాలతో కార్యాచరణ ప్రణాళిక ప్రకటించారు. కానీ, వారికి నేరుగా ఒనగూరే లబ్ధి ఏమిటో వివరించలేదు! జాతీయ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తున్నా.. నిరుద్యోగులకు ఎన్ని ఉద్యోగాలు కల్పించనున్నారో వెల్లడించలేదు. మహిళా పథకాల గురించి గొప్పగా చెప్పారు. కానీ, మహిళలకు ఈసారి బడ్జెట్‌లో ఏం ప్రకటించారో స్పష్టం చేయలేదు.వెరసి, వివిధ వర్గాల ఆశలపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నీళ్లు చల్లారు! బడ్జెట్ ఏదైనా వేతన జీవులపైనే పన్ను భారమని మరోసారి స్పష్టం చేశారు!

అదే సమయంలో..

మాంద్యంతో సతమతమవుతున్న ఆర్థిక వ్యవస్థకు 'నగదు కళ' తెప్పించడానికి బడ్జెట్లో ప్రయత్నించారు. కొన్నేళ్లుగా కొనసాగుతున్న 'పొదుపు సంప్రదాయాని'కి స్వస్తి చెప్పి.. వేతన జీవులతో ఖర్చు పెట్టించడానికి కంకణం కట్టుకున్నారు! ప్రజల ఆదాయాన్ని, కొనుగోలు శక్తిని పెంచడమే ధ్యేయంగా బడ్జెట్‌కు రూపకల్పన చేశారు. పొదుపు చేయకుండా ఖర్చు చేయండి.. మీ వ్యయమే మాంద్యానికి మందు అంటూ కొత్త సందేశం ఇచ్చారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి రూ.2.83 లక్షల కోట్లు; మౌలిక సదుపాయాల రంగంలో రాబోయే ఐదేళ్లలో కోటి కోట్లు ఖర్చు పెట్టడానికి సంకల్పం చెప్పుకొన్నారు! తద్వారా, ఆర్థిక మాంద్యం జబ్బుకు ఖర్చుతో మలాము పూయడానికి బడ్జెట్ ద్వారా పావులు కదిపారు!

బడ్జెట్ కథనాలు 10, 11, 12, 13, 14, 15 పేజీలలో....

పెరిగినవి...!

పెట్రోలు, డీజిల్, బంగారం, వెండి, సిగరెట్లు రిఫ్రిజిరేటర్లు, జీడిపప్పు, స్ప్లిట్ ఏసీలు, సీసీటీవీ కెమెరాలు, వినైల్ టైల్స్, మొబైల్ ఫోన్ చార్జర్, సెల్‌ఫోన్ విడిభాగాలు.

దిగుమతి చేసుకునే..

కార్లు, పుస్తకాలు, ప్లాస్టిక్స్, వంట నూనెలు, వాటర్ హీటర్లు, హెయిర్ డ్రయర్స్,

తగ్గినవి..!!

ముడి చక్కెర, వెన్నతీసిన పాలు, కొన్ని రకాల మద్యం, కొన్ని ఎలక్ట్రిక్ వాహనాలు, వస్తువులు, సెట్‌టాప్ బాక్సులు, స్పోర్ట్స్ వస్తువులు, మైక్రోఫోన్స్

మెప్పించని బడ్జెట్.. వేతన జీవులకు ఇచ్చినట్టే ఇచ్చి వాత

ఎల్ఐసీలో ప్రభుత్వ వాటాల అమ్మకం.. రైతులకు 4 స్కీమ్‌లు

- డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ ట్యాక్స్ ఎత్తివేత
- ఇన్వెస్టర్లపై తప్పని బాదుడు
- నాన్ గెజిటెడ్ పోస్టులకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్
- జాతీయ నియామక ఏజెన్సీ ఏర్పాటు
- అన్ని జిల్లాల్లో ఆయుష్మాన్ భారత్ ఆస్పత్రులు
- అనుబంధంగా పీపీపీలో మెడికల్ కాలేజీలు
- బ్యాంకు డిపాజిటర్ బీమా 5 లక్షలకు పెంపు
- కొత్త ఇంజనీర్లకు మునిసిపాలిటీల్లో ఇంటర్న్‌షిప్
- జాతీయ స్థాయిలో పోలీసు, ఫోరెన్సిక్ వర్సిటీలు
- విద్యా రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు
- నాలుగేళ్లలో వందకుపైగా కొత్త ఎయిర్‌పోర్టులు
- కొత్తగా ప్రీపెయిడ్ స్మార్ట్ విద్యుత్తు మీటర్లు
- కరెంటు ఎక్కడ కొనుక్కోవాలో ఇక మీ ఇష్టం
- భారత్ నెట్ పరిధిలోకి లక్ష గ్రామ పంచాయతీలు
- రూ.5 కోట్ల వరకూ ఎంఎస్ఎంఈలకు నో ఆడిట్
- మీ డొనేషన్ల వివరాలు నేరుగా రిటర్నుల్లోకి
- ప్రైవేటు పెన్షనర్ల 'కనీస పింఛను' పెంపు లేనట్టే
- ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ ట్రస్టు ఏర్పాటు
- పంట ఉత్పత్తుల రవాణాకు రైళ్లు, విమానాలు
- ఎస్‌హెచ్‌జీల ఆధ్వర్యంలో గ్రామానికో గోదాము
- 20 లక్షల మంది రైతులకు సోలార్ పంపుసెట్లు

● సుదీర్ఘ ప్రసంగం... నీరసించిన నిర్మల!

సుదీర్ఘమైన బడ్జెట్ ప్రసంగం చేయలేక ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నీరసపడిపోయారు. 2 గంటల 41 నిమిషాల పాటు రికార్డు స్థాయి ప్రసంగం చేసిన ఆమె చివర్లో అలసిపోయారు. మూడుసార్లు మంచినీళ్లు తాగారు. సిబ్బంది మంచినీళ్లు తెచ్చేలోగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇచ్చిన చాక్లెట్‌ను తిన్నారు. మరో మంత్రి హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ కూడా నిర్మల వద్దకు వచ్చి చాక్లెట్ ఇచ్చారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా కూడా ఆమెతో మాట్లాడడం కనిపించింది. బడ్జెట్ ప్రసంగ పాఠం ఇంకా రెండు పేజీలు మిగిలి ఉండగా ఆమెకు ఓపిక సన్నగిల్లింది. ఇక ప్రసంగించలేక అక్కడితో ముగించారు.

ఉన్నోళ్లకే ఊరట

ఐటీ దొంగ దెబ్బ.. రేట్ల తగ్గింపు పేరుతో మాయ

మినహాయింపులు వదులుకుంటేనే తగ్గింపు అంటూ మెలిక

ఏకంగా 70 మినహాయింపులపై వేటు.. 80సీ నుంచి కీలకమైనవన్నీ రద్దు

భవిష్యత్తులో మిగతావాటికీ మంగళం.. విస్పష్టంగా ప్రకటించిన మంత్రి నిర్మల

ఒక్కసారి కొత్త స్కీమ్ ఎంచుకుంటే అదే.. వెనక్కి వెళ్లే అవకాశమే ఇవ్వరు!

● శ్లాబులు మారినా.. ఊరట నామమాత్రమే!

స్థూల ఆదాయం	ప్రస్తుత పన్ను	కొత్త విధానంలో	తేడా భారం/ ఊరట
6 లక్షలు	6,500	23,400	16,900
8 లక్షలు	28,600	46,800	18,200
10 లక్షలు	70,200	78,000	7,800
12 లక్షలు	1,11,800	1,19,600	7,800
13 లక్షలు	1,40,400	1,43,000	2,600
14 లక్షలు	1,71,600	1,69,000	2,600
15 లక్షలు	2,02,800	1,95,000	7,800
18 లక్షలు	2,96,400	2,88,600	7,800
20 లక్షలు	3,58,800	3,51,000	7,800

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: వేతన జీవులపై దొంగ దెబ్బ. రేట్ల తగ్గింపు పేరిట ఊరిస్తూనే కొత్త షరతులతో ఊహించని షాక్. ఆదాయపన్ను విషయంలో కేంద్రం మసి పూసి మాయ చేయడమే ఇందుకు కారణం. 'అశ్వత్థామ హతః కుంజరః' చందంగా.. ఆదాయ పన్ను రేట్లు తగ్గిస్తున్నానని ఘనంగా ప్రకటించుకుంటూనే షరతులు వర్తిస్తాయని చల్లగా చెప్పింది!! ఐటీ రిటర్నుల దాఖలుకు ఎవరి సాయమూ అక్కర్లేకుండా 'పాత' పద్ధతిని సరళీకరించామని గొప్పలు చెప్పుకొంటూనే.. సామాన్యుడిని 'కొత్త' గందరగోళంలో పడేసింది! పన్ను

మిగతా 11వ పేజీలో...

వర్సిటీలో రాజధాని నినాదాలు

నలుగురు విద్యార్థులపై సస్పెన్షన్ వేటు

వర్సిటీ హాస్టల్ నుంచీ పంపివేసిన వైనం

సెలవు రోజు హడావుడిగా ఉత్తర్వులు జారీ

నాగార్జున ఇన్‌చార్జి వీసీ తీరుపై విస్మయం

8

చీకటి మాటున 'తరలింపు'!

- ఆదమరచి నిద్రపోయే వేళ జీవోలు
- అర్ధరాత్రి శాఖల షిఫ్టింగ్ ఉత్తర్వులు
- విజిలెన్స్, ఎంక్వైరీస్ విభాగాలు కర్నూలుకు
- హైకోర్టు హెచ్చరించినా బేఖాతరు
- సీఎంవో ఒత్తిడిలో ప్రధాన కార్యదర్శి
- త్వరలో మరో 3 విభాగాలు విశాఖకు
- సీఎం సారథ్యంలోని జీఏడీ కూడా..
- కోర్టుకు దొరక్కుండా 'పద' విన్యాసం
- దొడ్డిదారిన 'రీలొకేషన్' అస్త్రం

అమరావతి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతన్నల ఆందోళనలు, ఆక్రోశాలు.. ఉన్నత న్యాయస్థానం ఆగ్రహావేశాలు.. ప్రజానీకం నుంచి వెల్లువెత్తుతున్న విమర్శలు.. అయినా నాకేంటి.. నా దారి ఇదేనన్నట్లుగా జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ప్రభుత్వ శాఖల కార్యాలయాల తరలింపే తన ముందున్న తక్షణ కర్తవ్యం అన్నట్లుగా.. అర్ధరాత్రి వేళ అందరూ ఆదమరచి నిద్రిస్తున్నప్పుడు.. చడీచప్పుడు లేకుండా ఉత్తర్వులు జారీ చేసేసింది. మూడు రాజధానులు, అధికార వికేంద్రీకరణ

మిగతా 8వ పేజీలో...

లక్ష్యం అమరావతి!

దాన్ని కొనసాగిస్తేనే మాకు న్యాయం

46వ రోజు కొనసాగిన ఆందోళనలు

8



ఆంధ్రకు నిరాశే!

కేంద్ర బడ్జెట్‌లో అరకొర కేటాయింపులే!

అసలు విభజన హామీల ప్రస్తావనే లేదు

ఏడు వెనుకబడిన జిల్లాలపై శీతకన్ను

పోలవరం అంచనా వ్యయం ప్రస్తావనా లేదు

కరువు నివారణకు ఇచ్చేది 200 కోట్లే!

విశాఖ ఉక్కుకు 1,385 కోట్లు

పోర్టు ట్రస్టుకు రూ.110.7 కోట్లే

విశాఖపట్నం-చెన్నై కారిడార్‌కు 600 కోట్లు

2 రంగాల్లో తెలుగు రాష్ట్రాలకు కలిపి నిధులు

ప్రత్యేక హోదా లేదు.. ప్యాకేజీ ఊసూ లేదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2020-21 ఆర్థిక సంవత్సరానికి శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. నిధుల కేటాయింపులో రాష్ట్రానికి తగినంత ప్రాధాన్యం ఇవ్వలేదు. అరకొరగా నిధులు

మిగతా 15వ పేజీలో...

అంతా ప్రశ్నార్థకం!

హోదా, నిధుల్లో అన్యాయం

బడ్జెట్ నిరాశ కలిగించింది: బుగ్గన

పరంజ్యోతి

అధికార గర్వం.. పతనానికి నాంది

నహుషుడు మహావీరుడు, శత్రుంజయుడు, పరిపాలనాదక్షుడు, వేదాధ్యయన సంపన్నుడు, నూరు యజ్ఞాలు చేసిన వాడు, తపస్సు చేత దేవతలచే వరాలు పొందినవాడు. ఒక సారి అతడికి ఇంద్రపదవి లభించింది. దానికి కారణం ఇంద్రుడికి కలిగిన బ్రహ్మహత్యా పాతకం. సుర పురోహితుడైన విశ్వరూపుడు యజ్ఞంలో హవిర్భాగాన్ని దేవతలకు తెలియకుండా రాక్షసులకు కూడా ఇస్తుండడంతో ఇంద్రుడు కోపించి అతడి మూడు శిరస్సులను ఖండించాడు. దీంతో ఇంద్రుడికి బ్రహ్మహత్యా పాతకం చుట్టుకుంది. ఆ పాపం ఒక వికృతమైన స్త్రీ రూపంలో వెంబడించి శాంతి లేకుండా చేస్తుండడంతో.. దాన్నుంచి తప్పించుకోవడానికి ఇంద్రుడు మానససరోవరంలో ఒక తామరతూడులోకి ప్రవేశించి వెయ్యేళ్లు దాక్కున్నాడు. ఆ సమయంలోనే నహుషుడిని ఇంద్ర పదవి వరించింది. అయితే.. పదవితో సంతృప్తి చెందని నహుషుడు శచీదేవిని కోరుకున్నాడు. అప్పుడు శచీదేవి దేవగురువు బృహస్పతిని ఆశ్రయించింది. ఆయన సలహా మేరకు.. 'సప్తర్షులు మోసే పల్లకీలో నా వద్దకు రా' అని నహుషుడికి కబురు పంపింది. అధికార మదంతో, కామంతో కళ్లు మూసుకుపోయిన నహుషుడు.. 'అదెంత పని' అన్నాడు. సప్తర్షిగణాన్ని పిలిచి తాను కూర్చున్న పల్లకీని మోయమన్నాడు. మోయలేక, మోయలేక మోస్తున్న మహర్షుల్ని త్వరపెట్టాడు. వేగంగా నడవమంటూ అగస్త్య మహర్షిని కాలితో తన్నాడు. దీంతో నహుషుడి పాపం పండింది. తేజస్సు నశించింది. ఆగ్రహించిన అగస్త్య మహర్షి.. 'పదవీభ్రష్టుడివై భూలోకంలో పాముగా పడి ఉండు' అని శపించాడు. అగస్త్యుడి శాపంతో నహుషుడు పెద్ద కొండచిలువగా మారిపోయి హిమాలయ ప్రాంతంలో పడ్డాడు. అప్పుడు పశ్చాత్తాప పడినా ఏ ఉపయోగమూ లేకపోయింది. అధికార గర్వం పతనానికి నాంది అని తెలియజేసే నహుష వృత్తాంతమిది. మహా భారతంలో అరణ్యపర్వంలో వస్తుంది. లోకంలో ఏ వ్యక్తి అయినా అత్యున్నత పదవిని కోరుకోవడం తప్పు కాదు. తగిన అర్హతలను ఆర్జించుకుని, దాని కోసం ధర్మమార్గంలో ప్రయత్నించి.. లక్ష్యాన్ని సాధించడం అత్యుత్తమమే. అదృష్టం వల్ల అందలం అందినా దాన్ని స్వీకరించడం తప్పు కాదు. కానీ.. అత్యున్నత పదవిని అధిష్ఠించాక కూడా ధర్మమార్గాన్ని వీడకుండా ఉండాలి. అధికార, ఐశ్వర్య గర్వం పొందకుండా అప్రమత్తులై ఉండాలి. ఎందుకంటే ఆ రెండింటికీ అహాన్ని పెంచే గుణం ఉంది. మనిషి మనసును భోగాలవైపు మళ్లించే గుణం ఉంది. మహోన్నత స్థితి నుంచి మహా దారుణంగా కిందికి పడదోసే గుణం ఉంది. అందుకే అత్యున్నత పదవిని ఒక అదృష్టంగా భావించి లోకకల్యాణానికి ఉపయోగించాలే తప్ప ఇతరుల నాశనానికి, ఇతరులను అవమానించడానికి, అనుచిత కోర్కెలు తీర్చుకోవడానికి ఉపయోగించుకోకూడదు. అలాంటి వారికి చివరికి నహుషచక్రవర్తికి పట్టిన గతే పడుతుంది.

- నోముల చంద్రశేఖర్, 9866669859

చిత్తూరులో కలకలం!

కరోనా అనుమానంతో తిరుపతి రుయా ఆస్పత్రికి ఆ 'నలుగురు'

- నిర్ధారణ పరీక్ష చేయించుకోకుండానే వెనక్కి
- విచారిస్తున్న అధికారులు, పోలీసులు
- నేడు చైనా నుంచి గుంటూరుకు 15 మంది
- 14 రోజులు ఫీవర్ ఆస్పత్రిలో వారికి బస

తిరుపతి(వైద్యం), గుంటూరు (మెడికల్), ఫిబ్రవరి 1: కరోనా వైరస్ ప్రకంపనలు చిత్తూరు జిల్లానూ తాకాయి. జిల్లాలోని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకోకుండానే వెళ్లిపోవడం కలకలం రేపుతోంది. పీలేరులోని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు రెండు వారాల క్రితం చైనాలోని వూహాన్ నగరానికి వెళ్లి గత నెలాఖరున తిరిగొచ్చారు. విమానాశ్రయంలోనే వీరికి స్క్రీనింగ్ నిర్వహించి, కరోనా వైరస్ లేదని నిర్ధారించారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో జిల్లావైద్యాధికారి ఇటీవల చైనా నుంచి వచ్చిన వారి జాబితా సిద్ధం చేశారు. ఆ జాబితాలోని ఈ నలుగురికీ ఫోన్‌చేసి ఆరోగ్యంపై వాకబు చేశారు. తిరుపతి రుయా ఆస్పత్రికెళ్లి మరోసారి కరోనా నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దీంతో ఆ నలుగురూ శనివారం మధ్యాహ్నం రుయా ఆస్పత్రికి వచ్చారు. ఓపీ తీసుకుని, ఎమర్జెన్సీ వార్డుకెళ్లారు. ఐడీహెచ్ వార్డులో ప్రత్యేకంగా గదిని కేటాయించామని, అక్కడి కెళ్లాలని క్యాజువాలిటీ సీఎంవో సూచించారు. దీంతో ఆ నలుగురూ ఆ వార్డుకెళ్లి గంటకుపైగా వేచి ఉన్నారు. వైద్యులెవరూ రాకపోవడం, సిబ్బంది ఎవరూ తోడు లేకపోవడంతో భయపడి అక్కడి నుంచి వెళ్లిపోయారు. తమను వైద్య పరీక్షల కోసం రమ్మని, నిర్లక్ష్యం చేశారంటూ ఆరోపించారు. పరీక్షల కోసం తాము బెంగళూరుకు వెళుతున్నామని తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులు, పోలీసులు విచారణ చేస్తున్నారు.

పరీక్షలు చేయాలంటే సిబ్బందికి వణుకు..

కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు చేయడానికి వైద్యసిబ్బంది వణికిపోతున్నారు. పరీక్షలకు అవసరమైన పరికరాలు ఇవ్వకపోవడమే కారణమన్న విమర్శలున్నాయి. కరోనా బాధితుల కోసం ఒకే వార్డులో వెంటిలేటర్‌తో కూడిన ఎనిమిది బెడ్లు ఏర్పాటు చేశారు. సిబ్బంది, డాక్టర్ల రక్షణకు ఎన్-95 మాస్కులు, పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్‌మెంట్(పీపీఈ) ఇవ్వకపోవడంతో వైద్య పరీక్షలు చేయడానికి సిబ్బంది ముందుకు రావడం లేదని తెలిసింది. తమకు వైరస్ సోకితే తమ కుటుంబానికి దిక్కెవరని బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు. కాగా, మీడియా వస్తుండటంతో తమను టీవీల్లో చూపిస్తారన్న భయంతోనే ఆ నలుగురూ వెళ్లిపోయారని రుయా సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్‌వీ రమణయ్య ఆరోపించారు. మందులు, ఎన్-95 మాస్కులు, పీపీఈ తదితరాలన్నీ సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.

ప్రత్యేక వార్డును పరిశీలించిన కలెక్టర్..

చైనాలో ఉన్న 350 మంది భారతీయులను శనివారం ప్రత్యేక విమానంలో భారత్‌కు తెచ్చారు. వీరిలో కరోనా వైరస్ లక్షణాలున్న వారిని మనేసర్‌లోని మిలిటరీ ఆస్పత్రిలో పరిశీలనలో ఉంచారు. మిగిలిన వారిని స్వరాష్ట్రాలకు పంపుతున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన 15 మంది మెడిసిన్ విద్యార్థులు ఢిల్లీ నుంచి గుంటూరుకు బయలుదేరారు. ఆదివారం ఉదయానికి చేరుకొనే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వీరిని 14 రోజుల పాటు గుంటూరు ఫీవర్ ఆస్పత్రిలోని ప్రత్యేక వార్డులో క్వారంటైన్(తప్పనిసరి నిర్బంధం)లో ఉంచనున్నారు. ఆస్పత్రిలో కరోనా వార్డును సిద్ధం చేశారు. శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ ఐ శామ్యూల్ ఆనంద్‌కుమార్ కరోనా వార్డును పరిశీలించారు. గుంటూరు చేరగానే, వారిని ఈ వార్డులో నిర్బంధంగా ఉంచాలని, కాలక్షేపానికి టీవీ, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

తిరుపతి రుయాస్పత్రిలో కరోనా వార్డు

రూ.100కే స్కానింగ్ చేశా:తమిళిసై

- యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో పల్మనాలజీ సదస్సు ప్రారంభం

సదస్సును ప్రారంభిస్తున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : వైద్యురాలిగా పేదలకు సేవ చేసిన రోజులు తనకు ఎంతో సంతృప్తి నిచ్చాయని తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్ రాజన్ అన్నారు. యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో నోవాటెల్‌లో ఏర్పాటు చేసిన ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ అంతరాష్ట్రీయ 'బ్రాంకస్ 2020' సదస్సును శనివారం ఆమె ప్రారంభించారు. తమిళనాడులో తాను సోనాలజిస్టుగా స్కానింగ్ సెంటర్ నిర్వహించిన రోజులను ఆమె ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. వంద రూపాయలకు మించకుండా అతి తక్కువ ధరకే స్కానింగ్‌లు చేయడంతో తమ సెంటర్‌కు వంద రూపాయల స్కాన్ సెంటర్‌గా పేరొచ్చిందన్నారు. భవిష్యత్తు అంతా పల్మనాలజీకే ఉంటుందని, 2020 నుంచి 2030లో ఈ విభాగం చాలా పురోగమిస్తుందని యశోద ఆస్పత్రుల ఎండీ డాక్టర్ జీఎస్‌రావు పేర్కొన్నారు. ఈసందర్భంగా యశోద ఆస్పత్రి అందుబాటులోకి తెచ్చిన 'ఇంటర్వెన్షనల్ బ్రాంకోస్కోపిక్ థర్మల్ వేపర్ అబ్లేషన్(బీవీటీఏ) యంత్రాన్ని గవర్నర్ ప్రారంభించారు. కాగా, రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు 15 దేశాల వైద్యరంగ నిష్ణాతులు హాజరయ్యారని డాక్టర్ హరికిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యుజీమట్సు మోటో, వెనెరోనో పోలెట్టి, కైల్ హోగార్త్, లామ్‌బింగ్, దేవ్ అనంతం, ట్యూడర్ తోమా, జంసాక్, జమాలుల్ అజీజీ, శుభకార్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

దక్షిణాది రాష్ట్రాల న్యాయ సదస్సు ప్రారంభం

న్యాయసదస్సు ప్రారంభ కార్యక్రమంలో జస్టిస్ ఎన్వీ రమణ తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల పాటు జరిగే దక్షిణాది రాష్ట్రాల న్యాయ సదస్సు శనివారం హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్‌లో ప్రారంభమైంది. నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ, తెలంగాణ హైకోర్టు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సును సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ లావు నాగేశ్వరరావు, జస్టిస్ ఆర్.సుభాష్‌రెడ్డి, జస్టిస్ దినేష్ మహేశ్వరి, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్ర సింగ్ చౌహాన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

లోకం తీరు

ఉత్తర కోస్తాలో వర్షాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కోస్తా, తెలంగాణలపైకి పొడి, తేమగాలులు వీస్తుండడంతో వాతావరణ అనిశ్చితి నెలకొంది. దీంతో కోస్తాలో ప్రధానంగా ఉత్తర కోస్తాలో మేఘాలు ఆవరించాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం సాయంత్రం వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. శనివారం ఉదయం వరకు విశాఖపట్నంలో ఐదు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రానున్న రెండు రోజుల్లో కోస్తాలో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

వారంతా ఉగ్ర మద్దతుదారులు

కశ్మీర్‌లో ఉగ్రవాదులకు మద్దతుగా నిలిచిన వారే ఇప్పుడు షాహీన్‌బాగ్‌లో పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహిస్తూ, ఆజాదీ నినాదాలు చేస్తున్నారు. వారి పూర్వీకులు భారతదేశాన్ని విభజించారు. వీరు ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్‌ను జీర్ణించుకోలేకపోతున్నారు. షాహీన్‌బాగ్ నిరసనకారులకు 'ఆప్' బిర్యానీ సరఫరా చేస్తుండటం చాలా దారుణం.

-యోగి ఆదిత్యనాథ్, యూపీ సీఎం

ఇది హిందూ రాష్ట్ర పథకం

ఆర్థిక సంక్షోభం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి పౌరసత్వ చట్టాన్ని, జాతీయ పౌర పట్టికను కేంద్రం సమర్థించుకుంటోంది. అంతేకాదు, బీజేపీ హిందూ రాష్ట్ర ఏర్పాటు పథకంలో ఇదంతా ఓ భాగం. దీన్ని మనమంతా అర్థం చేసుకోవాలి.

-ఎన్.రామ్, ప్రముఖ పాత్రికేయులు

గులాబీ అగరుబత్తీలతో జ్ఞాపకశక్తి మెరుగు

లండన్ ఫిబ్రవరి 1: గులాబీ సువాసన గల అగరుబత్తీలు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయని, నిద్రలోనూ మెరుగైన అభ్యాసానికి తోడ్పడతాయని వెల్లడైంది. విద్యార్థులు చదువుకునేటప్పుడు, రాత్రి నిద్రించే సమయంలో ధూప్‌స్టిక్స్‌తో కొందరికి, అవి లేకుండా మరికొంత మందికి ఆంగ్ల పదాలు నేర్పించారు. సువాసనలు ఉన్న గదిలోని విద్యార్థులు నేర్చుకున్న పదాలను బాగా గుర్తుపెట్టుకున్నట్లు తేలిందని పరిశోధకుల్లో ఒకరైన జర్మనీలోని ఫ్రీబర్గ్ విశ్వవిద్యాలయానికి చెందిన జుర్గెన్ కార్న్‌మియర్ తెలిపారు. దక్షిణ జర్మనీలోని ఓ పాఠశాలలో ఆరో గ్రేడ్ చదువుతున్న 54మంది విద్యార్థులపై శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాలు చేశారు.

ప్రొజెస్టిరాన్‌తో గర్భస్రావాలకు చెక్

లండన్, ఫిబ్రవరి 1: గర్భధారణ ప్రారంభ సమయంలో అధిక రక్తస్రావం అవుతున్న మహిళలకు ప్రొజెస్టిరాన్ హార్మోన్ ఇవ్వడం ద్వారా ఏటా 8వేల గర్భస్రావాలను నిరోధించవచ్చని పరిశోధకులు సూచిస్తున్నారు. ఇలాంటి కేసులు 20- 25శాతం గర్భస్రావంతోనే ముగుస్తాయంటున్నారు. మొదటి 23వారాల్లో గర్భం కోల్పోతే మహిళలు, వారి కుటుంబాలపై మానసికంగా తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి చరిత్ర ఉన్న మహిళలు ప్రొజెస్టిరాన్ ద్వారా ప్రయోజనం పొందవచ్చంటున్నారు. సాధారణంగా గర్భధారణ ప్రారంభ సమయంలో అండాశయాలు, మావి ద్వారా ఈ హార్మోన్ స్రవిస్తుందని, ఆరోగ్యకర గర్భధారణకు ఇది చాలా ముఖ్యమన్నారు. ఇలాంటి మహిళలకు గర్భం దాల్చిన తర్వాత 16వారాల వరకూ రోజూ రెండుసార్లు ప్రొజెస్టిరాన్ ఇస్తే మంచి ఫలితాలు వస్తాయని బర్మింగ్‌హామ్ వర్సిటీ, టామీస్ నేషనల్ సెంటర్ ఫర్ మిస్‌క్యారేజ్ అధ్యయనాల్లో వెల్లడైంది.

మండపేటలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఉపముఖ్యమంత్రి బోస్

తొలిరోజు 76.59 శాతం పెన్షన్లు

- ప్రభుత్వ యంత్రాంగమంతా నిమగ్నం.. రాత్రి 8 దాకా కసరత్తు

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ ఒకే రోజు పూర్తి చేసేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలు కొంతమేర ఫలించాయి. మొదటి రోజు 76.59 శాతం మందికి పెన్షన్లు పంపిణీ చేసినట్లు అధికారులు తెలియజేశారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ పంపిణీని విజయవంతం చేసేందుకు శనివారం నిమగ్నమైంది. ఇంటింటికీ కెళ్లి పెన్షన్ ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యం గ్రామాల్లో సాధ్యమైనా... పట్టణాల్లో పంపిణీ చేయడం వీలు కాలేదు. పట్టణాల్లో అద్దె ఇళ్లల్లో ఉన్న లబ్ధిదారులు ఇళ్లు మారడంతో ఈ సమస్య ఏర్పడింది. దీంతో లబ్ధిదారులే సచివాలయాల వద్దకు వచ్చి పెన్షన్లు తీసుకున్నారు. సాయంత్రం 8 గంటల కల్లా 13 జిల్లాల పరిధిలో రూ.996.79 కోట్ల పెన్షన్లను రూ.41,87,919 మంది లబ్ధిదారులకు నేరుగా అందించారు. మొదటి రోజు పెన్షన్లు అందని లబ్ధిదారులకు ఆదివారం కూడా పెన్షన్ల పంపిణీ కొనసాగించనున్నారు.

అర్హులకు పునరుద్ధరిస్తాం: డిప్యూటీ సీఎం బోస్

మండపేట, ఫిబ్రవరి 1: రాష్ట్రంలో 6.11లక్షల మందికి కొత్త పింఛన్లు అందించినట్లు ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. పింఛన్లు నిలిచిపోయినవారు ఆందోళన చెందనవసరం లేదని, అర్హత ఉంటే వారందరికీ పింఛన్లు ఇస్తామని భరోసా ఇచ్చారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా మండపేటలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో బోస్ మాట్లాడారు. వచ్చే నాలుగేళ్లలో అర్హులందరికీ ఏడాదికి ఆరు లక్షల చొప్పున 24లక్షల ఇళ్లను నిర్మించి ఇస్తామన్నారు. ఈ ఏడాది ఉగాది నాటికి 22లక్షల మందికి ఇళ్ల స్థలాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భూసేకరణ కష్టంగా ఉందని చెప్పారు.

నేడు ఏపీఎన్జీవో రాష్ట్ర సంఘం నామినేషన్లు

విజయవాడ, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): ఏపీఎన్జీఓ అసోసియేషన్ ఎన్నికల కోలాహలం మొదలైంది. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్.చంద్రశేఖరరెడ్డి, బండి శ్రీనివాసరావు ఆదివారం విజయవాడ గాంధీనగర్ ఎన్జీఓ హోమ్‌లో నామినేషన్లు దాఖలు చేయనున్నారు. పోటీలో మరో ప్యానెల్ ఏదీ లేకపోవడంతో ఈ ఎన్నికలు దాదాపుగా ఏకగ్రీవం కానున్నాయి. నామినేషన్ల తర్వాత జింఖానా గ్రౌండ్స్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నారు.

పంటల బీమాకు ప్రత్యేక కార్పొరేషన్: కన్నబాబు

పీలేరు టౌన్, ఫిబ్రవరి 1: వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి పంటల బీమా కోసం రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక కార్పొరేషన్‌ను ప్రారంభించనుందని వ్యవసాయ మంత్రి కురసాల కన్నబాబు ప్రకటించారు. చిత్తూరు జిల్లా పీలేరులో శనివారం మీడియాతో మాట్లాడుతూ ఖరీఫ్ ఆరంభంలోనే రైతులకు నాణ్యమైన వేరుశనగ విత్తనాలు అందజేస్తామని, ఆసక్తిగల రైతులతో ఇప్పటికే ఏపీ ఆయిల్ సీడ్స్ సంస్థ ఎంవోయూ కుదుర్చుకుందని తెలిపారు. ఏప్రిల్ నెలాఖరుకల్లా 11 వేల రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించనున్నామని, ఈ నెల 20వ తేదీన తొలివిడతగా 300 ప్రారంభిస్తున్నామని చెప్పారు.

పాలనా వికేంద్రీకరణ సచివాలయాలతోనే ప్రారంభం

కదిరి: రాష్ట్రంలో పరిపాలనా వికేంద్రీకరణ గ్రామ సచివాలయాలతో ప్రారంభమైందని, వికేంద్రీకరణతో అభివృద్ధి సహజమని కన్నబాబు కదిరిలో పేర్కొన్నారు. పరిపాలన వికేంద్రీకరణ జరుగుతుంటే మూడు రాజధానుల అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతామని, మండలి రద్దును పార్లమెంట్‌లో అడ్డుకుంటామని చంద్రబాబు చెబుతున్నారని, బెదిరింపులకు సీఎం జగన్ భయపడరని, మూడు రాజధానుల ఏర్పాటుతో ముందుకెళ్తామని చెప్పారు.

హైదరాబాద్ వైద్యంపై నమ్మకం నాలుగింతలు

- ప్రపంచ వ్యాప్తంగా విశ్వసనీయత ఉంది: ఈటల
- 'సన్‌షైన్'లో రోబోట్ ద్వారా మోకాలి చిప్ప మార్పిడి

మోకాలి మార్పిడి చేసే రోబోట్ వద్ద ఈటల, సింధు, గురవారెడ్డి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ వైద్యంపై నమ్మకం ప్రపంచ వ్యాప్తంగా నాలుగింతలు పెరిగిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఇక్కడ వైద్యం చేయించుకునేందుకు దేశ, విదేశాల నుంచి ఎంతో మంది వస్తున్నారని చెప్పారు. సన్‌షైన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో 'డిజిగ్నేటెడ్ గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ రోబోట్ - అసిస్టెడ్ జాయింట్ రీప్లేస్‌మెంట్స్'ను శనివారం సైబర్ కన్వెన్షన్‌లో ప్రారంభించారు. రోగులకు 4వ తరం సాంకేతికతతో మెరుగైన సేవలందించాలని ఈ సందర్భంగా మంత్రి ఈటల సూచించారు. కార్పొరేట్ వైద్యం వ్యాపారం కాకూడదన్నారు. డాక్టర్ గురవారెడ్డి డాక్టర్‌గా రోగిని తృప్తి పరచడంతో పాటు వారితో ఆత్మీయంగానూ ఉంటారని కొనియాడారు. రోబోట్ అసిస్టెంట్ జాయింట్ రీప్లేస్‌మెంట్స్ అనే అత్యాధునిక విధానంలో మోకాలిచిప్ప మార్పిడిని అందుబాటులోకి తీసుకొచ్చామని సన్‌షైన్ ఆస్పత్రుల ఎండీ డాక్టర్ గురవారెడ్డి తెలిపారు. శస్త్ర చికిత్సలతో మోకాలి చిప్ప, తుంటి ఎముకల అరిగిన భాగాన్ని కచ్చితంగా అంచనా వేసి, కంప్యూటర్ నావిగేషన్ సాయంతో సరైన పరిమాణంలో కొలతలు నిర్ధారించుకుని ఇంప్లాంట్స్‌ను అమర్చవచ్చన్నారు. రోబో సాయంతో ఒకే కత్తిరింపుతో అంగుళం కూడా తేడా రాకుండా ఇంప్లాంట్‌ను చేయవచ్చని పేర్కొన్నారు. సున్నితమైన టిష్యూ, నరాలు దెబ్బ తినకుండా అవసరమైనంత మేరకే కట్ చేస్తుందన్నారు.

సుప్రీం తీర్పు మేరకే 'రిజర్వేషన్లు'

- రాష్ట్రంలో బీసీ ఓటర్లు 48.13%
- అయినా వారికి 34 శాతమే కల్పన
- స్థానికంలో రిజర్వేషన్లపై హైకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిన ప్రభుత్వం

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగానే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించినట్టు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు వివరించింది. నిజానికి రాష్ట్రంలోని బీసీ ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించలేకపోయామని, బీసీ ఓటర్లు 48.13% మంది ఉన్నప్పటికీ నిబంధనల మేరకు వారికి 34% మాత్రమే రిజర్వేషన్లు కల్పించామని పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. స్థానిక సంస్థల్లో 59.85% రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత డిసెంబరు 28న 176 జీవోను జారీ చేసింది. అయితే, ఈ జీవో సుప్రీం తీర్పునకు లోబడి లేదని పేర్కొంటూ పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. దీంతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది ఇటీవల కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. దీనిలో ఈ వివరాలు వెల్లడించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించినా, బీసీలకు మాత్రం 1995 చట్టసవరణ మేరకు 34% రిజర్వేషన్లు కల్పించామని పేర్కొన్నారు. రాష్ట్ర విభజనానంతరం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిర్వేహించిన సర్వేలో బీసీ ఓటర్లు 48.13 శాతం ఉన్నట్లు తేలిందని, అందువల్ల వారికి 34% రిజర్వేషన్లు కల్పించడంలో ఎలాంటి తప్పు లేదని వివరించారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 34%తో పాటు ఎస్సీలకు 19.08 శాతం, ఎస్టీలకు 6.77 శాతం కలిపి మొత్తం 59.85 శాతం రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు. బీసీలకు తగిన రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా చట్టాలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. గత 25 ఏళ్లుగా రిజర్వేషన్లు 50% మించిపోతూనే ఉన్నాయన్నారు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో 50 శాతం రిజర్వేషన్లు దాటవచ్చని సుప్రీంకోర్టు కూడా గతంలో స్పష్టం చేసిందని తెలిపారు. స్థానిక సంస్థల్లో సామాజిక వైవిధ్యానికి అనుగుణంగా తగిన ప్రాతినిధ్యం ఉండాలని అధికరణ 243డీ చెబుతోందని వివరించారు. ఈ ఏడాది మార్చిలోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్రప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులన్నీ వృధా అవుతాయని పేర్కొన్నారు. 2018-19, 2019-20 సంవత్సరాలకుగాను కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ రూ.4065.79 కోట్లు కేటాయించగా, దీనిలో తొలివిడతగా రూ.858.99 కోట్లు ఇచ్చిందని, మిగిలిన మొత్తం రావాల్సి ఉందన్నారు. పంచాయతీ ఎన్నికలు జరగకపోతే 14వ ప్రణాళికా సంఘం మార్గదర్శకాల మేరకు ఆ మిగిలిన మొత్తం నిధులు విడుదల కావని, తద్వారా గ్రామాల్లో అభివృద్ధి జరగదని వివరించారు. అందువల్ల కోర్టులో దాఖలైన పిటిషన్లను కొట్టివేయాలని అభ్యర్థించారు.

ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ వేతనాలు

అమరావతి/విజయవాడ, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): ప్రజా రవాణాశాఖ (పీటీడీ)ఉద్యోగుల వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం శనివారం రూ.600 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ మేరకు వారికి జనవరి నెలకు చెల్లించాల్సిన జీతాలు రూ.260 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసింది. మరో రెండు నెలల వేతనాలకు కూడా నిధుల సమస్య లేకుండా ముందుగానే సర్దుబాటు చేసి ఉంచింది. ఆర్టీసీ సిబ్బందిని గత నెలలో పీటీడీలో విలీనం చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆర్టీసీ సిబ్బంది అందరూ ప్రభుత్వ ఉద్యోగులుగా మారారు. వారికి వేతనాలు ఇచ్చే పద్దులు కూడా మారాయి. మొత్తం 13 హెడ్ ఆఫ్ అకౌంట్ల ద్వారా ఏపీసీఫ్ఎంఎస్ నుంచి వేతనాలు జమచేశారు.పీటీడీ ఏర్పాటైన తర్వాత జాప్యం లేకుండా మొదటి నెలలోనే అందించడంపై ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీవీ రమణారెడ్డి, వై.శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.

గొల్లలకోడేరులో మృతి చెందిన కోళ్లు

కళ్ల ముందే రాలిన కోళ్లు

- ఆందోళనలో పెంపకందారులు
- వైరల్ వ్యాధులే కారణం: వైద్యుల వెల్లడి

పాలకోడేరు, ఫిబ్రవరి 1: ఏమైందో తెలియ

సప్తవాహనాలపై ఊరేగిన శ్రీనివాసుడు

తిరుమలలో వైభవంగా రథసప్తమి వేడుకలు

తిరుమల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో రథసప్తమి (సూర్యజయంతి) మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. జగద్రక్షకుడైన శ్రీనివాసుడు ఉదయం నుంచి రాత్రి వరకు ఏడు ప్రధాన వాహనాలపై చతుర్మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తజనులకు అభయమిచ్చాడు. ఏటా మాఘశుద్ధ సప్తమి రోజున తిరుమలలో నిర్వహించే ఈ రథసప్తమి వేడుకలను తిలకించేందుకు భక్తులు విశేషంగా తరలివచ్చారు. దీంతో శుక్రవారం అర్ధరాత్రికే మాడవీధులు కిటకిటలాడాయి. వేకువజామున 4 గంటలకే గ్యాలరీలు నిండిపోయాయి. సుప్రభాత సేవల అనంతరం ఉదయం 5.30 గంటలకు వాహన మండపం నుంచి సూర్యప్రభ వాహనంపై బయలుదేరిన మలయప్ప వాయవ్య మూలలో వేచివుండగా సరిగ్గా 7.50 గంటలకు సూర్యకిరణాలు స్వామిని స్పృశించాయి. వెంటనే అర్చకులు శాస్త్రోక్త కైంకర్యాలు జరిపించారు. సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, హనుమ, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించారు. మధ్యాహ్నం పుష్కరిణిలో చక్రస్నానం వేడుకగా నిర్వహించారు.

అరసవల్లిలో మార్మోగిన ఆదిత్య నామం

శ్రీకాకుళం (ఆంధ్రజ్యోతి)/అరసవల్లి, ఫిబ్రవరి 1: శ్రీకాకుళం జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం అరసవల్లిలో ఆదిత్యుడి నామం మార్మోగింది. శుక్రవారం అర్ధరాత్రి నుంచే ఆలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా ఒడిసా, పశ్చిమబంగ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. రహదారులు, భవనాలశాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్, కలెక్టర్ నివాస్‌తో కలసి దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్.. స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఏటా శారదాపీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర స్వామివారిని తొలుత దర్శించుకుని.. మహాసంకల్పం చేసేవారు. ఈసారి స్వాత్మానందేంద్ర స్వామీజీ మహాసంకల్పం గావించి, స్వామివారికి క్షీరాభిషేకంతోపాటు తొలిపూజ చేశారు.

టర్కీ ఉల్లి కిలో రూ. 20 కే పంపిణీ

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్ని రైతుబజార్లలో కిలో రూ.20కే టర్కీ ఉల్లి పాయలు పంపిణీ చేయాలని మార్కెటింగ్ శాఖ నిర్ణయించింది. టర్కీ నుంచి కేంద్రం తెప్పించిన ఉల్లిపాయలు నాఫెడ్ వద్ద నిల్వలు పేరుకుపోయాయి. బయట మార్కెట్‌లో ఇప్పటికీ కిలో ఉల్లి రూ.50పైగా పలుకుతోంది. దీంతో మార్కెటింగ్ శాఖ రూ.20కే విక్రయించాలని నిర్ణయించింది. పెద్ద సైజు పాయలు కావడంతో ఒక్కొక్కరికీ నాలుగైదు కిలోలు కావాలన్నా సరఫరా చేయనున్నారు. హైదరాబాద్‌లోని సనత్‌నగర్ స్టాక్ పాయింట్ నుంచి రోజుకు 1000 మెట్రిక్ టన్నులు చొప్పున ఈ టర్కీ ఉల్లిపాయలను రాష్ట్రానికి తెప్పించాలని నిర్ణయించారు. ఇటీవల టర్కీ నుంచి తెప్పించిన ఉల్లి కొనుగోలు లేక నిల్వలు పేరుకుపోవడంతో కేంద్రం, రాష్ట్రాలకు ఈ ఉల్లిని అంటగట్టిందని సమాచారం.

పంటల బీమాకు ప్రత్యేక కార్పొరేషన్

- వ్యవసాయ మంత్రి కన్నబాబు

పీలేరు టౌన్, ఫిబ్రవరి 1: వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి పంటల బీమా కోసం రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక కార్పొరేషన్‌ను ప్రారంభించనుందని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు ప్రకటించారు. చిత్తూరు జిల్లా పీలేరులో శనివారంఆయన మీడియాతో మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతులన్నీ తీసుకుంటున్నామన్నారు. ఖరీఫ్ ఆరంభంలోనే రైతులకు నాణ్యమైన వేరుశనగ విత్తనాలు అందజేస్తామని, ఆసక్తిగల రైతులతో ఇప్పటికే ఏపీ ఆయిల్ సీడ్స్ సంస్థ ఎంవోయూ కుదుర్చుకుందని తెలిపారు. ఏప్రిల్ నెలాఖరుకల్లా రాష్ట్రవ్యాప్తంగా 11 వేల రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించనున్నామని, వీటిలో ఈ నెల 20వ తేదీన తొలివిడతగా 300 కేంద్రాలు ప్రారంభిస్తున్నామని చెప్పారు.

సాధికార సర్వే ప్రామాణికం కాదు

- ఇళ్ల స్థలాల పంపిణీపై ప్రభుత్వం స్పష్టీకరణ
- హౌసింగ్ డేటాతో రేషన్, ఆధార్ లింకు
- వాటితోనే లబ్ధిదారుల అర్హత ధ్రువీకరణ
- 15 నాటికి సామాజిక తనిఖీతో ఎంపిక
- మార్చి 1కి భూ సేకరణ పూర్తి
- కలెక్టర్లకు సర్కారు మార్గదర్శకాలు

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి):ఉగాది నాటికి 25 లక్షల మంది నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలన్న సర్కారు సంకల్పానికి సరిగ్గా 52 రోజుల గడువు ఉంది. ఈలోగా సర్కారు పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. లబ్ధిదారుల ఎంపిక, అర్హత ప్రమాణాలకు ప్రజాసాధికార సర్వే(పీఎస్ఎస్) సమాచారం(డేటా) ప్రామాణికం కాదని తేల్చిచెప్పింది. 2006 నుంచి ఉన్న హౌసింగ్ సమాచారానికి ఆధార్, రేషన్‌కార్డులను లింక్ చేయాలని, దీన్ని లబ్ధిదారుల ఎంపికకు అర్హత ప్రమాణంగా వాడుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఇళ్ల స్థలాలపై జనవరి 28న ముఖ్యమంత్రి జగన్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా కలెక్టర్లకు 19 అంశాలతో కూడిన మార్గదర్శకాలు, ఆదేశాలను పంపించారు. దీని ప్రకారం సామాజిక తనిఖీ(సోషల్ ఆడిట్) పద్ధతిలో అర్హులను ఎంపిక చేయాలని, ఈనెల 15 నాటికి ఈ ప్రక్రియను పూర్తిచేయాలని డెడ్‌లైన్ విధించారు.

'పీఎస్ఎస్‌లో ఓ కుటుంబం వివరాలు నమోదు చేసుకున్నంత మాత్రాన, లబ్ధిదారుల ఎంపికకు అది అర్హత ప్రమాణం కాదు. ప్రభుత్వం దగ్గర 2006 నుంచి ప్రజలకు ఇచ్చిన ఇళ్ల వివరాలు ఉన్నాయి. దరఖాస్తుదారుల రేషన్, ఆధార్ కార్డులను ఆ సమాచారంతో లింకు చేయండి. ఈ సమాచారాన్ని లబ్ధిదారుల ఎంపికకు వాడుకోండి. భూమిపై యాజమాన్యం కల్పించే విషయంలో లబ్ధిదారుల వద్ద ఉన్న బియ్యం కార్డులను పరిశీలించాలి. దీన్ని అర్హత తనిఖీకి పరిగణలోకి తీసుకోవాలి. ప్లాట్‌ల కేటాయింపులో లాటరీ విధానం పాటించాలి. ఆ తర్వాత ఏపీటీడీకో ఇళ్ల నిర్మాణం చేపట్టినప్పుడు వాటిని కేటాయించాలి' అని ఆదేశించారు. ఇక, ఇప్పటిదాకా అర్హుల జాబితాను అన్ని సచివాలయాల్లో ప్రదర్శించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చే ఇంటి స్థలంలో నివాసం ఉంటామని లబ్ధిదారుల నుంచి లిఖితపూర్వక హామీ తీసుకోవాలని నిర్దేశించారు. ఇదిలా ఉంటే, ఈ నెల 25 నాటికి ఎంపిక చేసిన ప్రభుత్వ భూముల్లో లేఅవుట్‌లు పూర్తిచేసి ప్లాట్‌లు అభివృద్ధి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఇళ్ల స్థలాల కోసం ప్రైవేటుగా 5వేల ఎకరాలపైనే సేకరిస్తున్నారు. మార్చి ఒకటో తేదీ నాటికి ఈ ప్రక్రియను పూర్తిచేయాల్సిందేనని కలెక్టర్లకు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆ తర్వాత మార్చి 10 కల్లా ఆ భూముల్లో లేఅవుట్‌లు వేసి ప్లాట్లను అభివృద్ధి చేయాలని ఆదేశించింది.

ఉగాది నాడే పట్టాల పంపిణీ..

25 లక్షల పేద కుటుంబాలకు ఉగాది నాటికి ఇళ్లు ఇచ్చి తీరాలని ప్రభుత్వం కలెక్టర్లకు స్పష్టం చేసింది. అయితే, జీఓ 463 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు కూడా ఉగాదినే గడువుగా పెట్టింది. ఉగాది పండుగ రోజే క్రమబద్ధీకరణ పట్టాలు అందించాలని సర్కారు నిర్ణయించిందని, ఇందుకు చురుగ్గా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. సమయం తక్కువగా ఉన్నందున కలెక్టర్లు దీనిపై శ్రద్ధపెట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.

భూమి పత్రాలను అందజేస్తున్న సీఎం పళనిస్వామి, కుమారగురు

శ్రీవారి సేవలో తమిళనాడు సీఎం

- టీటీడీకి 5.5 ఎకరాల భూమి విరాళమిచ్చిన బోర్డు సభ్యుడు

తిరుమల, ఫిబ్రవరి 1: తమిళనాడు ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న అనంతరం ఆయనకు వేదపండితులు ఆశీర్వచనం, అధికారులు తీర్థప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. కాగా.. తమిళనాడుకు చెందిన టీటీడీ బోర్డు సభ్యుడు కుమారుగురు ఐదున్నర ఎకరాల భూమిని టీటీడీకి విరాళంగా అందజేశారు. ముఖ్యమంత్రి పళనిస్వామి సూర్యప్రభ వాహన సేవలో పాల్గొన్న సమయంలో కుమారుగురు భూమికి సంబంధించిన పత్రాలను సీఎం చేతుల మీదుగా టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో ధర్మారెడ్డికి అందజేశారు.

వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం: జీవీఎల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేసినట్లు బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకోలేదని, జాతీయ దృక్పథంతో రూపొందించిన విస్తృత ప్రయోజనాలు కలిగే బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. రైతులకు బ్యాంకుల ద్వారా ఇచ్చే రుణాల మొత్తాన్ని రూ.15లక్షల కోట్లకు పెంచడం హర్షణీయమన్నారు. రైతులకు అతి తక్కువ వ్యయంతో సౌరవిద్యుత్ పంపు సెట్లు అందించేందుకు కేంద్రం ప్రారంభించిన పీఎం కుసుమ్ పథకంలో ఏపీ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరారు. ఆదాయపన్ను విధానాన్ని సరళీకృతం చేయడం చారిత్రకమన్నారు.

ఇంటర్ ఫీజులపై త్వరలో నిర్ణయం

తిరుపతి (విద్య), ఫిబ్రవరి 1: ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలల్లో వివిధ కోర్సులకు ఎంత ఫీజు వసూలు చేయాలన్నదీ వచ్చే నెలలో ప్రభుత్వం నిర్ణయిస్తుందని ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ సభ్యుడు వెంబులూరి నారాయణరెడ్డి తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల సందర్భంగా తిరుపతి నగరంలో ఆరు పరీక్ష కేంద్రాలను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో మాస్‌కాపీయింగ్‌ను ప్రోత్సహించేందుకు చిత్తూరు జిల్లాలోని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు తమకు ఫిర్యాదులు అందాయని, దీనిపై దర్యాప్తు చేపడతామని చెప్పారు.

మాతృశాఖకు 14 మంది సీఐడీ ఉద్యోగులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా సీఐడీలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న 150 మందిని వారి మాతృ శాఖకు బదిలీ చేసినట్లు తెలిసింది. ఇందులో భాగంగా విశాఖ యూనిట్ పరిధిలో సీఐ ఎస్.బాపూజీతో పాటు నలుగురు ఎస్ఐలు, నలుగురు హెడ్‌కానిస్టేబుళ్లు, ఐదుగురు కానిస్టేబుళ్లు వెరసి.. 14 మందిని బదిలీ చేస్తూ అదనపు డైరెక్టర్ జనరల్ పీవీ సునీల్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచారం.

సీఐడీ ఆఫీసు కోసం భవనాల అన్వేషణ

ఆరిలోవ (విశాఖపట్నం), ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పరిపాలనా రాజధానిగా విశాఖను ప్రకటించిన నేపథ్యంలో.. సీఐడీ ప్రధాన కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం కోసం సంబంధిత అధికారులు అన్వేషణ ప్రారంభించారు. ఇందుకోసం 50 వేల చదరపు అడుగుల వైశాల్యం కలిగిన భవనం కావాల్సి ఉంటుందని, ఇందుకోసం సీఐడీ డీఐజీ త్రివిక్రమవర్మ నగరానికి వచ్చినట్లు తెలిసింది. మూడు రోజులపాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి తగిన భవనాలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు సమాచారం.

అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

పత్తికొండ/చిట్వేలి ఫిబ్రవరి 1: సాగుకోసం చేసిన అప్పులు ఇద్దరు అన్నదాతల ఉసురు తీశాయి. కర్నూలు జిల్లా పత్తికొండ కొండగేరికి చెందిన రాజశేఖర్(32) తన ఐదున్నర ఎకరాల పొలంలో సాగుచేసిన పంటలు వర్షాభావం కారణంగా దిగుబడులు రాక ఏటా నష్టాలు చవిచూశాడు. పెట్టుబడుల కోసం చేసిన అప్పులు రూ.8లక్షలకు చేరుకోగా.. వాటిని తీర్చే మార్గం తెలియక శనివారం విషపు గుళికలు మింగాడు. కడప జిల్లా చిట్వేలి మండలం పెద్దూరుకు చెందిన బాలు శివయ్యనాయుడు(43) తన పొలంలో బోర్లు నిమిత్తం చేసిన అప్పులకు తోడు, సాగులో నష్టం రావడంతో రూ.30 లక్షలు అప్పులపాలయ్యాడు. ఈ నేపథ్యంలో అప్పులు తీర్చే ఘార్గంలేక మనస్తాపానికి గురై పురుగులమందు తాగాడు.

ఆవు కడుపులో 92 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలు

ప్రొద్దుటూరు రూరల్, ఫిబ్రవరి 1: ప్లాస్టిక్‌తో అనర్థాలు అన్నీ ఇన్నీకావు. అయినా వీటి వినియోగం తగ్గడంలేదు. ఫలితంగా పర్యావరణానికి హాని కలగడమే కాకుండా, మూగజీవాల ఆరోగ్యంపైనా దీని ప్రభావం పడుతోంది. తాజాగా అలాంటి సంఘటనే ప్రొద్దుటూరులో వెలుగుచూసింది. ఒక ఆవు కడుపులో నుంచి ఏకంగా 92 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడ్డాయి. కడప జిల్లా ప్రొద్దుటూరు ద్వారకానగర్‌కు చెందిన రామసుబ్బయ్య అనే రైతు ఆవుకు సుస్తీ చేయడంతో శనివారం గోపవరం సమీప పశువైద్య కళాశాలకు తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు పరీక్షించి శస్త్ర చికిత్స ద్వారా ఆవు కడుపులోని 92.4 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను బయటకు తీయడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

కమలాకరరావును అభినందిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

మంత్రి పీఎస్సా మజాకా!

- కలెక్టరేట్‌లో ఉద్యోగ విరమణ సభ
- కలెక్టర్ సహా పాల్గొన్న ఉన్నతాధికారులు

విజయనగరం, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఆయన పేరు కె.కమలాకరరావు. ఓ సాధారణ ఉద్యోగి. స్కూల్ అసిస్టెంట్. కాకపోతే మంత్రి బొత్స సత్యనారాయణ వద్ద వ్యక్తిగత కార్యదర్శి (పీఎస్)గా పనిచేశారు. శుక్రవారం ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా విజయనగరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా సభ నిర్వహించారు. పనివేళలో నిర్వహించిన ఈ పదవీ విరమణ కార్యక్రమానికి కలెక్టర్, జేసీ, జిల్లా విద్యాశాఖ అధికారి తదితర ఉన్నతాధికారులు హాజరు కావటంతో పలువురు సిబ్బంది విధులు పక్కనపెట్టి గంటల తరబడి గడిపారు. ప్రస్తుతం పీఎస్‌గా ఉన్న కమలాకరరావు పదవీ విరమణ అనంతరం బొత్సకు పీఏగా వచ్చే అవకాశం ఉండొచ్చన్న ఉద్దేశంతో మంత్రిని ప్రసన్నం చేసుకునేందుకు జిల్లా యంత్రాంగం పడిన తాపత్రయం తీవ్ర విమర్శలకు తావిచ్చింది. కాగా.. ఈ కార్యక్రమానికి నలుగురు ఎమ్మెల్యేలు హాజరు కావటం విశేషం.

నారావారిపల్లెలో నేడు రాజధాని ఫైట్

- 3 రాజధానులకు మద్దతుగా వైసీపీ భారీ బహిరంగ సభ
- అమరావతినే కొనసాగించాలంటూ గ్రామస్తుల శాంతియుత నిరసన

చంద్రగిరి, ఫిబ్రవరి 1: రాష్ట్ర రాజధాని సెగ విపక్ష నేత స్వగ్రామమైన నారావారిపల్లెనూ తాకింది. మూడు రాజధానుల ఏర్పాటుకు మద్దతుగా ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నారావారిపల్లె వద్ద ప్రజా సదస్సు పేరుతో ఆదివారం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు అమరావతికి మద్దతుగా నారావారిపల్లె గ్రామస్తులు ఎన్టీఆర్ విగ్రహం ముందు శాంతియుతంగా నిరసన చేయడానికి సిద్ధమయ్యారు. ముఖ్యమంత్రి జగన్ తీసుకున్న నిర్ణయాలకు మద్దతుగా నారావారిపల్లె వద్ద 25 వేల మందితో బహిరంగసభను నిర్వహిస్తున్నామని చెవిరెడ్డి తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమయ్యే ఈ సభకు ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కన్నబాబుతో పాటు జిల్లాలోని ఎమ్మెల్యేలంతా హాజరవుతారని తెలిపారు. రాజధానిగా అమరావతినే కొనసాగించాలని నారావారిపల్లెలోని ఎన్టీఆర్ విగ్రహం ముందు ఆదివారం శాంతియుత నిరసనకు అనుమతి ఇవ్వాలని మాజీ సర్పంచ్ పాశం చంద్రకుమార్‌నాయుడు ఆధ్వర్యంలో గ్రామస్తులు పోలీసులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రకుమార్ నాయుడు మాట్లాడుతూ మూడు రాజధానుల ఏర్పాటును నిరసిస్తూ అమరావతిలో రైతులు, ప్రజలు చేపడుతున్న ఆందోళన కార్యక్రమాలకు సంఘీభావంగా శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు.

'ఉడా'ల్లో త్వరలో ఏకీకృత సర్వీస్?

- అమలైతే ఉద్యోగుల అంతర్గత బదిలీలు

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్ని పట్టణాభివృద్ధి సంస్థ(ఉడా)ల్లో త్వరలోనే ఏకీకృత సర్వీస్ నిబంధనలు(యూనిఫైడ్ సర్వీస్ రెగ్యులేషన్స్) అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఈ అంశంపై పురపాలకశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఆ శాఖ కార్యదర్శి జె.శ్యామలరావులతోపాటు డీటీసీపీ వి.రాముడు తదితరులు విస్తృత కసరత్తు చేస్తున్నారని, కొన్ని సమావేశాలు కూడా జరిగాయని సమాచారం. త్వరలోనే సంబంధిత అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయని తెలుస్తోంది. అదే జరిగితే రాష్ట్రంలోని ఉడాల్లో అధికారులు, ఉద్యోగుల మధ్య బదిలీలకు ఆస్కారం కలుగుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 16 పట్టణాభివృద్ధి సంస్థలున్నాయి. ఇప్పటి వరకూ అమలులో ఉన్న నియమ నిబంధనల ప్రకారం ఏ 'ఉడా'లో నియమితులైన అధికారులు, ఉద్యోగులు రిటైర్ అయ్యే వరకూ అక్కడే పని చేసేవారు. అడపాదడపా అంతర్గత బదిలీలు మినహా ఏళ్ల తరబడి ఒకే సంస్థలో పని చేస్తూ వేళ్లూనుకుని పోయిన అధికారులు, ఉద్యోగుల్లో కొందరు దానిని ఆసరాగా చేసుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

టీడీపీ హయాంలోనే దిద్దుబాటు చర్యలు

ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని గత టీడీపీ ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగా యూనిఫైడ్ సర్వీస్ నిబంధనలను ఉడాల్లో అమలు పరిచే దిశగా కొంత కసరత్తు కూడా జరిగింది. అది పూర్తయి, ప్రభుత్వం నిర్ణయం తీసుకునేలోపే ఎన్నికలు వచ్చాయి. వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక కొన్ని నెలలపాటు ఈ ప్రతిపాదనలు అపరిష్కృతంగా ఉండిపోయాయి.

ప్రధాని రక్షణకు 600 కోట్లు

దేశ ప్రధాని రక్షణకు బాధ్యత వహించే ఎస్పీజీకి ప్రభుత్వం కొత్త బడ్జెట్లో నిధులు 11 శాతంమేర పెంచింది. రూ.540 కోట్ల నుంచి దాదాపు 600 కోట్లకు పెంచుతూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదనలు చేశారు. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్(ఎస్పీజీ)లో 3000 మంది పనిచేస్తున్నారు. నిబంధనల ప్రకారం ఎస్పీజీ భద్రత ప్రస్తుతం ప్రధానికి మాత్రమే ఉంది. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా, రాహుల్, ప్రియాంక, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌లకు గత ఏడాదిలో ఎస్పీజీ భద్రతను కేంద్రం ఉపసంహరించిన సంగతి తెలిసిందే.

కశ్మీర్‌కు రూ.30,575 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: గతేడాది ఆగస్టులో ఆర్టికల్ 370 రద్దుతో రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఏర్పడిన జమ్ము కశ్మీర్, లద్దాఖ్‌లకు తొలిసారే కేంద్ర బడ్జెట్‌లో భారీగా నిధులు దక్కాయి. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ప్రముఖ కశ్మీరీ కవి పండిట్ దీనానాథ్ కౌల్ రచించిన 'మన దేశం షాలిమార్ బాగ్.. మన దేశం దాల్ సరస్సులోని తామర పువ్వు.. మన దేశం బలమైన యువశక్తి వంటిది.. నా దేశం, నీ దేశం, మనం దరి దేశం.. ప్రపంచంలోనే గౌరవనీయ దేశం' కవితను ఉటంకించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. జమ్ముకశ్మీర్‌కు రూ.30,757 కోట్లు, లద్దాఖ్‌కు రూ.5,958 కోట్లను ఇచ్చారు.



కీలక రంగాలు.. కేటాయింపులు

సీబీఐకి 4 కోట్లే పెంపు

పెద్ద కేసులను దర్యాప్తు చేసే కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కు 2020-21 యూనియన్ బడ్జెట్‌లో నామమాత్రంగా రూ.4 కోట్ల వరకే పెంచారు. గత బడ్జెట్‌లో సీబీఐకి రూ.798 కోట్లు కేటాయించగా.. ఈసారి రూ.802.19 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ కేటాయింపు 0.50 శాతం పెరిగింది.

ఇవి ప్రియం

పెట్రోలు, డీజిల్, బంగారం, వెండి, హుక్కా, సిగరెట్లతో పాటు ఇతర పొగాకు ఉత్పత్తులు, రిఫ్రిజిరేటర్లు, కూలర్లు, ఆటోమొబైల్ విడి భాగాలు, ఆప్టికల్ ఫైబర్ కేబుల్, డిజిటల్ కెమెరాలు, కేటలైటిక్ కన్వర్టర్లు, స్ప్లిట్ ఏసీలు, లౌడ్ స్పీకర్లు, డిజిటల్ వీడియో రికార్డర్లు, సీసీటీవీ కెమెరాలు, సబ్బుల ముడి సరుకు, టైల్స్, మొబైల్ ఫోన్ చార్జర్, పింగాణీ, చైనా సిరామిక్, క్లే ఐరన్, స్టీల్, రాగితో చేసిన టేబుల్/కిచెన్‌వేర్, గ్లాస్‌వేర్, ఎలక్ట్రానిక్ వాహనాలు, చిన్న పిల్లల బొమ్మలు, కొన్ని సెల్‌ఫోన్ విడిభాగాలు, దిగుమతి చేసుకునే ఇవి కూడా.. పాదరక్షలు, ఫర్నీచర్, వైద్య పరికరాలు, స్టెయిన్‌లెస్ స్టీల్ ఉత్పత్తులు,షేవర్స్, హెయిర్ క్లిప్పర్లు, హెయిర్ రిమూవింగ్ అప్లయన్సెస్, కెంపులు, పచ్చలు, నీలం, ముదురు రంగు రంగురాళ్ళు, కుక్కర్లు, ఓవెన్లు, టోస్టర్లు, స్టేషనరీ.

ఇవి చవక

ముడి చక్కెర, వ్యవసాయ, పాడి ఉత్పత్తులు, ట్యూనా చేపల వేటకు ఉపయోగించే ఎరలు, వెన్నతీసిన పాలు, కొన్ని రకాల మద్యం, శుద్ధి చేసిన టెరెఫ్తాలిక్ యాసిడ్, లైట్‌వెయిట్ కోటెడ్ కాపర్, కొన్ని ఎలక్ట్రిక్ వాహనాలు, వస్తువులు, సెట్‌టాప్ బాక్సులు, స్పోర్ట్స్ వస్తువులు, మైక్రోఫోన్స్.

స్వచ్ఛమైన గాలికి 4,400 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: పది లక్షల కన్నా ఎక్కువ జనాభా ఉన్న నగరాల్లో స్వచ్ఛమైన గాలి కోసం పథకాలు రూపొందించి, అమలు చేసే రాష్ట్రాలను ప్రోత్సహించేందుకు యూనియన్ బడ్జెట్‌లో రూ.4,400 కోట్లు కేటాయించారు. ఈ ప్రోత్సాహకాలకు సంబంధించి కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ త్వరలోనే పరామితులను నోటిఫై చేస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అలాగే కర్బన ఉద్గారాలను అధికంగా విడుదల చేస్తున్న థర్మల్ విద్యుత్ ప్లాంట్లను మూసివేసే ప్రతిపాదనలు కూడా ఉన్నాయని నిర్మల పేర్కొన్నారు. అటువంటి ప్లాంట్లను మూసివేయాలని ఆ ప్లాంట్లను నడిపే సంస్థలకు సూచిస్తామని ఆమె చెప్పారు. అలా ఖాళీ అయిన ప్లాంటు భూమిని ప్రత్యామ్నాయంగా వేరే ప్రాజెక్టుల కోసం ఉపయోగిస్తామని వెల్లడించారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION (VMC)
'E' PROCUREMENT NOTICE
No. 28/VMC/AE/2019-20 Dt. 01-02-2020

Sl. No.	Name of Work	Estimate Amount (Rs. In Lakhs)
1	Replacement of Old Age pump sets, Supply and Delivery Erection of Pump Sets in Head Water Works and BT Road to Budameru Bund (14 Works)	1046.96

Contact : Superintending Engineer (Projects), VMC, Vijayawada - 520 001.
Further details can be seen @ 'e' procurement market place @ www.tender.apeprocurement.gov.in
Download of bid documents starts : 05-02-2020 @ 04.00 PM
Last date / time for receipt of tenders : 19-02-2020 upto 04.30 PM
Sd/- For COMMISSIONER

> దావోస్ అంతర్జాతీయ ఆర్థిక సదస్సులో తెలంగాణ తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు, కాబోయే ముఖ్యమంత్రి కేటీఆర్ పాల్గొని పెట్టుబడిదారులతో సమావేశమై సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు. పెట్టుబడుల ఆకర్షణకు దావోస్‌లో ఆయన చేసిన కృషిని వివరిస్తూ పత్రికలలో పలు వార్తలు వచ్చాయి. ఈ సందర్భంగా కేటీఆర్‌తో పాటు వెళ్లిన బృందంలోని సభ్యులు ఒక విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. దావోస్ సదస్సులో పాల్గొన్న పలువురు "ఆంధ్రప్రదేశ్‌లో ఇలా ఎందుకు జరుగుతోంది? అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న రాష్ట్రాన్ని ఎందుకు దెబ్బతీసుకుంటున్నారు?" వంటి ప్రశ్నలు పదే పదే అడిగారట. దీన్నిబట్టి అంతర్జాతీయ వేదికలపై కూడా ఆంధ్రప్రదేశ్ పరువు పోయిందని భావించాల్సి ఉంటుంది. అయినా మూడు రాజధానుల నిర్ణయాన్ని జాతీయ స్థాయిలో ప్రశంసిస్తున్నారని జగన్ అండ్ కో ఆత్మవంచన చేసుకుంటోంది.

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం QR Code scan చేయండి

ఆంధ్రుడా మేలుకో!

■ ఆర్కే RK

కొత్తపలుకు

"అమరావతిని మాత్రమే అభివృద్ధి చేస్తే ఎలా? రాష్ట్రంలోని 13 జిల్లాలను అభివృద్ధి చేయాలిగా?".. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో పాటు ఆయన మందీమార్బలం చేస్తున్న వాదన ఇది! ఈ వాదన నిజమేనని నమ్మాలంటే అభివృద్ధికి నిర్వచనం ఏమిటో వాళ్లు ముందుగా వివరించాలి. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు పూర్తి అయ్యాయి. రాష్ట్రంలో అభివృద్ధి మాత్రం మచ్చుకు కూడా కనిపించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాలను వివిధ ప్రాంతాలలో పెట్టడం ద్వారా అభివృద్ధి జరిగిపోతుందని చెప్పడం ప్రజలను వంచించడమే అవుతుంది. మూడు రాజధానుల నిర్ణయంపై ఇంటా-బయటా విమర్శలు వెల్లువెత్తుతున్నప్పటికీ జగన్ సర్కారుకు చీమ కుట్టినట్టు కూడా లేదు. పైగా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న వారిపై తాజాగా ఎదురుదాడులు మొదలెట్టారు. ప్రభుత్వపరంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూనే ప్రైవేట్ పెట్టుబడులను పెద్దఎత్తున ప్రోత్సహించినప్పుడే అభివృద్ధి జరుగుతుంది. గడిచిన ఎనిమిది నెలల కాలంలో జగన్మోహన్‌రెడ్డి ఈ దిశగా ఒక్క సమావేశాన్ని కూడా నిర్వహించలేదు. ఒక్క నిర్ణయం కూడా తీసుకోలేదు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో గత ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలను కూడా రద్దు చేశారు. ఈ పరిణామంతో జాతీయ, అంతర్జాతీయ వేదికలలో ఆంధ్రప్రదేశ్ చర్చనీయాంశం అయ్యింది. దావోస్‌లో ప్రతి ఏటా అంతర్జాతీయ ఆర్థిక సదస్సు జరుగుతూ ఉంటుంది. గతంలో చంద్రబాబు ఈ సదస్సులో స్వయంగా పాల్గొని ప్రైవేట్ పెట్టుబడిదారులను ఆకర్షించే ప్రయత్నం చేసేవారు. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఒకరిద్దరు సాదాసీదా అధికారులు మాత్రమే పాల్గొన్నారు. తెలంగాణ తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు, కాబోయే ముఖ్యమంత్రి కేటీఆర్ పాల్గొని పెట్టుబడిదారులతో సమావేశమై సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు. పెట్టుబడుల ఆకర్షణకు దావోస్‌లో ఆయన చేసిన కృషిని వివరిస్తూ పత్రికలలో పలు వార్తలు వచ్చాయి. ఈ సందర్భంగా కేటీఆర్‌తో పాటు వెళ్లిన బృందంలోని సభ్యులు ఒక విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. దావోస్ సదస్సులో పాల్గొన్న పలువురు "ఆంధ్రప్రదేశ్‌లో ఇలా ఎందుకు జరుగుతోంది? అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న రాష్ట్రాన్ని ఎందుకు దెబ్బతీసుకుంటున్నారు?" వంటి ప్రశ్నలు పదే పదే అడిగారట. దీన్నిబట్టి అంతర్జాతీయ వేదికలపై కూడా ఆంధ్రప్రదేశ్ పరువు పోయిందని భావించాల్సి ఉంటుంది. అయినా మూడు రాజధానుల నిర్ణయాన్ని జాతీయ స్థాయిలో ప్రశంసిస్తున్నారని జగన్ అండ్ కో ఆత్మవంచన చేసుకుంటోంది. ఏ రాష్ట్రంలోనైనా అభివృద్ధి జరుగుతుంటే ముందుగా భూముల ధరలు పెరుగుతాయి. క్రయ విక్రయాలు జోరుగా సాగడం వల్ల ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఈ పరిస్థితి రివర్స్‌లో వెళుతోంది. రిజిస్ట్రేషన్ల ఆదాయం పడిపోవడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలు పడిపోయాయి. హైదరాబాద్‌లో 30 ఏళ్లుగా ఒక ప్రముఖ సంస్థలో ఉద్యోగం చేస్తున్న ఒక మిత్రుడు రాష్ట్రం విడిపోయిన తర్వాత స్వరాష్ట్రమైన ఏపీలో స్థిరపడాలనుకున్నారు. ప్రస్తుత పరిణామాలను గమనించిన ఆయన తన నిర్ణయాన్ని మార్చుకుని హైదరాబాద్‌లోనే స్థిరపడాలనుకుంటున్నారు. దీంతో పశ్చిమగోదావరి జిల్లాలో తమకున్న భూమిలో రెండెకరాలను ఆయన అమ్ముదామనుకున్నారు. ఎనిమిది నెలల క్రితం వరకు ఎకరం 60 లక్షల రూపాయల ధర పలికిన తమ భూమిని ఇప్పుడు 30 లక్షల రూపాయలకు కూడా కొనడానికి ఎవరూ ముందుకు రావడంలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. భీమవరం చరిత్రలో మొదటిసారిగా ఇప్పుడు భూముల ధరలు పడిపోయాయి. దీన్నిబట్టి అమరావతి ప్రాంతంలోనే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయిందన్న మాట! ఈ పరిణామానికి జగన్ అండ్ కో గానీ, వారిని గుడ్డిగా సమర్థిస్తున్నవారు గానీ ఏమి సమాధానం చెబుతారో వినాలని ఉంది. అమరావతిలో భూసమీకరణ కింద సేకరించిన భూములతో చంద్రబాబు ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలనుకుందనీ, అది తమకు నచ్చలేదనీ జగన్ అండ్ కో చెబుతోంది. ఇది తప్పనుకుంటే మరి ఇప్పుడు విశాఖపట్టణంలో జగన్ ప్రభుత్వం చేస్తున్నది ఏమిటి? పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ఆరు వేల ఎకరాల భూమిని భూసమీకరణ కింద సేకరిస్తున్నారు. ఇందులో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమితోపాటు అసైన్డ్ భూములు అధికంగా ఉన్నాయి. ప్రభుత్వం లేఅవుట్లు అభివృద్ధి చేస్తే తమ భూముల ధరలు పెరుగుతాయని అక్కడి రైతులు ఆనందిస్తున్నారు. అమరావతి రైతులు కూడా ఇష్టంగానో, అయిష్టంగానో తమ భూముల ధరలు కూడా పెరుగుతాయనే ప్రభుత్వానికి అప్పగించారు. విశాఖపట్టణంలో చేస్తున్నది తప్పు కానప్పుడు.. అమరావతిలో చేసింది ఎలా తప్పు అవుతుంది? పేదల ఇళ్ల నిర్మాణం వల్ల భూముల ధరలు పెరుగుతాయని విశాఖ రైతులు నమ్ముతున్నప్పుడు అమరావతి నిర్మాణం జరిగితే తమ భూముల ధరలు పెరుగుతాయని అక్కడి రైతులు ఆశించడంలో తప్పు ఏముంది? అయినా రాజధాని తరలింపును వ్యతిరేకిస్తున్న రైతులపై జగన్ సేవకులు తమ రాతల్లో కూడా తూలనాడుతున్నారు. దావోస్‌లో ఆంధ్రప్రదేశ్ గురించి ఎగతాళిగా మాట్లాడుతున్న విషయాన్ని ఏపీకి చెందిన ఒక అధికారి వద్ద ప్రస్తావించగా.. "దావోస్ దాకా ఎందుకు.. ప్రభుత్వ పనులపై ఢిల్లీ వెళితే కేంద్ర ప్రభుత్వంలోని జూనియర్ అధికారులు కూడా మమ్మల్ని చులకనగా చూస్తున్నారు" అని చెప్పుకొచ్చారు. జరుగుతున్న అనర్థం కళ్లెదుట కనిపిస్తున్నా.. "జగన్మోహన్‌రెడ్డి వంటి డైనమిక్ లీడర్లను చూడలేదు" అని ప్రశంసించేవారు కూడా ఉండటం విశేషం! ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన కొత్తలో అధికారిక కార్యక్రమాల్లో ఆయన పక్కనే కూర్చొని కనిపించిన ప్రధాన సలహాదారుడు అజేయ కల్లం రెడ్డి ఇప్పుడు కనిపించడం లేదు. సమీక్షా సమావేశాలలో చివరి వరుసలో కూర్చుంటున్నారట! బహుశా ఆయనకు తత్వం బోధపడి ఉంటుంది. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి అంతఃపురంలో తచ్చాడుతుండే ఒకాయనను.. "ఏపీలో ఎలా ఉంది?" అని హైదరాబాద్‌లో ఉండే ఒక పెద్దమనిషి ప్రశ్నించగా.. "ఏమి జరుగుతున్నదో ఇంట్లో ఉండే మాకే అర్థంకావడం లేదు" అని నిర్వేదం వ్యక్తంచేశారట. ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించే దిశగా కనీసం ఆలోచన కూడా చేయని జగన్ అండ్ కో 13 జిల్లాలను అభివృద్ధి చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా అనిపించడం లేదా ఇప్పుడు? జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా తన సమయాన్నంతా ప్రత్యర్థులపై పగ-ప్రతీకారాలను తీర్చుకోవడానికే వినియోగిస్తున్నారు. అందుకే రద్దుల ముఖ్యమంత్రిగా అనతికాలంలోనే పేరు తెచ్చుకున్నారు. ఆయన ప్రతీకారేచ్ఛకు తాజాగా శాసనమండలి బలి అవుతోంది. రాజధానుల వికేంద్రీకరణ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపారన్న కోపంతో ఉన్నపళంగా శాసనమండలి రద్దుకు శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. శాసనమండలి అవసరం నిజంగా ఉందా? లేదా? అన్న అంశంపై ఎవరి అభిప్రాయాలు వారికి ఉండవచ్చు గానీ, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి ఎంచుకున్న కారణం, సమయం మాత్రం ఆక్షేపణీయంగా ఉన్నాయి అని చెప్పక తప్పదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తన పార్టీ నుంచి తెలుగుదేశంలోకి ఫిరాయించిన వారిపై అనర్హత వేటు వేయనందుకు నిరసనగా శాసనసభ సమావేశాలనే బహిష్కరించిన జగన్మోహన్‌రెడ్డి.. ఇంతకంటే ఉన్నతంగా ఆలోచిస్తారని ఆశించడం అత్యాశే అవుతుంది.

■ తల దించుకోవలసిందే!

ప్రత్యర్థుల ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా ప్రస్తుతం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోంది. దీన్నే అభివృద్ధి అని ప్రజలను నమ్మమంటోంది. ప్రభుత్వ ఆదాయం సరిపోక అప్పులు కూడా చేస్తూ నవరత్నాలు అమలుచేస్తున్న జగన్మోహన్‌రెడ్డి బలమైన ఓటు బ్యాంకును అభివృద్ధి చేసుకుంటున్నానని నమ్ముతున్నారు గానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరుగా ఉంటున్నాయి. గడిచిన ఎనిమిది మాసాల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి 60 వేల కుటుంబాలు హైదరాబాద్‌కు వలస వెళ్లాయి. ఇందులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా ఉన్నారు. మహాభారత కాలంలో ధర్మరాజు దానధర్మాలు అధికంగా చేశారు. తనకంటే దానకర్ణులు, దాన ధర్మాలు ఎక్కువగా చేసేవారు ఎవరూ ఉండరని ఆయన అభిప్రాయపడుతుండేవారు. ఇది ఆయనను అహంకారిగా మార్చే ప్రమాదముందని గ్రహించిన శ్రీకృష్ణుడు ధర్మరాజుని మహాబల చక్రవర్తి పాలించే రాజ్యానికి తీసుకెళ్లారు. అక్కడ ఒక ఇంటికి వెళ్లి మంచినీళ్లు కావాలని కోరగా.. వారికి బంగారు గ్లాసులో నీళ్లు ఇచ్చింది ఆ ఇంటి ఇల్లాలు. నీళ్లు తాగిన తర్వాత ఆ బంగారు గ్లాసును ఆమె బయటకు విసిరేసింది. ధర్మరాజు ఆశ్చర్యపోయి "బంగారాన్ని దాచుకోవాలి గానీ, వీధిలో పడేస్తే ఎలా?" అని ప్రశ్నించగా.. "మా రాజ్యంలో ఒక సారి వాడిన వస్తువును మళ్లీ వాడం" అని బదులిచ్చి ఆమె లోనికి వెళ్లిపోయింది. తర్వాత ఇరువురూ అక్కడి నుంచి బయలుదేరి మహాబల రాజును కలిశారు. ప్రపంచంలోనే ఎక్కువ ధర్మాలు చేసిన వ్యక్తిగా ధర్మరాజును కృష్ణుడు పరిచయం చేశాడు. అయినా ఆయన ధర్మరాజు ముఖం కూడా చూడకుండా.. "కృష్ణా! మీరు చెప్పింది సరే గానీ.. మా రాజ్యంలో ప్రజలందరికీ చేతి నిండా పని ఉంది. మా ప్రజలకు కష్టపడి పనిచేయడం ఇష్టం. ఇక్కడ భిక్షం స్వీకరించడానికి ఎవరూ సిద్ధంగా లేరు. అందువల్ల దానధర్మాలకు ఈ రాజ్యంలో తావులేదు" అని మహాబల రాజు వివరించాడు. "ధర్మరాజు రాజ్యంలో పేదలు ఎక్కువగా ఉన్నారేమో.. అందుకే దానధర్మాలపై ఆశ పడుతున్నట్టు ఉంది. అంతమందిని పేదవారిగా ఉంచినందుకు ధర్మరాజు ముఖం చూడటానికి సిగ్గుపడుతున్నాను" అంటూ ఆయన ముగించాడు. దీంతో ధర్మరాజు తలదించుకున్నాడు. ఉచితాల పేరుతో ప్రజలను సోమరులుగా తయారుచేయకూడదన్న నీతి ఇందులో ఉందన్న విషయం జగన్మోహన్‌రెడ్డి వంటి వాళ్లు ఎప్పుడు తెలుసుకుంటారో? ప్రజలను ఉచితాలకు అలవాటు చేసిన దేశం, రాష్ట్రం ఎప్పటికైనా తలదించుకోవలసిందే! ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఇలా లేదంటారా?

■ ప్రశాంత్ కిశోర్.. పశ్చాత్తాపం!

అంతెందుకు.. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడానికి విశేషంగా కృషి చేసిన ప్రశాంత్ కిశోర్ కూడా ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులను చూస్తూ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. "గత ఎన్నికలలో చంద్రబాబు ఓడిపోవాల్సింది కాదు. కానీ నేను నా వ్యూహంతో ఎన్నికల వాతావరణాన్ని జగన్‌కు అనుకూలంగా మలిచాను" అని ఆయన పలువురి వద్ద వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ప్రచారాన్ని విస్తృతంగా చేయడంతోపాటు చంద్రబాబు సామాజికవర్గంపై ఇతర వర్గాలలో ద్వేష భావాన్ని వ్యాపింపజేయడంలో ప్రశాంత్ కిశోర్ కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు ఆయనే తాను చేసిన పనికి పశ్చాత్తాపం వ్యక్తంచేస్తున్నారు. "జగన్మోహన్‌రెడ్డి పాలన ఇలా ఉంటుందని అనుకోలేదు. నేను చంద్రబాబుకే కాదు,ఆంధ్రప్రదేశ్‌కు కూడా అన్యాయం చేశాను" అని ఆయన ఇప్పుడు తీరిగ్గా వాపోతున్నారట. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన వారిపై అవినీతిపరుడు, మూర్ఖుడు, మొండివాడు, అసమర్థుడు వంటి విమర్శలు ఉండేవి గానీ, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి తరహాలో 'తుగ్లక్' అనే బిరుదును మాత్రం ఎవరూ సొంతం చేసుకోలేదు. మహ్మద్ బిన్ తుగ్లక్ మళ్లీ పుట్టాడు అని జాతీయ మీడియాలో జగన్మోహన్‌రెడ్డిని అభివర్ణిస్తున్నారు. పురాణాల్లో ప్రతినాయకుడి పాత్రలన్నీ దేవుడిచ్చిన వరాలతో విర్రవీగుతూ చివరకు దైవాన్నే ఎదిరించే సాహసానికి పూనుకునేవని మనం చదువుకున్నాం. ఇప్పుడు ఆధునిక భారతంలో జగన్మోహన్‌రెడ్డి కూడా ప్రజలిచ్చిన అధికారంతో ఆ ప్రజలకే కీడు చేయబూనుకుంటున్నారు. పేద ప్రజలకు మేళ్లు చేస్తున్నామని చెబుతూ రాష్ట్రాన్ని కోలుకోకుండా చేస్తున్నారు. అధికారంలోకి రావడానికై ఎన్నికల సందర్భంగా తాయిలాలను ప్రకటించకూడదని తాజా ఆర్థిక సర్వే సూచించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఒకవైపు పెట్టుబడులకు ప్రతికూల వాతావరణాన్ని సృష్టిస్తూ, మరోవైపు అడ్డూ అదుపూ లేని తాయిలాలకు తెరతీశారు. దీంతో ఏపీలో నెలకొన్న పరిస్థితిని తమకు అనుకూలంగా మలుచుకోవడానికై తెలంగాణ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోంది. హైదరాబాద్ మహా నగరం ఇంతింతై వటుడింతై అన్నట్టుగా విస్తరిస్తోంది. ఇంకొకవైపు జీఎన్ రావు కమిటీ సిఫారసుల పుణ్యమా అని తనంతట తానుగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్టణానికి కూడా దిక్కులు చూసే పరిస్థితి ఏర్పడింది. దూరదృష్టి లేని పాలకుల వల్ల ఎంత అనర్థం జరుగుతుందో.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా అదే జరుగుతోంది. దీనికితోడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కేసుల భయం వెంటాడుతోంది. ప్రతి శుక్రవారం కోర్టు విచారణకు హాజరుకావలసి ఉన్న ఆయన.. తనకు మినహాయింపు ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. పదవిలో ఉండగా అనేక మంది ముఖ్యమంత్రులు కేసులకు హాజరయ్యారు, అవుతున్నారు. ప్రధానిగా ఉన్నప్పుడు పి.వి.నరసింహారావు ఒక కేసులో సాక్షిగా కోర్టుకు హాజరుకావలసి వచ్చింది. మాజీ ప్రధానిగా కోర్టులకు తిరగవలసి వచ్చింది. ఇక సొంత బాబాయ్ వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరు కూడా ఆయన నైజానికి నిదర్శనమనే చెప్పాలి. వివేకా ఏకైక కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి కూడా జగన్ ప్రభుత్వంపై నమ్మకం లేదని హైకోర్టుకు తెలిపారు. వ్యక్తులు, సంస్థల పట్ల జగన్‌కు ఉండే కక్ష ఏ స్థాయిలో ఉంటుందో చెప్పడానికి ఐ.ఆర్.ఎస్. అధికారి జాస్తి కృష్ణకిశోర్ విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరే నిదర్శనం! 2014లో తాను అధికారంలోకి రాకుండా ఓడించిన ప్రజలపై కూడా జగన్మోహన్‌రెడ్డిలో అంతర్లీనంగా కోపం ఉందేమో తెలియదు గానీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ పరిస్థితి చూస్తుంటే కావొచ్చును అన్న అభిప్రాయం కలుగుతోంది. కాబట్టి ఆంధ్రుడా మేలుకో! ఇప్పటికైనా మేలుకో!!

> జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడానికి విశేషంగా కృషి చేసిన ప్రశాంత్ కిశోర్ ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులను చూస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "గత ఎన్నికలలో చంద్రబాబు ఓడిపోవాల్సింది కాదు. కానీ నేను నా వ్యూహంతో ఎన్నికల వాతావరణాన్ని జగన్‌కు అనుకూలంగా మలిచాను" అని ఆయన పలువురి వద్ద వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ప్రచారాన్ని విస్తృతంగా చేయడంతోపాటు చంద్రబాబు సామాజికవర్గంపై ఇతర వర్గాలలో ద్వేష భావాన్ని వ్యాపింపజేయడంలో ప్రశాంత్ కిశోర్ కీలక పాత్ర పోషించారు. "జగన్మోహన్‌రెడ్డి పాలన ఇలా ఉంటుందని అనుకోలేదు. నేను చంద్రబాబుకే కాదు.. ఆంధ్రప్రదేశ్‌కు కూడా అన్యాయం చేశాను" అని ఆయన ఇప్పుడు తీరిగ్గా వాపోతున్నారట.

> జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా తన సమయాన్నంతా ప్రత్యర్థులపై పగ-ప్రతీకారాలను తీర్చుకోవడానికే వినియోగిస్తున్నారు. అందుకే రద్దుల ముఖ్యమంత్రిగా అనతికాలంలోనే పేరు తెచ్చుకున్నారు. ఆయన ప్రతీకారేచ్ఛకు తాజాగా శాసనమండలి బలి అవుతోంది. రాజధానుల వికేంద్రీకరణ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపారన్న కోపంతో ఉన్నపళంగా శాసనమండలి రద్దుకు శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. శాసనమండలి అవసరం నిజంగా ఉందా? లేదా? అన్న అంశంపై ఎవరి అభిప్రాయాలు వారికి ఉండవచ్చు గానీ, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి ఎంచుకున్న కారణం, సమయం మాత్రం ఆక్షేపణీయంగా ఉన్నాయి అని చెప్పక తప్పదు.

> విశాఖపట్టణంలో జగన్ ప్రభుత్వం చేస్తున్నది ఏమిటి? పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ఆరు వేల ఎకరాల భూమిని భూసమీకరణ కింద సేకరిస్తున్నారు. ఇందులో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమితోపాటు అసైన్డ్ భూములు అధికంగా ఉన్నాయి. ప్రభుత్వం లేఅవుట్లు అభివృద్ధి చేస్తే తమ భూముల ధరలు పెరుగుతాయని అక్కడి రైతులు ఆనందిస్తున్నారు. అమరావతి రైతులు కూడా ఇష్టంగానో, అయిష్టంగానో తమ భూముల ధరలు కూడా పెరుగుతాయనే ప్రభుత్వానికి అప్పగించారు. విశాఖపట్టణంలో చేస్తున్నది తప్పు కానప్పుడు.. అమరావతిలో చేసింది ఎలా తప్పు అవుతుంది?

సంక్షోభ కాలంలో సత్తువ లేని బడ్జెట్

> ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం, బడ్జెట్ అంకెలనుంచి మనకు విశదమయ్యే వాస్తవమేమిటి? ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ, వృద్ధిరేటు పెరుగుదలను వేగవంతం చేయడం, ప్రైవేట్ పెట్టుబడులను పెంపొందించడం, ఆర్థిక నిర్వహణా దక్షతను మెరుగుపరచడం, ఉద్యోగాలను సృష్టించడం, ప్రపంచ వాణిజ్యంలో మరింత అధిక వాటాను సముపార్జించుకోవడం... ఈ బృహత్ కర్తవ్యాలను బీజేపీ ప్రభుత్వం విడనాడిందనే...!

రాష్ట్రపతి ప్రసంగం, ఆర్థికసర్వే, బడ్జెట్ ఈ మూడూ ప్రభుత్వ ఆర్థిక విధానాలూ, లక్ష్యాలనూ వివరించే మూడు ప్రధాన పత్రాలు. అంతేకాదు, ఆ మూడూ, తన విధానాలూ, లక్ష్యాలను వివరించి, పార్లమెంటు లోపలా బయటా విస్తృత చర్చకు పెట్టేందుకు పాలకులకు లభిస్తున్న శాసన విహిత అవకాశాలు కూడా.

తొలుత రాష్ట్ర పతి ప్రసంగాన్ని నిశితంగా చదివాను. అంతకంతకూ విషమిస్తోన్న దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనాన్ని నిరోధించేందుకు ప్రభుత్వం సంకల్పించిన చర్యల గురించి ఏమైనా సంకేతాలు వున్నాయా అని చూశాను. ఎలాంటి సంకేతాలు కన్పించలేదు.

ఆ తరువాత ఆర్థిక సర్వేను అధ్యయనం చేశాను. ఈ ఏడాది యీ కీలక ఆర్థిక పత్రాన్ని రూపొందించిన విజ్ఞుడు కె. వి. సుబ్రమణియన్. అర్థశాస్త్రంతో పాటు తమిళ పద్యాలన్నా కూడా ఆయనకు ఎంతో మక్కువ వున్నట్టు కన్పిస్తోంది. సంపద సృష్టి మంగళప్రదమైనది, సంపద స్రష్టలను గౌరవించి తీరాలి. ఇది ఇంకెంత మాత్రం వినూత్న భావనా కాదు, వివాదాస్పద భావనా కాదు. మార్కెట్లలో ప్రభుత్వ జోక్యం ఆర్థికాభివృద్ధికి మేలు కంటే ఎక్కువ హాని ఎలా చేస్తుందనే విషయాన్ని ఒక అధ్యాయమంతా వివరించారు. ఇదే, ఈ ఆర్థిక సర్వేలోని ఏకైక ఆక్షేపణీయ అధ్యాయం. ఈ ఆర్థిక సర్వేను నివేదించిన మరుసటి రోజే ఆర్థిక మంత్రి ఆయన సలహాను పెడచెవిన పెట్టారు! వ్యవస్థాగత సంస్కరణలపై ఇతర సిఫారసులను సైతం ఆమె అలక్ష్యం చేశారు. ఇక 2020-21 ఆర్థిక సంవత్సర బడ్జెట్ చూద్దాం. బడ్జెట్ అంకెలు, ప్రసంగం, ప్రతిపాదనలను మూడు శీర్షికల కింద అంచనా వేయదలుచుకున్నాను. అవి: లక్ష్యశుద్ధి, బడ్జెట్ కు మూలాధారమైన ఆర్థిక తాత్వికత, సంస్కరణలు.

2019 జూలైలో చివరి బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దేందుకు ప్రభుత్వం చాలా చర్యలు చేపట్టింది. అయితే 2019-20 ఆర్థిక సంవత్సర బడ్జెట్ అంచనాలు ఫలించనందుకు ఆర్థిక మంత్రిని బాధ్యురాలిని చేయడం సమంజసం కాదు. అయితే, పలు అంచనాల విషయంలో ఆమె విఫలమయ్యారన్న వాస్తవాన్ని నమోదు చేసి తీరాలి. ఆ వైఫల్యాలేమిటో చూద్దాం: స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) పెరుగుదల 12 శాతంగా వుంటుందని అంచనా వేశారు. అయితే 2019-20 లో జీడీపీ పెరుగుదల 8.5 శాతం మాత్రమే. 2020-21 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ పెరుగుదల అంచనా 10 శాతం. ద్రవ్యలోటు అంచనా 3.3 శాతం కాగా అది 2019-20 ఆర్థిక సంవత్సరంలో 3.8 శాతంగా వుండనున్నది. ఇక 2020-21 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటును 3.5 శాతంగా ఉంచాలని ప్రతిపాదించారు. నికర పన్ను రాబడి వసూళ్ళు రూ. 16,49,582 కోట్లుగా అంచనా వేశారు. అయితే ప్రభుత్వం 2020 మార్చి నెలాఖరుకు కేవలం రూ. 15,04,587 కోట్లు మాత్రమే వసూలు చేయగలుగుతుంది. ప్రభుత్వ రంగ సంస్థల నుంచి రూ.1, 05, 000 కోట్ల మేరకు ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణను లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ చర్య ద్వారా ప్రభుత్వానికి రూ.65, 000 కోట్ల ఆదాయం మాత్రమే లభించింది. 2019-20 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం తన పథకాలు, కార్యక్రమాలు, ఇతర వ్యవహారాలకు మొత్తం రూ. 27,86,349 కోట్లు ఖర్చు చేయాలని సంకల్పించింది.అయితే రూ. 26, 98,552 కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగింది. అందునా అదనంగా రూ.63,086 కోట్ల రుణాన్ని తీసుకున్నప్పటికీ సంకల్పించిన వ్యయాన్ని పూర్తిగా చేయలేకపోవడం గమనార్హం.

అసలు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి ఒక మౌలిక ఆర్థిక తాత్వికత ఉన్నదా అనేది సందేహాస్పద విషయమే. ఒక నిర్దిష్ట ఆర్థిక తాత్వికత కొరవడడమనేది ఆందోళనకర విషయం. గత ఆరు సంవత్సరాలుగా వివిధ పథకాలు, కార్యక్రమాల పేరిట ప్రజానీకంలో విస్తారంగా చెలామణీలో పెట్టిన అనేకానేక సంక్షిప్త పదాల నుంచి ఆ 'తాత్వికత' ఏమిటో మనం గ్రహించవలసి ఉంటుంది. స్వావలంబన, దేశీయ పరిశ్రమల సంరక్షణ విధానాలు, నియంత్రణ, (ఉత్పత్తిదారుల, వినియోగదారుల ప్రయోజనాలకు విరుద్ధంగా) వ్యాపార వర్గాలకు అనుకూలంగా పక్షపాతం చూపడం, తీవ్రతర పన్నుల విధానం, ప్రభుత్వ వ్యయంలో పరిపూర్ణ విశ్వాసం మొదలైనవి ప్రాథమికంగా బీజేపీ ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలుగా కన్పిస్తున్నాయి.

2020-21 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రభుత్వ ఆర్థిక చింతనలో మార్పును సూచించడంలేదనేదే నిజం. దేశం ఎదుర్కొంటున్న స్థూల ఆర్థిక సంక్షోభంపై తమ ప్రభుత్వ ఆలోచనలు ఏమిటో ఆర్థిక మంత్రి వెల్లడించలేదు. ఆర్థిక వ్యవస్థలో మాంద్యం ఎందువల్ల-వ్యవస్థాగత కారణాలతోనా లేక చక్రీయ హెచుతగ్గుల వల్లా- నెలకొన్నదో ఆర్థిక మంత్రి చెప్పనే లేదు. ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న ఇక్కట్లకు కారణాలను నిరాకరించే ధోరణినే ప్రభుత్వం కొనసాగిస్తున్నట్టుగా కనిపిస్తోంది. డిమాండ్ (వినియోగదారు తనకు కావాల్సిన వస్తువును కొనుగోలు చేసే శక్తిని కలిగి వుండడమే) కొరవడడం, పెట్టుబడులు రాకపోవడం వల్లే ఆర్థిక వ్యవస్థ మందగమనంలో పడిందన్న వాస్తవాన్ని అంగీకరించేందుకు ప్రభుత్వం నిరాకరిస్తోంది. వాస్తవాలను నిరాక

ఆంధ్రజ్యోతి
నవ్య
ఆదివారం • 2 ఫిబ్రవరి 2020
కుటుంబ కదంబం

ఇలియానాతో...

'సన్నాఫ్ సత్యమూర్తి'లో సమంతతో...



'అల...' లో పూజా హెగ్డేతో...

ఎనిమిదేళ్ళ పైచిలుకు క్రితం...

వాళ్ళు ఇద్దరు వ్యక్తులు... వేర్వేరు స్థాయిలు... నేపథ్యాలు! ఒకరికొకరు దాదాపు అపరిచితులు!! కట్ చేస్తే... ఇప్పుడు... ఆ ఇద్దరూ మంచి సన్నిహితులు. సక్సెస్‌ఫుల్ కాంబినేషన్. ఒకటి కాదు... రెండు కాదు... మూడు వరుస సూపర్ హిట్ చిత్రాల రూపకర్తలు. 'అల... బాక్సాఫీస్ పురము'లో 'సన్నాఫ్ సక్సెస్ మూర్తులు'... ఎందరికో నిత్య స్ఫూర్తులు... అగ్ర హీరో అల్లు అర్జున్... మాటతో, మెగాఫోన్‌తో మంత్రముగ్ధం చేస్తున్న దర్శకుడు త్రివిక్రమ్. ఇండస్ట్రీ రికార్డ్(నాన్ బాహుబలి) కలెక్షన్ల ఆనందంలో ఉన్న ఆ ఇద్దరూ కలసి, కెమేరా ముందుకొచ్చారు. ఒకటే ఆలోచనగా కలసి చేసిన సినీ ప్రయాణం, జీవితం, ఆలోచనలు, అపజయాలు, అనుబంధాలు, విమర్శలు, సమకాలీన అంశాలు... అన్నిటిపైనా 'నవ్య'తో మనసు విప్పారు.

● డాక్టర్ రెంటాల జయదేవ

వంద అనుకుంటే... అయిదొందలిచ్చారు!

'అల...' ఇండస్ట్రీ రికార్డు అసలు ఊహించారా?

అల్లు అర్జున్: లేదు. మేము కష్టపడి వర్క్ చేశాం. జనానికి సినిమా నచ్చి, వాళ్ళే ఈ స్థాయికి తీసుకు వెళ్ళారు. మేము వంద శాతం అనుకుంటే, వాళ్ళు సినిమాను ప్రేమించి, అయిదొందలకి పట్టుకెళ్ళారు. ఈ స్థాయి విజయం... జనం ఇచ్చిన క్రెడిట్.

త్రివిక్రమ్: రిలీజైనప్పుడు సూపర్‌హిట్ అనుకున్నాం. మొదటి రెండు రోజులకు కొంత తెలిసినా, నాలుగో రోజు దాటేసరికే మాకు కూడా అర్థం కాని, మేము ఊహించని స్థాయికి, విశ్లేషణలకు అందని స్థాయికి సినిమా వెళుతోందని గ్రహించాం.

అల్లు అర్జున్: అనేక లేయర్లలో ఈ సినిమా కనెక్ట్ అయింది. అందుకే, ఈ స్థాయి స్టుపెండస్ హిట్ అయింది. 'బాహుబలి-2' తరువాత ఆంధ్రా, తెలంగాణల్లో కలెక్షన్లలో ఇదే రికార్డు అనీ, అలాగే అమెరికా, కర్ణాటకల్లో తప్ప మిగిలిన అన్నిచోట్లా 'బాహబలి-2' తరువాత కలెక్షన్లలో ఇదే హయ్యస్ట్ అనీ ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు లెక్కలు చెబుతుంటే ఆనందంగా ఉంది. అమెరికా, కర్ణాటకల్లో మాత్రం 'బాహుబలి-2' తరువాత 'బాహుబలి-1', ఆ తరువాత మన సినిమా ఉంది.

ఈ సంక్రాంతికి బిగ్గెస్ట్ బ్యాటిల్ గెలిచినట్టేనా?

అల్లు అర్జున్: నాకు పర్సనల్‌గా ఇది బిగ్గెస్ట్ బ్యాటిల్ వన్. గడచిన మూడు, నాలుగు సినిమాలుగా అనుకుంటున్నా... (మెరుస్తున్న కళ్ళతో...) తొలిసారిగా నాకు ఆల్ టైమ్ ఇండస్ట్రీ రికార్డు (నాన్ బాహుబలి) విజయం దక్కింది. 'దిల్ రాజు గారు లాంటివాళ్ళు కూడా ఫోన్ చేసి, 'మొత్తానికి ఎంతోకాలంగా అనుకుంటున్న ఇండస్ట్రీ రికార్డు కొట్టావు కదయ్యా' అన్నారు. ఎంతోకాలంగా ఈ విజయం కోసం ఎదురుచూస్తున్నా. కొంతమందికి ఇలాంటి సక్సెస్ ఎర్లీగా వస్తుంది. కొందరికి ఆలస్యంగా వస్తుంది. నాకు ఇన్నాళ్ళకు ఇది దక్కింది. (త్రివిక్రమ్ వైపు చూపిస్తూ...) ఆయనకైతే ఇలాంటి ఇండస్ట్రీ రికార్డు గతంలో 'అత్తారింటికి దారేది' వచ్చింది. ఇప్పుడిది రెండోసారి. అయితే, ఒకటి చెప్పాలి. ఈ రికార్డులు, కలెక్షన్లు ఒక ఫేజ్. ఇవాళ మా సినిమా సాధించిన విజయాన్ని రేపు ఆరు నెలలో, ఏడాదో తరువాత మరో సినిమా దాటుతుంది, దాటాలి. అప్పుడే మన తెలుగు సినిమా పరిశ్రమ బాగున్నట్టు! మరో మెట్టు పైకి వెళ్ళినట్టు!

ఆలీటైమ్ రికార్డ్ కన్నా... ఇది అతిపెద్ద యుద్ధం

పెద్ద హీరో, పెద్ద డైరెక్టర్ కాంబినేషన్‌లో ఎనిమిదేళ్ళలో 3 సినిమాలు... ఇటీవల జరగని విషయం ఇది!

అల్లు అర్జున్: (నవ్వుతూ...) పాత రోజుల్లో పెద్ద హీరోలకూ, తరువాత చిరంజీవి గారితో కోదండరామిరెడ్డి గారు, రాఘవేంద్రరావు గారు లాంటి వాళ్ళతో సాధ్యమైంది. ఈ కొత్త మిలీనియమ్‌లో ఇలా జరిగినట్టు లేదు.

త్రివిక్రమ్: నిజమే... మీరంటూ ఉంటే అనిపిస్తోంది.

'జులాయి', 'సన్నాఫ్ సత్యమూర్తి', 'అల వైకుంఠపురములో'... మీ ప్రయాణం అసలెలా మొదలైంది?

త్రివి: నాకు బాగా గుర్తు. 'జులాయి'కి ముందు మేము ఇక్కడే గీతా ఆర్ట్స్ ఆఫీసులో కలిసే సమయానికి ఈయన (అల్లు అర్జున్) పెళ్ళి హడావిడిలో ఉన్నారు. నిర్మాతలు చినబాబు (ఎస్. రాధాకృష్ణ), దానయ్య, అరవింద్ గారు అందరం కలసి కూర్చొని, చాలాసేపు మాట్లాడుకున్నాం. అప్పుడే 'బద్రీనాథ్' అయింది. "మళ్ళీ అంత సీరియస్ సబ్జెక్ట్ కాకుండా, కొద్దిగా సరదా కథ ఏదైనా మీ దగ్గర ఉందా? అలాంటిది అయితే బాగుంటుంద"ని బన్నీ అన్నాడు. అప్పటికి నా దగ్గర కథ కూడా లేదు. "ముందు మీరు హాయిగా పెళ్ళి చేసుకురండి. ఇంతలో సబ్జెక్ట్ రెడీ చేస్తా" అని చెప్పా. 3 వారాల్లో 'జులాయి' కథ రెడీ చేశా.

అల్లు : ఆ వెంటనే 'సన్నాఫ్ సత్యమూర్తి', ఇప్పుడు 'అల...'

త్రివి : నిజానికి, 'జులాయి' చివరకు వచ్చేసరికే మా కాంబినేషన్‌లో వెంటనే మరో సినిమా చేయాలనుకున్నాం. దాంతో, 'అత్తారింటికి దారేది' రిలీజయ్యాక బన్నీ కోసం 8 నెలలు ఖాళీగా ఉన్నా. బన్నీ తను చేస్తున్న సినిమా పూర్తి చేసుకొచ్చాక, 'సన్నాఫ్ సత్యమూర్తి' చేశాం. ఇక, గత ఏడాది బన్నీ నా కోసం ఆగారు. వేర్వేరు స్క్రిప్టులొస్తున్నా, తారక్‌తో నేను 'అరవింద...' పూర్తిచేసి, వచ్చేవరకు వెయిట్ చేశారు.

అల్లు : (అందుకుంటూ) ముందు సినిమా ఆడలేదు. కంగారుపడిపోయి, ఏదో ఒకటి చేయకుండా ఆగాలనుకున్నా. చాలామందికి ఆ వీలుండదు. అదృష్టవశాత్తూ, నాకు ఆగే శక్తి, వీలు ఉంది కాబట్టి, ఆగాను. త్రివిక్రమ్ 'అరవింద...' పూర్తి చేసుకొచ్చాక, 'అల...' మొదలుపెట్టాం.

ఈ ప్రయాణంలో తీపి గుర్తులు, చేదు జ్ఞాపకాలు, అలకలు, అభిప్రాయ భేదాలు ఉండే ఉంటాయి!

అల్లు : భార్యాభర్తల మధ్యే సవాలక్ష ఉంటాయి, కలసి పనిచేసేవాళ్ళ మధ్య ఎందుకు ఉండవు! అంతర్గత అంశాలు కాకపోయినా, ఆరోగ్యం మొదలైన బయట అంశాలుంటాయి. త్రివిక్రమ్ గొప్పతనం ఏమిటంటే, ఏది ఉన్నా దాన్ని వెంటనే పరిష్కరిస్తారు. అంతేతప్ప, అలా వదిలేయరు. టీమ్ వర్క్ కాబట్టి, గివ్ అండ్ టేక్ ఉండాల్సిందే. చిరంజీవి గారు నాతో చెబుతుంటారు... హీరో, దర్శకుడు ఎంత బాగా కలసిపోతే, సినిమా అంత బాగా వస్తుందని! కోర్ టీమ్ లీనమై సినిమా చేస్తే, పాజిటివ్ రిజల్ట్ వస్తుంది. విజయసూత్రమైతే ఇదే!

త్రివి : సీన్‌లో హీరో ఏదైనా అనుమానం వ్యక్తం చేశారనుకోండి. ఇగోకు పోకుండా, టైమ్ తీసుకొని నిజానిజాలు చూసుకొని, కన్విన్స్ చేయాలి. అంతేతప్ప, ఏమీ లేనట్టు ప్రవర్తిస్తే ఆ మరక, ఆ సమస్య అలా ఉండి పోతుంది.

కానీ, కథలో బన్నీని కన్విన్స్ చేయడం కష్టమట!

అల్లు : అవునా! నిజానికి, నన్ను కన్విన్స్ చేయడం ఈజీ.

త్రివి : బన్నీ మీద ఆ మాట పూర్తిగా అపవాదు. 'జులాయి', 'సన్నాఫ్...' - అన్నీ ఒక సిట్టింగ్‌లో ఓకె అయ్యాయి. చాలా మందికి తెలీనిదేమిటంటే, స్టోరీ సిట్టింగ్‌ను బన్నీ ఎంజాయ్ చేస్తాడు. ఇలా ఆఫీసులో మాట్లాడుకుంటూ ఏకబిగిన ఆరు న్నర, ఏడు గంటలు కూర్చున్న సందర్భాలున్నాయి. (నవ్వు)

పాత్ర కోసం చాలానే కష్టపడతారన్న మాట!

అల్లు : ఏ సినిమాకైనా మన ఎఫర్ట్ ఉంటుంది. పెట్టాలి. అయితే, కొన్ని సినిమాలకు మరీ అతిగా ఆలోచించి, ఎఫర్ట్ పెట్టకూడదు. 'అల...'కు అలాగే చేశా.

త్రివి : (అందుకుంటూ...) బన్నీ స్పాంటేనియస్ యాక్టర్. ఫస్ట్ టేక్‌లోనే చేసేస్తాడు. మూడో టేక్ దాటి ఎప్పుడూ చేయలేదు. నా దృష్టిలో అతని ఫస్ట్ టేక్ బెస్ట్ టేక్. మానసికంగా సిద్ధమై, సీన్ పేపర్ మీద అనుకున్నది రాసుకుంటాడు. పొద్దున్న రాగానే క్యారవాన్‌లో కప్పు కాఫీ తాగుతూ, ఓ పావుగంట ఆ రోజు తీసే సీన్ల గురించి మాట్లాడుకుంటాం. క్యారవాన్ దిగి వచ్చాక, లొకేషన్‌లో మా మధ్య పెద్దగా మాటలే ఉండవు.

క్యారవాన్ దిగి, క్యారెక్టర్‌లోకి ఎంటరై పోతారన్నమాట!

అల్లు : (నవ్వేస్తూ) క్యారవాన్ ఎక్కేటప్పుడు ఓపెన్‌గా ఉంటా. ముందురోజు రాత్రే సీన్ పేపర్ పంపిస్తారు కాబట్టి, ఆయన రాసింది ఎలా చెప్పవచ్చనేదానికి ఆప్షన్లు ఇస్తా. సినిమా మొదట్లో చిన్న మాటో, మ్యానరిజమో వాడామనుకోండి. వీలైనప్పుడల్లా ఆ ఎలిమెంట్‌ను తరువాత సీనుల్లో ఎక్కడైనా వాడచ్చేమో అడుగుతా. అంతే!

'పుట్టించే శక్తి ఇద్దరికే ఉంది ...జస్ట్ సరెండరైపోవాలి అంతే' అని 'అల'లో డైలాగ్. మరి, ఇంట్లో ఆడవారికి అలా సరెండరైన సందర్భాలు?

అల్లు: (ఫక్కున నవ్వుతూ) జీవితమే సరెండరై పోయింది. సరెండర్ అవని సందర్భాలు వెతుక్కోవాలి తప్ప!

త్రివి: సరెండరవడానికి పర్యాయపదం నేనే!

ఈ మూడు సినిమాల జర్నీలో నటుడిగా, వ్యక్తిగా ఒకరిలో మరొకరు మీరు గమనించిన మార్పులు?

త్రివి : నటుడిగా బన్నీ పరిణతి సాధించాడు. మరింత లీన్, సింపుల్, సాఫ్ట్ అయ్యాడు. వ్యక్తిగా సెట్‌లోనూ, బయటా థౌజండ్‌వాలా. ఇప్పుడు అందులో సగం కట్ చేసి క్యార వాన్‌లో పెట్టేసి, ఫైవ్‌హండ్రెడ్‌వాలా అయ్యాడు.

అల్లు : బలమైన నిర్ణయం తీసుకోవడం, తీసుకున్న వైఖరికి కట్టుబడి నిల్చొని, బలంగా చెప్పడం, ఆ క్రమంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నిలబడడం ఆయనలో చూశా. ఒక కన్విక్షన్‌కు నిలబడినప్పుడు క్రమంగా దిగువన కొన్ని సమస్యలు కూడా వస్తాయి. వాటిని ఎదుర్కొని, పరిష్కరించాలి. త్రివిక్రమ్ ఇప్పుడు ఆ పనే చేస్తున్నారు. ఒక్క మాటలో, వెదురు అంత బలంగా ఉండాలి. అదే సమయంలో కావాల్సినవైపు వంచితే, వంగేలా ఫ్లెక్సిబుల్‌గా ఉండాలి. అది త్రివిక్రమ్‌లో ఉంది. ఒక వ్యక్తిగా వయసు పెరుగుతున్నకొద్దీ ఆయన మరింత ఓపెన్ అవుతున్నారు. చాలామంది వయసు, సీనియారిటీ మీద పడుతున్న కొద్దీ బిగుసుకుపోతారు. అయిదారేళ్ళ క్రితం బిగుసుకుపోయి ఉన్న మా నాన్న ఇప్పుడు మరింత ఓపెన్ అయ్యారు. త్రివిక్రమ్ అంతే! కలివిడిగా, అన్ని భావాలకూ ఓపెన్‌గా ఉండడం గ్రేట్.

త్రివిక్రమ్‌తో మీ వ్యక్తిగత స్నేహం కూడా పెరిగిందా?

అల్లు : నాకు ఏదైనా వ్యక్తిగత విషయంలో ఇబ్బంది వచ్చినా, సలహా కావాలన్నా గుర్తొచ్చే పేరు - త్రివిక్రమ్. అర్ధరాత్రి అయినా ఆయనకు ఫోన్ చేసి మాట్లాడతా.

త్రివిక్రమ్‌జీ! మీతో ఏ హీరో పనిచేసినా, ఏ హీరోయిన్ పనిచేసినా మీ మాయలో పడిపోతారు. ఈ మాటే అంటారు. ఆ మ్యాజిక్, ఆ రహస్యం ఏమిటి?

త్రివి : (నవ్వుతూ...) నాకేమీ తెలియదండీ!

అల్లు : ఆయనకు అందరూ సరెండర్ అవుతారు. దానికి కారణం, అవతలివాళ్ళ స్థానం, స్థాయి, హోదాతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ గౌరవిస్తారు. ఇది ఆయన ఒరిజినల్ స్వభావం. నా లాంటివాడు తాపత్రయపడి, అది తెచ్చిపెట్టుకుందామంటే కుదిరే పని కాదు. (నవ్వులు...)

సూపర్ హిట్ సంబరాలు, సంతోషాలు సరే. ఫెయిల్యూర్ వచ్చినప్పుడు ఎలా బయటపడతారు?

త్రివి : ఒక్కరోజు ఆ బాధ ఉంటుంది. వెంటనే తరువాతి పనిలోకి వెళ్ళిపోతాను. అప్పుడే ఆనందంగా ఉంటుంది. సక్సెసైనా, ఫెయిల్యూరైనా... పనిలో కిక్ వస్తుంది.

అల్లు : (అందుకుంటూ...) సెట్‌బ్యాక్ ఎదురైనప్పుడు బయట పడడం సులభం. తప్పు తెలుసుకొని సరి చేసుకొని, మళ్ళీ విజయం సాధించాలని ముందుకు వెళతాం. అక్కడ లక్ష్యం స్పష్టంగా ఉంటుంది. కానీ, సూపర్ హిట్ సంతోషంలో కళ్ళు మూసుకుపోతాయి. లక్ష్యం మసకబారుతుంది. అందుకే నా దృష్టిలో ఫెయిల్యూర్‌ను హ్యాండిల్ చేయగలిగినవాడు కాదు... సక్సెస్‌ను హ్యాండిల్ చేయగలిగినవాడే స్టార్ అవుతాడు. భారీ సక్సెస్‌లు, ఇండస్ట్రీ రికార్డులు వచ్చాక వాళ్ళు దాన్ని భరించిన తీరు వల్లే అంత పెద్ద స్టార్లయ్యారు. సక్సెస్ వచ్చినంత మాత్రాన అందులో నూటికి నూరుపాళ్ళు తప్పులు, లోపాలు లేవని కాదు. కాకపోతే, ఆ లోపాలు పెద్దగా జనం దృష్టిలో పడలేదని! ఆ సంగతి గుర్తించి, ఆ లోపాలను తరువాతి సినిమాకైనా సరిదిద్దుకోవాలి. లేదంటే, (నవ్వుతూ...) మరో ఫెయిల్యూర్ వచ్చి, మనకు ఆ తప్పులను తెలియజేస్తుంది.

'గ్రేటెస్ట్ బ్యాటిల్స్ ఆర్ విత్ క్లోజెస్ట్ పీపుల్' అనే మాట చాలామందికి నచ్చింది! అనుభవాలు ఏమైనా?

త్రివి : ప్రతి కుటుంబంలో ప్రతి వ్యక్తికీ ఎదురయ్యే అనుభవమే. కాబట్టే అందరూ అంత కనెక్ట్ అవుతున్నారు.

అల్లు : ముక్కూ ముఖం తెలియని అమెరికా ప్రెసిడెంట్ ఎక్కడికో రమ్మంటే నో చెప్పడం ఈజీ. కానీ, మా నాన్న ఫంక్షన్‌కు రమ్మనమంటే రానని చెప్పడం కష్టం. (నవ్వు..)

అలాగే, 'లక్ష పనులు. కోటి వర్రీస్ ఉండే మిడిల్ క్లాస్'లా తలొంచుకొని వెళ్ళిపోయిన సంఘటనలు?

అల్లు : ఎంత పెద్ద యాక్టర్ అయినా అది ఇంటి గేటు బయటే! గేటు దాటి, ఇంట్లో లివింగ్ హాలులోకి వెళ్ళాక భార్యకు భర్త, పిల్లలకు తండ్రి, నార్మల్ ఫ్యామిలీ మ్యాన్. అంతే! ఆస్తులు, అంతస్థులు మారచ్చు... స్థాయిని బట్టి గది విస్తీర్ణం మారచ్చు. అక్కడి వస్తువుల ఖరీదు, డెకార్ మారచ్చు. కానీ, మనుషుల మధ్య సమస్యలు మారవు. మానవుల ఫీలింగ్స్ మారవు. మానవ సంబంధాల ఈక్వేషన్స్ ఏమీ మారవు. అందరం మిడిల్ క్లాసే. ఎంతమంది సిబ్బంది ఉన్నా... అర్ధరాత్రి నా పక్కన పడుకున్న మా పిల్లలకు జ్వరం వస్తే, నేనే లేవాలి. మందు వేయాలి. నేనెంత స్టార్ అయినా, అక్కడ మామూలు తండ్రిని. మా ఆవిడకు భర్తని. అంతే.

త్రివి : మా నాన్న 'అల...'లోని మురళీశర్మ కాదు కానీ, మా ఇంట్లో సమస్యలు మిడిల్ క్లాస్‌వే!

'సన్నాఫ్..' సెట్స్‌లో...

ఇంతటి విజయం తరువాత ఇంట్లో ఎలా ఉంది?

త్రివి : రికార్డు కొట్టినంత వరకు ఉద్వేగంగా ఉంటుందేమో కానీ, తరువాత ఏమీ తేడా ఉండదు. తరువాత సినిమా చేసుకోవడమే. ఈ పాటికి బన్నీకి అర్థమై ఉంటుంది.

అల్లు : (గట్టిగా నవ్వుతూ...) అవునండీ... ఏమీ తేడా లేదు. ఇంట్లో మమ్మల్ని ఎప్పటి లానే చూస్తున్నారు. మా ఆవిడ ఓవరాల్‌గా కొంచెం హ్యాపీగా ఉంది కానీ, ఎప్పటిలానే అదే కాఫీ ఇస్తోంది. ఇదివరకటి గౌరవమే చూపిస్తోంది. ఏమీ పెరగలేదు, తగ్గలేదు. (మళ్ళీ నవ్వుతూ) ఇండస్ట్రీ హిట్ వచ్చినంత మాత్రాన మీ డాడీ మీకేమీ హాయ్ ఎక్కువ చెప్పడు. మీ ఆవిడ మిమ్మల్నేమీ తక్కువ తిట్టదు (నవ్వులు)

త్రివి : బన్నీ గారి వైఫ్ మొదటి రోజు పొద్దున్న మాతో పాటు హైదరాబాద్ సంధ్య థియేటర్‌లో సినిమా చూశారు. సినిమా ఆవిడకు నిజాయతీగా నచ్చింది. 'విడిగా వచ్చి, హ్యాపీగా మళ్ళీ సినిమా చూడాలనుకుంటున్నా' అన్నారామె.

అల్లు : (గట్టిగా నవ్వుతూ... ఆంధ్రజ్యోతిని ఉద్దేశిస్తూ...) మీకు తెలుసో, తెలీదో... ఇటీజ్ వెరీ డిఫికల్ట్ టు ఇంప్రెస్ లేడీస్... ఎస్పెషల్లీ వైఫ్. భార్యను ఇంప్రెస్ చేయగలిగితే, అతి కష్టమైన యుద్ధం గెలిచినట్టు! వైఫ్‌కు నచ్చే సినిమా తీయడం చాలా కష్టం. ఆల్ టైమ్ రికార్డు కన్నా అతిపెద్ద యుద్ధం అది. ఈ సినిమాతో ఆ యుద్ధమూ గెలిచాం (నవ్వులు).

అరవింద్ గారికి 'పద్మ' పురస్కారం ఇవ్వాలని సభలో అన్నారు. కానీ, మొన్న అవార్డుల ప్రకటనలో రాలేదు...

అల్లు : ఇప్పటికిప్పుడు రావాలని కాదు. పరిశ్రమకు అంత సేవ చేసిన వాళ్ళకు ఆ గుర్తింపు రావాలన్నదే నా ఉద్దేశం.

త్రివి : తెలుగువాళ్ళకు 'పద్మ' విషయంలో ఎప్పుడూ అన్యాయమే. రమణ గారు పోయాక, బాపు గారికి చాలా ఆలస్యంగా 'పద్మశ్రీ' మాత్రం ప్రకటించారు. ఎప్పటికో సిరివెన్నెల గారికి ఇచ్చారు. వేటూరిగారి లాంటి వారికైతే ఇవ్వనేలేదు. మీరు (ఆంధ్రజ్యోతి) అన్నట్టు షావుకారు జానకి, జమున, సత్యనారాయణ, అరవింద్ లాంటి లెజండ్స్ ఎంతోమంది మనకున్నారు. కానీ, రావట్లేదు. తెలుగు వారి తరపున ఎవరో ఒకరు ప్రభుత్వానికి రిప్రజెంట్ చేయాలి.

బన్నీ! మీరు రాజకీయాలు ఫాలో అవుతుంటారా?

అల్లు : తక్కువ. అధ్యయనం చేయకపోయినా, జరుగుతున్న పరిణామాలు గమనిస్తుంటా. తెలుసుకుంటూ ఉంటా.

పౌరసత్వ సవరణ చట్టం, ఢిల్లీలో విద్యార్థులపై దాడి, రాజధాని మార్పు అంశాలపై తమిళ, మలయాళ నటులలా మనవాళ్ళు స్పందించరేం?

అల్లు: అది పర్సనల్ విషయం. రాజకీయ అభిప్రాయాలు, మతం, వివాహంపై అభి ప్రాయం, పిల్లలు కావాలా వద్దా, సెక్సువల్ ప్రిఫరెన్సుల లాంటివి వ్యక్తిగతం. వాటి గురించి మాట్లాడడం, మాట్లాడకపోవడం వారి ఇష్టం. అంతేకానీ, వాళ్ళను మాట్లాడితీరాలని నిర్బంధం చేయడానికి ఎవరికి హక్కుంది? ఆడపిల్ల 'నో' అంటే, 'నో' అని అర్థమున్నట్టే ఇదీను. దానికి ఎంత గౌరవం ఇస్తామో దీనికి అంతే ఇవ్వాలి.

త్రివి : కొన్నిసార్లు మాట్లాడకపోవడమూ అభిప్రాయమే. రెచ్చగొట్టే ఛాయిస్ లేదు కానీ, మౌనంగా ఉండే ఛాయిస్ ఉంది.

మీ తరువాతి ప్రాజెక్టు?

త్రివి: మీరు కదిలితే మరో భేటీకి రెడీ కావడమే (నవ్వులు).

'అల' చిత్రం 'నాన్నారింటికిదారేది' అని కామెంట్!

అల్లు : (గంభీరంగా...) ప్రపంచంలో మోస్ట్ పాజిటివ్ టాపిక్ మీరు చెప్పినా, దాన్ని విమర్శించి చూపిస్తారు. ప్రపంచంలో ఈజీయెస్ట్ థింగ్ అవతలివాళ్ళను విమర్శించడం. కామెంట్లు చేయడానిదేముంది... చాలా ఈజీ!

త్రివి : నేనే రాసిన 'చిరునవ్వుతో' సినిమాలో ఒక డైలాగుంది. అదే చెబుతా. "ప్రపంచంలో కొంతమందికి ఆంజనేయస్వామి అంటే ఇష్టం. కొంతమందికి షిరిడీ సాయిబాబా అంటే ఇష్టం. కొంతమందికి వెంకటేశ్వర స్వామి అంటే ఇష్టం. దేవుడే మనుషులందరినీ ఒప్పించలేకపోయాడు. మనమెంత?"

కామెంట్లు చేయడం ఈజీ!

'అల...' కాపీ అనీ, మాతృక పాత 'ఇంటిగుట్టు' అనీ, 'మంచి మనిషి' అనీ మరో విసురు!

త్రివి : (అందుకుంటూ...) గడచిన పదేళ్ళుగా ఇదొక ఫ్యాషన్ అయింది. సక్సెస్ అయిన ప్రతి సినిమాకూ ఫలానా కాపీ అనో, ఆ కథ నాదే అనో, మరొకటో రచ్చ చేయడం! (బన్నీని చూపిస్తూ...) వీళ్ళ 'మగధీర' దగ్గర నుంచి ఇప్పటి దాకా ఈ మధ్యకాలంలో ఇలాంటి సమస్య ఎదురవని హిట్ సినిమా ఏదో చెప్పండి! కానీ, ఆ విసుర్లలో ఎంత నిజం ఉందో, అవి ఎంతవరకు నిలబడ్డాయో మీకే తెలుసు!

'నీ కాళ్ళను పట్టుకు వదలనన్నవి చూడే నా కళ్ళు...' అన్నారు కానీ, 'చూపించినవి కాళ్ళు కాదు తొడలు' అని విమర్శ.

అల్లు : (ఆశ్చర్యంగా...) చాలా మంది మహిళలు ఇష్టపడిన పాట, సినిమా అది. అవమానకరంగా ఎక్కడా లేదు. హీరో మొదట అందానికి ఆకర్షితుడైనా, తరువాత కాళ్ళు కాకుండా 'కళ్లు చూశా' అంటాడు. స్త్రీలను గౌరవించాలనే చెప్పాం. భోగవస్తువుల్లా చూపించలేదు.

త్రివి : నిజంగానే మా మనసులో ఆ ఇంటెన్షన్ లేదు. అలాంటి దురాలోచన, హిడెన్ అజెండాతో మేము చేసి ఉంటే, అది అర్థం కానంత అమాయకులు కాదు జనం.

ఇలాంటి విమర్శలని మీరెలా తీసుకుంటారు?

అల్లు: విలువైన విమర్శలు పట్టించుకోవాల్సిందే. వాటిని పరిగణనలోకి తీసుకుంటాం. సెలబ్రేషన్ టైమ్‌లో నెగిటివ్స్ మాట్లాడం. కానీ అవితెలియనంత పిచ్చోళ్ళం కాదు.

త్రివి : అన్నిటికీ మళ్ళీ మన పని ద్వారా జవాబివ్వాలి.

ఫోటోలు: **అశోకుడు**

ఆయనకు బ్యాగ్ కూడా ఉండదు..!

▸ **'బాగా** చదువుకున్నవాడు, మేధావి' అని త్రివిక్రమ్ వేరుగా ఉంటారని అందరూ అనుకుంటారు. కానీ, ఆయన వెరీ నార్మల్ పర్సన్. సరదాగా ఉంటారు. కాకపోతే, ప్రతి అంశాన్నీ ఆయన చూసే పద్ధతి, విశ్లేషించే విధానం వేరు. అంతే!

▸ **దర్శక,** రచయితలు ఎవరైనా కాస్తంత ఖాళీ దొరికితే రకరకాల సినిమాలు చూస్తుంటారు. కానీ, త్రివిక్రమ్ ఎప్పుడూ ఏదో ఒక పుస్తకం చదువుతుంటారు. అది గొప్ప విషయం.

▸ **అందరూ** ఆయనను 'గురూజీ' అన్నా, 'స్వామి' అన్నా, 'గ్రేట్ త్రివిక్రమ్' అన్నా... అవన్నీ అవతలివాళ్ళ ఫీలింగ్సే తప్ప, త్రివిక్రమ్ మాత్రం ఆ భుజకీర్తులనూ, బరువునూ మోయరు.

▸ **పాటల** విషయంలో త్రివిక్రమ్‌కు మంచి అభిరుచి. పాటలకు మాట సాయమే కాక, కొంచెం ఘోస్ట్ రైటింగ్ చేస్తారు. తెలుగు మీద ఎంతో ప్రేమ ఉన్నా, జనం మాట్లాడుకొనే భాష రాస్తారు.

▸ **సెట్‌లో** త్రివిక్రమ్ ఎక్కువగా బ్లాక్ కాఫీ తాగుతారు. ఆయన తిండి చాలా తక్కువ. షూటింగ్ ఉందంటే... పొద్దున్న ఏదో కాస్త ఓట్స్ లాంటివి తింటారు. మధ్యాహ్న భోజనం కూడా కొద్దిగా నట్స్, పండ్లు లాంటివే. షూటింగయ్యాక ఒక్క రాత్రి వేళ మాత్రమే సరైన భోజనం చేస్తారు.

▸ **దుస్తులు,** షూస్ దగ్గర నుంచి వాటి రంగుల దాకా జీవితంలో ఏదైనా సరే హెవీగా ఉంటే ఆయనకు నచ్చదు. అంతా తేలికగా ఉండాలి. చివరకు ఊరెళుతుంటే, ఆయన భుజానికి వేలాడదీసుకొనే బ్యాగ్ కూడా ఉండదంటే నమ్ముతారా! అదే నా లాంటివాడు వెళుతుంటే రకరకాల దుస్తులు, వగైరాతో పెద్ద బ్యాగుతో అచ్చం యుద్ధభూమికి వెళుతున్నట్టే ఉంటుంది (నవ్వులు).

- అల్లు అర్జున్

అతని స్టయిల్ షార్ట్, టీషర్ట్, హవాయ్ చెప్పులు

▸ **చాలామంది** కొత్త సంగతులు తెలుసుకుంటారు, నేర్చుకుంటారు. కానీ, దాన్ని అప్లై చేయరు. కానీ, బన్నీ అలా కాదు. జీవితంలో ఆచరిస్తాడు. కొన్ని రోజులు విమర్శలు వస్తాయి. వాటన్నిటికీ సిద్ధపడతాడు. తప్పు చేసే ధైర్యం ఉన్న వ్యక్తే ఎప్పుడైనా నూతన ఆవిష్కర్త అవుతారు. బన్నీ బేసిక్‌గా అలాంటి ఇన్‌వెంటర్. ఉదాహరణకు, స్టాఫ్‌ను గట్టిగా పిలవడానికి, కేకెయ్యడానికి ప్రతిరోజూ ఇబ్బంది పడుతుంటాం. దానికి విరుగుడుగా స్టాఫ్‌తో వాకీటాకీ వాడడం మొదలుపెట్టాడు. ఇప్పుడు చాలామంది అది ఫాలో అవుతున్నారు.

▸ **నాన్న నిర్మాత.** మామయ్య మెగాస్టార్. పుట్టినప్పటి నుంచి ఇంట్లో ఎప్పుడూ సినిమా వాతావరణమే. అలాంటప్పుడు సాధారణంగా కొన్నేళ్ళ తరువాత ఒక ఉదాసీనత వస్తుంది. కానీ, బన్నీకి ఇన్నేళ్ళ తరువాత కూడా ఫోకస్ పెరుగుతూ వస్తోంది. అయితే, ఆ ఫోకస్ అవతలివాళ్ళను ఇబ్బంది పెట్టేలా ఉండదు. అవతలివాళ్ళను మోటివేట్ చేసేలా ఉంటుంది.

▸ **అందరూ** బన్నీ అంటే 'స్టైలిష్ స్టార్' అంటూ ఉంటారు. కానీ, షూటింగ్ లేదు. కెమెరాల ముందుకు రావక్కర్లేదు అనుకుంటే సూట్లు, బూట్లు లేకుండా హాయిగా ఒక చిన్న షార్ట్, బ్లాక్ టీ షర్టు, హవాయి చెప్పులు వేసుకొని స్టోరీ సిట్టింగ్‌కి వస్తాడు.

▸ **ఈ జనరేషన్‌లో** మొబైల్ ఫోన్లు అతి తక్కువవాడే స్టార్ హీరో బన్నీ. పోస్ట్ ప్రొడక్షన్ నుంచి సినిమా రిలీజు వరకు మొబైల్ తెగ వాడతాడు. రాత్రి పన్నెండు అయినా బదులిస్తాడు. మిగతా టైమ్‌లో ఫోను పక్కనపడేసి, పనిలో ఉంటాడు.

▸ **చాలామందికి** తెలియని విషయం.. బన్నీ వెరీ గుడ్ హోస్ట్. ఒకటి, రెండుసార్లు మనం వెళ్ళినప్పుడు ఇష్టపడి నట్స్ తినడమో, కాఫీ తాగడమో చేశామనుకోండి... ఈసారి మనం వెళ్ళినప్పుడు అవి ఉండేలా చూస్తాడు. పెడతాడు. మనుషుల మీద బేసిగ్గా ఇష్టం ఉంటేనే, అది చేయగలుగుతాం. బన్నీకి ఆ లక్షణం ఎక్కువ.

- త్

జామియాలో నిరసనలు నిషేధం!

ఉల్లంఘిస్తే కఠిన చర్యలని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: క్యాంపస్‌లో విద్యార్థులు ఎలాంటి ఆందోళనలు, నిరసన సమావేశాలు, ప్రసంగాలు, చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడరాదని జామియా మిలియా వర్సిటీ రిజిస్ట్రార్ ప్రకటించారు. ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే క్యాంపస్‌లో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే విధంగా గుర్తుతెలియని వ్యక్తులెవరైనా లోపలికి వస్తే విద్యార్థులు వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని రిజిస్ట్రార్ కోరారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకిస్తూ, విద్యా సంబంధ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జామియా విద్యార్థులు నెలరోజులుగా పోరాడుతున్న విషయం తెలిసిందే.

బెంగాల్ బీజేపీ చీఫ్‌పై కేసు

కోల్‌కతాలో సీఏఏకు వ్యతిరేకంగా గురువారం నిర్వహించిన నిరసన ప్రదర్శనలో పాల్గొన్న ఒక యువతిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు దిలీప్ ఘోష్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. ఆ నిరసనలో పాల్గొన్న ఒక యువతి చేతిలోని ప్లకార్డును బీజేపీ కార్యకర్తలు లాక్కుని చించేశారు. దీనిపై దిలీప్ మాట్లాడుతూ.. 'మా కార్యకర్తలు ఆమె చేతిలో ఉన్న ప్లకార్డును మాత్రమే చించేశారు. అంతే తప్ప ఆమెను ఏమీ చేయలేదు. ఆమె అదృష్టం బాగుంది!' అని వ్యాఖ్యానించారు. దీనిపై బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

సీఏఏ.. రాజ్యాంగ ఉల్లంఘనే : ఆమ్నెస్టీ

వాషింగ్టన్: భారత రాజ్యాంగాన్ని, అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాన్ని సీఏఏ స్పష్టంగా ఉల్లంఘిస్తోందని అంతర్జాతీయ హక్కుల సంస్థ ఆమ్నెస్టీ ఆక్షేపించింది. ఈ చట్టం మత ప్రాతిపదికన ప్రజల విభజనను చట్టబద్ధం చేస్తుందని ఆందోళన వ్యక్తంచేసింది. అమెరికా విదేశీ వ్యవహారాల సబ్ కమిటీ ఎదుట ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆసియా-పసిఫిక్ విభాగ సలహాదారు ఫ్రాన్సిస్కో ఈ మేరకు వెల్లడించారు.

హిందూ రాష్ట్ర ప్రాజెక్టులో ఓ భాగం: రామ్

సీఏఏతోపాటు ప్రతిపాదిత ఎన్ఆర్‌సీకి కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వడం ఆర్థిక సంక్షోభం నుంచి ప్రజల దృష్టిని మరల్చే 'విభజన రాజకీయ' వ్యూహమే కాదని, బీజేపీ ఆవిష్కరించాలనుకుంటున్న 'హిందూ రాష్ట్ర' ప్రాజెక్టులో భాగమని ప్రముఖ పాత్రికేయుడు ఎన్.రామ్ ముంబైలో వ్యాఖ్యానించారు.

రాజధానే లేనిచోట స్థలాలా?

- తరలింపుతో పనులేం ఉంటాయి?
- అలాంటిదగ్గర మేమెలా బతకాలి?
- పిల్లల చదువు, మాకున్న ఉపాధిని వదులుకొని అంతదూరం వెళ్లాలా?
- రాజధానిలో రైతులకు,మాకుమధ్య తంపు పెట్టడం కాకపోతే ఏందిది?
- అమరావతిలో ఇళ్లస్థలాల పంపిణీ
- ప్రతిపాదనపై పేదల పెదవిరుపు

అమరావతి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): అమరావతికి చుట్టుపక్కలఉన్న పలు ప్రాంతాల్లోని పేదలకు రాజధాని గ్రామాల్లో ఇళ్లస్థలాలను ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదన్న వార్తలపై వారిలో పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాజధాని తరలిపోతున్న ఈ సమయంలో అమరావతి గ్రామాల్లో తమకు ప్లాట్లు ఇవ్వడం వల్ల ఉపయోగం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. తమకు, అమరావతి వాసులకు మధ్య విభేదాలు సృష్టించి, రాజధాని తరలింపునకు వ్యతిరేకంగా సాగుతున్న ఆందోళనలను దెబ్బ తీయాలనే ఉద్దేశ్యం దీనివెనుక కనిపిస్తున్నదని పలువురు పేదలు అనుమానిస్తున్నారు. రాజధానిలోని వివిధ గ్రామాల్లోని సుమారు 2,500 ఎకరాలను విజయవాడ నగరంతోపాటు తాడేపల్లి, మంగళగిరి, పెదకాకాని, దుగ్గిరాల మండలాల్లోని సుమారు 40వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందని ఉప ముఖ్యమంత్రి పిల్లి సుభాష్‌చంద్రబోస్ శుక్రవారం వెల్లడించిన విషయం తెలిసిందే. ఇప్పటికే 13 గ్రామాల్లో సుమారు 2,050 ఎకరాల వరకూ భూములను గుర్తించారని, మిగిలిన 450 ఎకరాలను కూడా సాధ్యమైనంత త్వరగా గుర్తించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని తెలిసింది. ఆ ప్రక్రియ పూర్తయిన అనంతరం వచ్చే ఉగాదినాడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేదలకు జరపనున్న 25 లక్షల ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో రాజధాని గ్రామాల ప్లాట్లను కూడా పంపిణీ చేయనున్నారని సమాచారం.

అమరావతి బంగారమే.. కానీ,

లొకేషన్‌పరంగా చూస్తే అమరావతికి వంక పెట్టడానికేమీ లేదని, అయితే పూర్తిస్థాయి రాజధానిగా కాకుండా మూడు ముక్కల రాజధానుల్లో ఒకటిగా మారే అవకాశాలున్న ఆ ప్రాంతంలో ఉండడం తమను పలు అవస్థలకు గురి చేసే అవకాశం ఉందని పలువురు పేదలు తెలిపారు. సెక్రటేరియట్, శాఖాధిపతుల కార్యాలయాల వంటివన్నీ అక్కడి నుంచి తరలిపోతే అమరావతిలో తమకు ఉపాధి అవకాశాలు ఉండవని, అలాంటప్పుడు అక్కడ తమ జీవనం సాగేదెలా అని ప్రశ్నిస్తున్నారు. మెరుగైన ఉపాధి అవకాశాలుంటే ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడానికి తమలాంటివారికి అంతగా అభ్యంతరాలేమీ ఉండబోవని, కానీ ఆ అవకాశాలు స్వల్పంగా ఉన్న చోట్లకు వెళ్లడమంటే ఎవరికైనా మనస్కరించదని చెబుతున్నారు. పుట్టి పెరిగి, కొన్నేళ్లుగా నివసిస్తున్న ప్రాంతాలకు కనీసం 15 కిలోమీటర్ల నుంచి 40 కిలోమీటర్ల దూరంలోని కొత్త ప్రాంతాలకు వెళ్లి, స్థిరపడడమే కష్టమనుకుంటే, అక్కడి నుంచి జీవనోపాధి కోసం మళ్లీ ఇప్పుడు తాము పనులు, ఉద్యోగాలు చేసుకుంటున్న ప్రదేశాలకు ప్రతి రోజూ వెళ్లి రావడం వ్యయప్రయాసలకు గురి చేస్తుందంటున్నారు. పైగా తమ పిల్లలు విద్యాభ్యాసం కోసం దూరాభారాలు ప్రయాణించాల్సి రావడమూ ప్రతిబంధకమయ్యే అవకాశముందని పేర్కొంటున్నారు. రాజధాని గ్రామాలకు ఇతర ప్రాంతాల పేదలను తరలించాలన్న ప్రభుత్వ ప్రతిపాదన వెనుక దురాలోచన ఉన్నట్టు కొందరు అభిప్రాయపడుతున్నారు. విజయవాడ, తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల, పెదకాకాని ప్రదేశాల్లో ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేసేందుకు అనువైన కొన్ని ప్రభుత్వ స్థలాలున్నాయి. వాటిపై కన్నేసిన కొందరు అధికారపక్ష నేతలకు ఆ స్థలాలను కట్టబెట్టేందుకే రాజధాని గ్రామాల్లో తమకు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నదని కొందరు పేదలు అనుమానిస్తున్నారు.

మన బిర్యానీకి ఫిదా..!

ఎక్కువ మంది సెర్చ్ చేసింది దీని కోసమే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: చికెన్ బిర్యానీ.. భోజనప్రియులకు ఫేవరెట్ డిష్! భారత్‌లో దీనికి డిమాండ్ ఎక్కువే. ఆ మాటకొస్తే.. భారత్‌లోనే కాదు ఇతర దేశాల్లోనూ చాలామంది చికెన్ బిర్యానీ కోసం ఆరా తీస్తున్నారంట! ప్రపంచవ్యాప్తంగా.. ఎక్కువమంది గూగుల్‌లో వెతికిన భారత వంటకాల్లో చికెన్ బిర్యానీ అగ్రస్థానంలో నిలిచిందని 'ఎస్ఈఎంరష్' సంస్థ చేసిన తాజా అధ్యయనంలో తేలింది. ప్రతి నెలా దీనికోసం సుమారు 4.56 లక్షల మంది వెతుకుతున్నాని పేర్కొంది. దానితోపాటు బటర్ చికెన్, సమోసా, చికెన్ టిక్కా మసాలా, దోశ, తందూరి చికెన్, పాలక్ పనీర్, నాన్, దాల్ మఖని, చాట్ వంటి భారత వంటకాలను కూడా ఎక్కువగానే సెర్చ్ చేసినట్టు ఈ అధ్యయనం తేల్చింది. పంజాబీ స్పెషల్ బటర్ చికెన్ కోసం సుమారు 4 లక్షల సార్లు వెతికినట్టు గుర్తించారు. ఉత్తర భారతంలో ఫేమస్ వంటకం సమోసా కోసం 3.9 లక్షల సెర్చ్‌లు వచ్చాయి. చికెన్ టిక్కా మసాలా కోసం నెలకు సగటున 2.5 లక్షల సెర్చ్‌లు వస్తున్నట్టు తేలింది.

'భీమా-కోరెగావ్' కమిషన్‌కు డబ్బుల్లేవ్!

విచారణకు స్వస్తి చెప్తున్నట్లు ప్రభుత్వానికి లేఖ

ముంబై, ఫిబ్రవరి 1: పుణె జిల్లాలో 'భీమా-కోరెగావ్' యుద్ధ 200వ స్మారక కార్యక్రమం సందర్భంగా 2018 జనవరి 1న చోటుచేసుకున్న ఘర్షణలపై విచారణ చేస్తున్న జస్టిస్ జె నారాయణ పటేల్ నేతృత్వంలోని కమిషన్... ఇక ఈ విచారణకు ముగింపు పలకాలనుకుంటున్నట్లు పేర్కొంది. ఈ మేరకు మహారాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. కమిషన్ రోజువారీ అవసరాలకు నిధుల సమస్య తలెత్తుతోందని, పైగా ఈ విషయంపై ప్రభుత్వాన్ని సంప్రదించినప్పుడు అవహేళనగా మాట్లాడారని తెలిపింది. ప్రస్తుత ప్రభుత్వం ఈ కమిషన్‌పై సీరియస్‌గా లేదని భావిస్తున్నామని, అందుకే ఇక విచారణకు ముగింపు పలకాలని సిఫారసు చేసింది.

క్యాంపస్‌లో సెల్‌ఫోన్‌పై నిషేధం

మహారాష్ట్రలోని కాలేజీ నిర్ణయం

ఔరంగాబాద్, ఫిబ్రవరి 1: విద్యార్థులు చదువుపై ఎక్కువ శ్రద్ధ పెట్టేందుకు క్యాంపస్‌లో సెల్‌ఫోన్ వినియోగాన్ని మహారాష్ట్రలోని ఓ కళాశాల నిషేధించింది. ప్రతి ఒక్కరి రోజువారీ జీవితంలో సెల్‌ఫోన్ ఓ భాగమైన ప్రస్తుత తరుణంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశమైంది. ఔరంగాబాద్ నగరంలోని డాక్టర్ రఫీక్ జకరియా మహిళా కాలేజీలో సుమారు 3,000 మంది విద్యార్థినులు డిగ్రీ, పీజీ చదువుతున్నారు. ఈ కాలేజీలో 15 రోజుల క్రితమే సెల్‌ఫోన్ వినియోగంపై నిషేధాన్ని అమల్లోకి తెచ్చారు. దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థినులు క్యాంపస్‌లోకి రాగానే సెల్‌ఫోన్‌ను ఆఫీసులో అప్పగించి, ఇంటికి వెళ్లేటప్పుడు తిరిగి తీసుకెళ్లేలా ఏర్పాట్లు చేశామని ప్రిన్సిపాల్ డాక్టర్ మక్దూం ఫారూఖీ చెప్పారు. విద్యార్థులు తొలుత దీన్ని శిక్షగా భావించినప్పటికీ, ఇప్పుడు అంతా సహకరిస్తున్నారని తెలిపారు. ఈ నిర్ణయం తర్వాత పాఠాలపై విద్యార్థులకు శ్రద్ధ పెరిగిందని, పరీక్షల్లో ఈ ప్రభావం కనిపించనుందని పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ టీఏ పఠాన్కర్ పేర్కొన్నారు. 'చుట్టూ ఉన్న ప్రపంచం గురించి ఇప్పుడు తెలుసుకోగలుగుతున్నాం. లైబ్రరీలో పత్రికలు, మేగజైన్లు చదివేందుకు సమయం మిగులుతోంది' అని ఓ విద్యార్థిని తెలిపారు.

KAALIYA NARASIMHA SWAMY PRODUCTIONS
NISA
NISHANK & SANTHOSH FILMS
సంతాని
FEB 7TH RELEASE
STORY,SCREENPLAY,DIALOGUES & DIRECTION
SAAHITH MOTHKURI
PRODUCERS
SANTHOSH MOTHKURI NISHANK REDDY KUDITHI
ADITYA MUSIC
U/A

VELS FILM INTERNATIONAL
NATTI'S ENTERTAINMENTS
KWITY'S ENTERTAINMENTS
నేడే ఆడియో విడుదల
ప్రపంచవ్యాప్తంగా తమిళ, తెలుగు భాషలలో
ఫిబ్రవరి 7 విడుదల
JIIVA IN
స్టాలిన్
అందరివాడు
PRODUCERS Dr. ISHARI K. GANESH, NATTI KARUNA, NATTI KRANTHI
DIRECTOR RATHINA SHIVA
MUSIC IMMAN DOP PRASANNA KUMAR SAI SREE, GURUCHARAN, VENNELAKANTI, BHUVANACHANDRA
RAMAKRISHNA, KARRE SATYANARANA REDDY PRODUCTION CONTROLLER D.KRISHNAMURTHY, K.RAHUL
DTS MIXING NIJELDINAKARAN EDITOR DURGASH S PUBLICITY DESIGNS BHASKER BASWAGANI
SONY MUSIC

Smt. ANITHA PRESENTS
SRI VENKATESWARA CREATIONS
FEB 7 RELEASE
A 'DIL' RAJU PRODUCTION
జాను
U
RAJU - SHIRISH | C PREMKUMAR
HARSHITH REDDY GOVIND VASANTHA MAHENDIRAN JAYARAJU
PRAVEEN K.L SIRIVENNELA SEETHARAMA SASTRY, SRIMANI A RAMANJANEYULU
MIRCHI KIRAN RAMBABU KONGARAPI S.ALAGIYAKOOTHAN SUREN G
SUBHASHREE KAARTHIK VIJAY GOPI PRASANNAA
ADITYA MUSIC


ALL TIME INDUSTRY HIT (NON BB)
VISAKAPATNAM ALL TIME RECORD
KRISHNA ALL TIME RECORD
EAST GODAVARI ALL TIME RECORD
GUNTUR ALL TIME RECORD
NIZAM ALL TIME RECORD
CEDED ALL TIME RECORD
WEST GODAVARI ALL TIME RECORD
NELLORE ALL TIME RECORD
SMT.MAMATHA PRESENTS
HAARIKA & HASSINE CREATIONS
GEETHA ARTS SINCE 1972
అల... వైకుంఠపురములో...
TRIVIKRAM
ALLU ARAVIND S RADHA KRISHNA (chinababu)
THAMAN S PS VINOD NAVIN NOOLI AS PRAKASH
PDV PRASAD RAM LAXMAN YUGANDHAR T
WORKING TITLE
U/A
ADITYA MUSIC

శుభలేఖకెక్కిన 'అమరావతి'

ఉన్నత ఉద్యోగం కోసం కెనడా వెళ్లినా.. అమరావతి కోసం రాజధాని రైతులు చేస్తున్న ఉద్యమానికి సంఘీభావం తెలిపాడు ఓ రైతు కొడుకు. కృష్ణాజిల్లా కంచికచర్లకు చెందిన జాస్తి సురేశ్ తన వివాహ శుభలేఖపై 'సేవ్ అమరావతి.. సేవ్ ఫార్మర్స్' అని ప్రచురించి రాజధానికి మద్దతు తెలియజేశారు. తండ్రి గోపాలకృష్ణయ్య కూడా రైతేనని, తనను చదివించేందుకు ఆయన పడిన కష్టాన్ని గుర్తుచేసుకుంటూ.. ఇలా చేశానని సురేశ్ తెలిపాడు. జనవరి 26న నిశ్చితార్థానికి వచ్చిన రాజధాని రైతులు భోజనం కూడా చేయకుండా వెళ్లడం తనను కలచివేసిందన్నారు. అందుకే శుభలేఖపై అమరావతిని రక్షించండి అని ముద్రించానన్నారు.

కంచికచర్ల రూరల్

మా లక్ష్యం అమరావతి!

దాన్ని కొనసాగిస్తేనే మాకు న్యాయం.. 46వ రోజూ కొనసాగిన ఆందోళనలు

మూడవ రోజు రైతుల సత్యాగ్రహ దీక్షలు.. ముస్లిం మహిళల ఉపవాస దీక్షలు

వెలగపూడిలో రిలే నిరాహారదీక్షలు చేస్తున్న రైతులు

గుంటూరు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): 'మా లక్ష్యం అమరావతి.. రాజధానిగా దాన్ని కొనసాగింపుతోనే మాకు న్యాయం..' అంటూ రాజధాని రైతులు మరోసారి స్పష్టంచేశారు. నవ్యాంధ్ర రాజధాని తరలింపును నిరసిస్తూ రైతులు, రైతు కూలీలు చేపడుతున్న ఆందోళనలు, ధర్నాలు 46వ రోజైన శనివారం కొనసాగాయి. మందడం, తుళ్లూరు, తాడికొండ అడ్డరోడ్డు, కృష్ణాయపాలెం, వెలగపూడి, రాయపూడి, యర్రబాలెం, కృష్ణాయపాలెం, నిడమర్రు తదితర ప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రారంభించిన 24 గంటల సత్యాగ్రహ దీక్షలు వరసగా మూడోరోజూ కొనసాగించారు. మందడం, వెలగపూడిలో రైతులు, అసైన్డ్ రైతులు, కూలీలు, మహిళలు 24 గంటల నిరాహార దీక్షకు దిగారు. వైసీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు మొక్కుబడిగా వచ్చి వెళ్లారని రైతులు మండిపడ్డారు. రాజధానికి మద్దతుగా ఆయన ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకొచ్చి అమరావతిని రాజధానిగా కొనసాగించాలని, అప్పటి వరకూ తమ ఉద్యమం ఆగదని రైతులు స్పష్టంచేశారు.

రాయబారం జగన్నాటకమే: నక్కా

రాజధాని రైతులను నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు కలవడం ముఖ్యమంత్రి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, అధికార భాషా సంఘం అధ్యక్షుడు కలసి చేసిన కుట్రలో భాగమేనని అఖిలపక్ష నేతలు విమర్శించారు. అమరావతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పొలిటకల్ జేఏసీ నేతలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 34వ రోజుకు చేరుకున్నాయి. శనివారం ఈ దీక్షలను ప్రారంభించిన మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ.. రైతుల మధ్య చీలిక తెచ్చి ఉద్యమాన్ని నీరుగార్చేందుకే శ్రీకృష్ణదేవరాయలును సీఎం పంపించారని ఆరోపించారు. ఆయన పర్యటన వెనక ఉన్న కుట్రను రైతులు గ్రహించాలని సూచించారు.

రంజాన్ తరహాలో...

రాయపూడి ముస్లిం మహిళలు ప్రధాని మోదీ ఫ్లకార్డులు పట్టుకొని శనివారం నిరాహార దీక్షలు చేపట్టారు. పవిత్ర రంజాన్ మాసంలో ఏవిధంగా ఉపవాసం చేస్తారో అలాగే ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కఠిన దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రాయపూడి శివాయలంలో అమరావతిని కొనసాగించాలని కోరుతూ మహిళలు గోపూజ నిర్వహించి ముడుపులు కట్టారు. నిడమర్రులో శివాలయం వరకూ ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి పొంగళ్లు సమర్పించి సీఎం జగన్ మనస్సు మార్చాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తుళ్లూరులో ఆందోళనలో పాల్గొన్న ముస్లిం మహిళలు, చిన్నారులు

ఆగిన రైతు కూలీ గుండె

ముసలయ్య

తుళ్లూరు, జనవరి 1: రాజధాని అమరావతి తరలిపోతుందన్న బెంగతో మరో గుండె ఆగింది. మందడంలోని ఎస్సీ కాలనీకి చెందిన గడ్డం ముసలయ్య (49) శనివారం గుండెపోటుతో మరణించాడు. ముసలయ్య అలియాస్ రాజేశ్ గతంలో వ్యవసాయ కూలి పనులకు వెళ్లేవాడు. రాజధాని రాకతో టాటా మ్యాజిక్ వాహనం కొనుగోలు చేసి పనుల్లో బాడుగకు పెట్టాడు. మూడు రాజధానుల ప్రకటన నేపథ్యంలో ఇక్కడ పనులు పూర్తిగా నిలిచిపోయాయి. బాడుగలు లేక, కిస్తీలు కట్టలేక ముసలయ్య తీవ్ర ఆందోళన చెందుతున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం భోజనం చేసిన తర్వాత గుండెల్లో నొప్పిగా ఉందని చెప్పి కుప్పకూలిపోయాడని, ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే ప్రాణాలు విడిచాడని బంధువులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మృతదేహానికి నివాళులర్పించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

బిజినెస్ బేజారు..బతుకు బజారు

- రాజస్థానీ చిరువ్యాపారుల ఆవేదన

గుంటూరు, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): పొట్ట చేత పట్టుకొని రాజస్థాన్ నుంచి రాజధాని ప్రాంతానికి వచ్చారు. మూడు రాజధానుల ప్రకటనతో వ్యాపారాలు దెబ్బతిని రైతులతోపాటు వారూ రోడ్డునపడ్డారు. అప్పటినుంచి రైతుల ఉద్యమానికి అండగా నిలుస్తున్నారు. రాజధాని తరలింపుపై వారేమంటున్నారంటే...

పిచ్చి నిర్ణయం : దయారాం

"నాలుగేళ్ల క్రితం ఎలక్ట్రికల్ షాపు పెట్టాను. అందరితో కలిసిపోయాం. నాలాగా ఎందరో ఎక్కడెక్కడి వారో వచ్చి బిజినెస్ ప్రారంభించారు. ఆదివారం వస్తే అమ్మలేక అలిసిపోయేవారం. అంత వ్యాపారం ఉండేది. సందడి సందడిగా ఉండేది. అలాంటిది ఏడు నెలల్లో సీన్ రివర్స్ అయింది. పెట్టిన పెట్టుబడులు కూడా రావటం లేదు. రాజధానిని తరలించాలని ప్రభుత్వం పిచ్చి నిర్ణయం తీసుకొంది"

ఎదురు డబ్బులు కడుతున్నాం: మాలారం దేవాసి

"మూడు సంవత్సరాల క్రితం తుళ్లూరుకు కుటుంబసమేతంగా వచ్చి చిన్న బడ్డికొట్టు పెట్టుకొని బజ్జీ బండి వ్యాపారం మొదలుపెట్టా. రోజుకు పదివేలు అమ్మేది. ఆరుగురు కుర్రాళ్లను పెట్టుకుని జీతాలు ఇచ్చాను. అన్నీ పోగా నెలకి రూ.20 వేలు మిగిలేవి. పిల్లలను చదివించుకుంటున్నాం. వైసీపీ ప్రభుత్వం వచ్చి రాజధాని పనులు ఆపేసింది. అప్పటినుంచి దుకాణం అద్దె కూడా రావడం లేదు. నెలకు రూ.10 వేలు ఎదురు కట్టాల్సి వస్తున్నది. ఎందరో బతుకులు ముడిపడిన అమరావతిని కొనసాగించాలి"

నాలుగోచోటుకు నాలుగో సింహం!

- విశాఖకు రాష్ట్ర పోలీస్ హెడ్‌క్వార్టర్స్.. సీపీ కార్యాలయం పరిశీలన
- 3 పోలీస్ జోన్లు.. ఏడీజీలే బాస్‌లు?.. ఉమ్మడిలోని విధానం పునరుద్ధరణ
- ఇప్పటి హెడ్‌క్వార్టర్స్‌లో గుంటూరు.. ఆయా రాజధానుల్లో తక్కిన 2 జోన్లు

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): నాలుగో సింహం నాలుగో చోటుకు పయనమైంది. రాష్ట్ర విభజన తర్వాత మూడుచోట్ల నుంచి మారిన పోలీస్ ప్రధాన కార్యాలయం ఇప్పుడు విశాఖవైపు చూస్తోంది. అలాగే, మూడు రాజధానులకు 3జోనల్ వ్యవస్థలు ఏర్పాటుచేయాలని కూడా యోచిస్తున్నట్టు సమాచారం. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ విధానమే కొనసాగింది. పోలీసుశాఖలో కొన్ని రోజులుగా ఉన్నత స్థాయి వర్గాల్లో జరుగుతున్న చర్చ ప్రకారం... ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే విశాఖపట్నానికి రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని మార్చేందుకు రంగం సిద్ధం అవుతోంది. విభజన తర్వాత హైదరాబాద్‌లోని అసెంబ్లీ భవనం పక్కనున్న ఉమ్మడి రాష్ట్ర పోలీస్ హెడ్ క్వార్టర్స్‌ను తెలంగాణకు కేటాయించిన గవర్నర్.. దానికి సమీపంలోని సీఐడీ కార్యాలయ భవనాన్ని ఏపీ పోలీస్‌కు కేటాయించారు. కొన్ని రోజులు అక్కడినుంచే వ్యవహారాలు కొనసాగాయి. తర్వాత అమరావతి రాజధానిగా అప్పటి ప్రభుత్వం ప్రకటన చేయడంతో విజయవాడలోని స్టేట్ గెస్ట్ హౌస్ పక్కనున్న భవనంలోకి మార్చారు. ఆ భవనం పాలనకు సరిపోక పోవడంతో మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్స్ ప్రాంగణంలో రూ.40కోట్లతో భారీ భవనం నిర్మించారు. జాతీయ రహదారి పక్కనే ఉండటంతో అన్ని విధాలా అనుకూలంగా ఉంది. ఇటీవల 3రాజధానుల ప్రకటన వెలువడటంతో నాలుగోసారి కదిలిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాత అంటే.. భవనాలు వెతుక్కోవడం ఇబ్బందిగా ఉంటుందని, ముందే చూసుకుంటే బాగుంటుందని ఉన్నతాధికారులు భావించారు. వారి ఆదేశాలతో కిందిస్థాయి అధికారులు ఆపనిలో పడ్డారు. విశాఖలో మారికవలసలోని ఒక ఇంజనీరింగ్ కళాశాల భవనాన్ని తొలుత ఎంపిక చేశారు. అయితే సెక్యూరిటీకి అనుగుణంగా లేదని గుర్తించారు. అదేసమయంలో జూన్ వరకూ ఆ భవనం ఖాళీ కావడం లేదు. దరిమిలా చివరకు విశాఖ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ఎంపిక చేసినట్లు తెలిసింది. సిటీ మధ్యలో ఉన్న కమిషనరేట్‌లో డీజీపీ క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని ఆ తర్వాత శాశ్వత భవనం వైపు అడుగులు వేయాలని పోలీసు శాఖ చూస్తోంది. ప్రస్తుతం అక్కడున్న పోలీస్ కమిషనరేట్ మరో నెలలో నూతన భవనంలోకి మారుతుంది. వీలైనంత త్వరగా ఈ కమిషనరేట్‌కు మెరుగులు దిద్దాలని అనధికారిక ఆదేశాలు జారీ అయినట్లు సమాచారం.

యూపీ మోడల్‌లో...

మూడు రాజధానుల ప్రకటన వెలువడిన తర్వాత పోలీసుశాఖ శాంతి భద్రతల నిర్వహణతోపాటు పాలనాపరమైన మార్పుల దిశగా అడుగులు వేస్తోంది. గతంలో ఉన్న విధంగా రాయలసీమ, గుంటూరు, కోస్తా జోన్లు ఏర్పాటు చేయబోతోంది. రెండేళ్ల క్రితం వరకూ జోనల్ ఐజీలు ఉండేవారు. సీనియర్ ఐపీఎస్‌ల కొరతతో పాటు ఐజీల వ్యవస్థ అవసరం లేదన్న ఆలోచనతో అప్పటి ప్రభుత్వం రద్దు చేసింది. తాజాగా పోలీసు ఉన్నతాధికారులు వివిధ రాష్ట్రాల్లోని పనితీరుపై ఆరా తీశారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌లో నాలుగైదు జిల్లాలకు ఒక జోన్ ఏర్పాటు చేసి అక్కడ ఒక అడిషనల్ డీజీని నియమిస్తున్నారు. పూర్తి స్థాయి శాంతి భద్రతల నిర్వహణ ఆయన పరిధిలో ఉంటుంది. రాష్ట్రంలో కూడా పాత జోన్లను పునరుద్ధరించి ఉత్తరప్రదేశ్ తరహాలో జోనల్ ఏడీజీలకు అధికారాలు ఇచ్చే ఆలోచన ఉన్నతస్థాయిలో జరుగుతున్నట్లు సమాచారం. కర్నూలు కేంద్రంగా రాయలసీమ, మంగళగిరిలోని ప్రస్తుత డీజీపీ కార్యాలయంలో గుంటూరు రేంజ్, విశాఖపట్నంలో కోస్తా ఏడీజీ ఉండబోతున్నట్లు సమాచారం. పాలనాపరమైన రాజధాని విశాఖపట్నం గనుక డీజీపీ అక్కడే ఉంటారని, అసెంబ్లీ సమావేశాల సమయంలో మంగళగిరిలో ఉండొచ్చని పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

అద్దంకి కమిషనర్‌పై వేటు!

- 3 రాజధానులకు వ్యతిరేకంగా మాట్లాడినందుకే
- సెలవుపై వెళ్లాలని మౌఖిక ఆదేశాలు

అద్దంకి, ఫిబ్రవరి 1: మూడు రాజధానులకు వ్యతిరేకంగా మాట్లాడిన అద్దంకి నగరపంచాయతీ కమిషనర్ పాటిబండ్ల వీరాంజనేయులుపై వేటుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాలతో ఆయన సెలవుపై వెళ్లారు. నెలక్రితం అద్దంకిలో ఓ ఆశ్రమంలో జరిగిన ప్రైవేటు కార్యక్రమానికి వీరాంజనేయులు హాజరయ్యారు. ఆ సందర్భంగా గుండ్లకమ్మ నది పరిరక్షణ, మూడు రాజధానుల వలన కలిగే ఇబ్బందులపై ప్రజల్లో చైతన్యం రావాలన్న భావన వచ్చేలా ఆయన మాట్లాడారు. అప్పటికే కమిషనర్‌పై గుర్రుగా ఉన్న వైసీపీలోని ఓ వర్గం ఆ మాటల ఆడియోను సేకరించారు. అలాగే, సంక్రాంతి సంబరాలకు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో సీఎం జగన్ ఫొటో లేదని అభ్యంతరం పెట్టడంతో వెంటనే సీఎంతోపాటు స్థానిక నాయకుల ఫొటోలతో ఫ్లెక్సీని ఏర్పాటు చేయించారు. అయినా, ఈ విషయాలను స్థానిక నేతలు పైస్థాయికి తీసుకుపోయారు. నాయకుల వత్తిడి నేపథ్యంలో తక్షణమే సెలవుపై వెళ్లాలని ఉన్నతాధికారుల నుంచి మౌఖిక ఆదేశాలు రావటంతో వీరాంజనేయులు శనివారం నుంచి సెలవు పెట్టారు. గతంలో అద్దంకి మేజర్ పంచాయతీ ఈవోగా, నగర పంచాయతీగా మారిన తరువాత మేనేజర్‌గా పనిచేసిన అనుభవం ఉన్న వీరాంజనేయులు కమిషనర్‌గా వచ్చిన కొద్దికాలానికే పనుల్లో తనదైన ముద్ర ప్రదర్శించారు. అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతున్న తరుణంలో ఇలా జరగడం పట్టణవాసులను విస్మయానికి గురిచేస్తోంది. సోమవారం కొత్త కమిషనర్‌ను నియమించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

'సెలెక్ట్'కు పీడీఎఫ్, బీజేపీ సై!

- రేపటికల్లా మండలి కార్యదర్శికి పేర్లు

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): సీఆర్‌డీఏ రద్దు, పాలనా వికేంద్రీకరణ బిల్లులపై అధ్యయనం చేసే శాసనమండలి సెలెక్ట్ కమిటీకి పీడీఎఫ్, బీజేపీ తమ సభ్యులను ఖరారు చేయనున్నాయి. రెండు బిల్లులపై కమిటీలకు సోమవారం పేర్లు పంపాలని నిర్ణయించాయి. ఇప్పటికే ఐదుగురు చొప్పున సభ్యులను ప్రతిపాదిస్తూ కార్యదర్శికి టీడీపీ పేర్లు పంపింది. పీడీఎఫ్ కూడా కేఎస్ లక్ష్మణరావును వికేంద్రీకరణ బిల్లుకు, ఐ.వెంకటేశ్వరరావును సీఆర్‌డీఏ రద్దు బిల్లుకు సూచించనుంది. బీజేపీ కూడా తనకున్న ఇద్దరు సభ్యుల పేర్లను (సోము వీర్రాజు, మాధవ్) సూచించనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ రెండూ సోమవారం ఆయా పేర్లను అందజేయనున్నాయి. మండలి చైర్మన్ షరీఫ్ ఆ బిల్లుల్ని సెలెక్ట్ కమిటీకి పంపడాన్ని అధికారపక్షం జీర్ణించుకోలేకపోతోంది. ఏకంగా మండలినే రద్దుచేయాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించింది. తర్వాత.. చైర్మన్ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని.. పీడీఎఫ్, బీజేపీ కూడా సెలెక్ట్ కమిటీకి పంపడాన్ని వ్యతిరేకించాయని.. అధికార పక్షం ఈ ప్రక్రియకు దూరంగా ఉంటుందని.. సెలెక్ట్ కమిటీని ఏర్పాటు చేయొద్దని ఉపముఖ్యమంత్రి సుభాష్ చంద్రబోస్, మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మండలి కార్యదర్శికి లేఖలు రాశారు. ఇప్పుడు పీడీఎఫ్, బీజేపీ కూడా పేర్లను పంపుతుండడంతో వైసీపీ వాదన వీగిపోయినట్లయింది. నిబంధనల ప్రకారం సెలెక్ట్ కమిటీని ఏర్పాటుచేయక తప్పని పరిస్థితి నెలకొందని అసెంబ్లీ వర్గాలు చెబుతున్నాయి.

విశాఖలో వేల ఎకరాలు కొన్నారు

- విజయసాయిరెడ్డిపై చినరాజప్ప ఆరోపణ

అన్నవరం, ఫిబ్రవరి 1: వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి విశాఖలో మకాంవేసి వేలాది ఎకరాల భూములను కొనుగోలు చేశారు. ఆయన కుటుంబ సభ్యులతో సత్యదేవుడిని శనివారం దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. జగన్ చిన్నాన్న వివేకానందరెడ్డి హత్యకేసును సీబీఐకి అప్పగించాలని తాము మొదటి నుంచీ కోరుతున్నామన్నారు. ఇప్పుడు ఆయన కుమార్తె కోర్టును ఆశ్రయించిందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుల ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టాలని వైసీపీ ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జేసీ దివాకరరెడ్డికి కేటాయించిన లీజులు రద్దు చేయడమే దీనికి నిదర్శనమని రాజప్ప అన్నారు.

తుళ్లూరు దీక్షా శిబిరంలో జేసీ దివాకర్ రెడ్డి

ముద్దులు పెట్టి ముంచాడు!

- మా వాడి మూలాన రాష్ట్రం నాశనం
- మూర్ఖుడని రాజశేఖరరెడ్డే నాతో అన్నారు
- తండ్రి చనిపోతే కన్నీళ్లు కూడా రాలేదు
- మార్చి 20 లోపు జగన్ జైలుకెళ్తాడు
- నాకు ఓ స్వామీజీ చెప్పాడు..
- తుళ్లూరు శిబిరంలో జేసీ వెల్లడి

గుంటూరు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): 'మా వాడు మూర్ఖుడు.. ఎవరి మాటా వినడు.. వాడి మూలాన రాష్ట్రమంతా నాశనమవుతోంది' అని సీఎం జగన్‌ను ఉద్దేశించి టీడీపీ సీనియర్ నేత జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తాడికొండ అడ్డరోడ్డు, తుళ్లూరు, వెలగపూడి దీక్షాశిబిరాలను సందర్శించి ప్రసంగించారు. జగన్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పాదయాత్ర సమయంలో మహిళలకు ముద్దులుపెట్టి, తలలపై చేతులు పెట్టి.. అధికారంలోకి రాగానే ముంచేశాడని దుయ్యబట్టారు. జగన్ మూర్ఖుడని, అందుకే బెంగళూరుకు పంపానని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనతోనే చెప్పారని అన్నారు. 'జగన్‌కు అహంకారం, పొగరు, మొండితనం. మహిళలను ఏడిపిస్తున్న దొంగ నా కొ.. తండ్రి చనిపోతే కళ్లవెంట కన్నీళ్లు రాలేదు. ముఖ్యమంత్రి అవడానికి ఎమ్మెల్యేల వద్ద సంతకాలు సేకరించాడు. అంత కర్కోటకుడు..! జగన్‌ను చిన్నప్పటి నుంచీ చూశా. తనని ఎత్తుకున్నాను. కనుకనే మావాడని సంబోధిస్తున్నాను' అని తెలిపారు. జగన్‌కు కుల గజ్జి పట్టుకుందని, అందులో భాగంగానే అమరావతివాసులపై కక్ష సాధిస్తున్నారని విమర్శించారు. అమ్మ చెప్పినా, చెల్లి చెప్పినా వినడం లేదని.. ఆయన కలలోకి తాత రాజారెడ్డి వచ్చి చెప్పాలని ప్రభువును ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి మార్చి 20 తేదీ లోపు జగన్ జైలుకు వెళ్తాడని ఓ స్వామిజీ తనతో చెప్పారని జేసీ తెలిపారు.

అభివృద్ధి వికేంద్రీకరణ అంటే..

'తొండలు కూడా గుడ్లు పెట్టని ప్రాంతంలోకి కియా మోటార్స్ రావడంతో ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎకరా రూ.40-50 లక్షలకు అమ్మింది. చంద్రబాబు తిరిగి అధికారంలోకి వచ్చి ఉంటే రూ.కోటికి చేరేది. అదీ అభివృద్ధి వికేంద్రీకరణ అంటే..! హైకోర్టు రాయలసీమకొస్తే ఒరిగేది ఏముంది...? ఓ యాభైమంది లాయర్లు వస్తారు.. అంతేగా! అమరావతిని కాదని తరలిస్తే ప్రత్యేక రాయలసీమ ఉద్యమం తప్పదు. తాత్కాలికమని ఆనాడు చంద్రబాబు తప్పు చేశారు. ఆయన కట్టించిన సచివాలయంలో ఉండి నేడు జగన్ పరిపాలన చేయడం లేదా..? అది మరో వందేళ్లు అయినా చెక్కు చెదరదు. 40 ఏళ్లుగా అసెంబ్లీకి వెళ్తున్నా.. ఇప్పుడున్న అసెంబ్లీ లాంటి అసెంబ్లీ ఎక్కడా లేదు. చంద్రబాబు ముందుచూపుతో ప్రపంచస్థాయి నిర్మాణాలు చేయాలనుకున్నాడు. ఆర్థికంగా దెబ్బతియ్యాలన్నది జగన్ వ్యూహం. మీలాగే నన్నూ వేధిస్తున్నారు' అని జేసీ తెలిపారు. రాజధానిలో టీడీపీకి చెందిన కొంతమంది భూములు కొన్నమాట వాస్తవమేనని.. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక విజయసాయిరెడ్డిని విశాఖకు పంపించి భూములు కొనుగోళ్లు చేయించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాయలసీమలో ఇటీవల ఓ సమావేశం జరిగిందని.. అక్కడున్న వారు గ్రేటర్ రాయలసీమ కావాలని కోరగా తాను మాత్రం అమరావతిలోనే రాజధాని కొనసాగాలని తేల్చిచెప్పానని తెలిపారు. అమరావతిలోనే రాజధాని కొనసాగితే అది మహిళల కృషి ఫలితమే అవుతుందని అన్నారు.

వర్సిటీలో రాజధాని నినాదాలు.. నలుగురు విద్యార్థులపై సస్పెన్షన్ వేటు

- వర్సిటీ హాస్టల్ నుంచీ పంపివేసిన వైనం
- సెలవు రోజు హడావుడిగా ఉత్తర్వులు జారీ
- నాగార్జున ఇన్‌చార్జి వీసీ తీరుపై విస్మయం

గుంటూరు, ఫిబ్రవరి 1 : నిన్న ప్రత్యేక తెలంగాణ, సమైక్యాంధ్ర ఉద్యమాలు, ఇప్పుడు సీఏఏ వ్యతిరేక జాతీయ ఉద్యమాలకు యూనివర్సిటీలే ప్రధాన కేంద్రాలు. సామాజిక, రాజకీయ విషయాలపై విద్యార్థులు స్పందించడం యూనివర్సిటీ వాతావరణంలో భాగమే. కానీ, అమరావతి విషయంలో గళమెత్తారని నాగార్జున యూనివర్సిటీ ఇన్‌చార్జీ వీసీ విద్యార్థులపై ఉక్కుపాదం మోపారు. రాజధాని ఉద్యమంలో పాల్గొన్నారంటూ జర్నలిజం, ఎంఏ ఇంగ్లిష్ చదువుతున్న నలుగురు విద్యార్థులపై ఏకపక్షంగా వేటువేశారు. వారిని సస్పెండ్ చేయడమే కాకుండా, ఉన్నపళంగా హాస్టల్ నుంచీ ఖాళీ చేయించారు. విద్యార్థి జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం విద్యార్థులు ఉద్యమించారు. యూనివర్సిటీ మెయిన్ గేటు వద్దకు పెద్దఎత్తున చేరుకొన్నారు. రాజధానిని అమరావతిలోనే ఉంచాలంటూ నినాదాలు చేశారు. దీనిపై ఇన్‌చార్జి వీసీ ఆగ్రహించారు. ఉద్యమానికి కారణం అంటూ ఆశీర్వాదం, నవీన్, రాజు, ఏడుకొండలు అనే నలుగురు విద్యార్థులను గుర్తించారు. శనివారం వర్సిటీకి సెలవు అయినప్పటికీ రాత్రి ఎనిమిది గంటలకు హడావిడిగా వారిని వర్సిటీ, హాస్టల్ నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ వెంటనే హాస్టల్ చీఫ్ వార్డెన్ బీ రామచంద్రరావు...హాస్టల్ ఖాళీ చేయాలంటూ వారికి నోటీసు ఇచ్చారు. "ఏపీజేఏసీ ఉద్యమంలో పాల్గొనడం నిషేదం. దీనిపై క్రమశిక్షణ సంఘాన్ని ఏర్పాటు చేశాం. సంఘం విచారించి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు హాస్టల్ నుంచి వెళ్లిపోవాలి" అని ఆ నోటీసులో ఆదేశించారు.

చీకటి మాటున 'తరలింపు'!

(మొదటి పేజీ తరువాయి)

పేరిట బిల్లు తెచ్చిన ప్రభుత్వం.. అదింకా అసెంబ్లీ గడప దాటకముందే తన కార్యాలయాలను అమరావతి గడప దాటించే దొడ్డిదారి ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర విజిలెన్స్ కమిషన్, కమిషనరేట్ ఆఫ్ ఎంక్వైరీస్ విభాగాలను కర్నూలుకు తరలిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని శుక్రవారం అర్ధరాత్రి దాటాక ఆదేశాలు జారీ చేశారు. సాధారణంగా ఒక ఆఫీసును తరలించాలంటే ముందుగానే భవన వసతి చూసుకుంటారు. జగన్ ప్రభుత్వం మాత్రం యథాప్రకారం అందుకు 'రివర్స్' నిర్ణయం తీసుకుంది. ముందు ఆఫీసును తరలిస్తున్నట్లు ప్రకటించి ఆ తర్వాత అక్కడ వసతి చూడాలని కలెక్టర్‌ను, రోడ్లు భవనాల శాఖను ఆదేశించడం విశేషం. కర్నూలులో జ్యుడీషియల్ రాజధాని అంటున్న ప్రభుత్వం.. అక్కడ హైకోర్టు ప్రధాన బెంచ్‌తో పాటు మానవహక్కుల కమిషన్, వినియోగదారుల కమిషన్, విజిలెన్స్ కమిషన్, ఇతర విచారణల కమిషన్‌ల కార్యాలయాలను ఏర్పాటు చేయాలని సంకల్పించింది. రాజధాని తరలింపు వ్యవహారంలో హైకోర్టులో కేసులు నడుస్తున్నాయి. న్యూనే ఉన్నాయి. హడావుడిగా ఆఫీసులు తరలిస్తే అందుకు అధికారులు తగిన మూల్యమే చెల్లించుకోవలసి ఉంటుందని.. ఆ ఖర్చును ఆ అధికారుల సొంత ఖాతా నుంచి వసూలు చేస్తామని హైకోర్టు మౌఖికంగా హెచ్చరించింది. హెచ్చరిక తీవ్రంగా ఉన్నటికీ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అంత కంటే ఒత్తిడి ఉండడంతో సీఎస్ నీలం సాహ్ని.. కోర్టు కంటే సీఎంవో ఆదేశాలే తనకు ముఖ్యమన్నట్లుగా అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. మూడు రాజధానుల్లో భాగంగా విశాఖలో వివిధ కార్యాలయాల కోసం భవనాల అన్వేషణ కొనసాగుతున్న విషయం తెలిసిందే. కానీ ఉరుములేని పిడుగులా విజిలెన్స్ కమిషన్‌ను, విచారణల కమిషన్‌ను కర్నూలుకు మార్చాలని ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

మీడియా, జనానికి జడిసే!

పగటి పూట ఇస్తే మీడియాలో, ఉద్యోగుల్లో, ప్రజల్లో నిరసన వ్యక్తమవుతుందన్న భయంతోనే ప్రభుత్వం అర్ధరాత్రి సమయంలో జీవో జారీ చేసిందని అధికార వర్గాలే చెబుతున్నాయి. పైగా శనివారం పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడుతున్నందున మీడియా అంతా ఆ హడావుడిలో ఉంటుందని.. ఈ ఉత్తర్వు జోలికి పెద్దగా రారనే ధీమాతోనే శుక్రవారం అర్ధరాత్రి ఈ క్షుద్ర ప్రయోగాన్ని ఎంచుకుందన్న వాదన ఉద్యోగ వర్గాల నుంచి వినిపిస్తుంది.

మరో మూడు శాఖలపై వేటు..

త్వరలోనే మరో మూడు ప్రధాన శాఖల తరలింపు ప్రక్రియ మొదలు కాబోతుంది. ప్రభుత్వానికి వెన్నెముకలాంటి సాధారణ పరిపాలనా శాఖ, ఆర్థిక, ప్రణాళిక శాఖలు విశాఖకు తరలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఒకవైపు రాష్ట్ర బడ్జెట్ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ.. తరలింపు ఉత్తర్వులు మాత్రం ముందే ఇచ్చేసి ఉద్యోగులను సంసిద్ధం చేసే చర్యలను ప్రభుత్వం చేపడుతోంది. ప్రభుత్వ కార్యాలయాల తరలింపు ప్రక్రియపై ఉ

జీఎస్‌టీతో రూ.లక్ష కోట్ల లాభం

జీఎస్‌టీ అమలులో కొన్ని ఇబ్బందులు ఉన్నా వినియోగదారులకు మేలే జరిగిందని ఆర్థిక మంత్రి సీతారామన్ తెలిపారు. ఈ పరోక్ష పన్ను విధానం అమలుతో వినియోగదారులకు రూ.లక్ష కోట్ల వరకు ప్రయోజనం చేకూరిందన్నారు. తనిఖీల బెడద తగ్గడంతో రవాణా ఖర్చులూ 20 శాతం వరకు తగ్గాయన్నారు. జీఎస్‌టీ అమలుకు ముందుతో పోలిస్తే ప్రస్తుతం ప్రతి ఇంటి ఖర్చులు సగటున నాలుగు శాతం తగ్గినట్టు చెప్పారు. అయితే జీఎస్‌టీ రిటర్న్‌ల ఫైలింగ్‌లో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి సరళీకరించిన కొత్త రిటర్న్‌లను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు.

కంపెనీల చట్ట సవరణ

న్యూఢిల్లీ: సివిల్ నేరాలుగా పరిగణించే కొన్ని రకాల నేరాలను తొలగించి చట్టాన్ని మరింత సులభతరం చేసే లక్ష్యంతో కంపెనీల చట్టానికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొన్ని సవరణలు ప్రతిపాదించారు. పన్ను చెల్లింపుదారులకు వేధింపులు లేకుండా చూడాలన్న లక్ష్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె చెప్పారు. కార్పొరేట్ వ్యవహారాల శాఖ కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ సారథ్యంలోని ఉన్నతాధికార కమిటీ సిఫారసుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. కంపెనీల చట్టంలో పొందుపరిచిన 66 నేరాల్లో 23 కాంపౌండింగ్ నేరాలుగా (కొంత జరిమానా చెల్లించి బయటపడే స్వభావం గలవి) పరిగణనలోకి వస్తాయని, వాటిని పునర్వర్గీకరించాల్సివస్తుందని ఆ కమిటీ సూచించింది. ఆ నేరాలను విచారించేందుకు ప్రభుత్వం ఇన్‌హౌస్ విచారణా యంత్రాంగాన్ని నియమించాల్సి ఉంటుంది.

ముంచేసింది..

ఇన్వెస్టర్లకు నచ్చని బడ్జెట్

988 పాయింట్లు క్షీణించిన సెన్సెక్స్

రూ.3.46 లక్షల కోట్ల సంపద మాయం

బడ్జెట్‌పై ఇన్వెస్టర్లు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరాల జల్లు కురిపిస్తారని భావించారు. ఎప్పుడెప్పుడు తమకు అనుకూలంగా ప్రకటన వస్తుందా అని ఎదురుచూశారు. కానీ వారి ఆశలు ఆవిరయ్యాయి. తమకు అనుకూలంగా ప్రకటనలేవీ రాకపోవడంతో తీవ్ర నిరాశ చెందారు. దీనికి నిదర్శనమే స్టాక్ మార్కెట్ సూచీల క్షీణత. శనివారంనాడు ప్రత్యేకంగా నిర్వహించిన ట్రేడింగ్‌లో బీఎస్‌ఈ సూచీ సెన్సెక్స్ ఏకంగా 987.96 పాయింట్ల నష్టంతో 40,000 పాయింట్ల దిగువకు జారి 39,735.53 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్‌ఈ నిఫ్టీ 300.25 పాయింట్లు క్షీణించి 11,661.85 పాయింట్లకు చేరింది.

ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవానికి వీలుగా ఆశించిన స్థాయిలో ప్రకటనలు లేని నేపథ్యంలో ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు దిగారు. శనివారంనాడు సెన్సెక్స్ నష్టాలతోనే ప్రారంభమైంది. బడ్జెట్ ప్రసంగం కొనసాగుతున్నంత సేపు అప్రమత్త ధోరణితో ట్రేడయింది. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతి నుంచి నష్టాలు ఎక్కువయ్యాయి. ఒక దశలో డే గరిష్ఠస్థాయి నుంచి చూస్తే సెన్సెక్స్ 1,275 పాయింట్ల నష్టాన్ని మూటగట్టుకుంది.

దశాబ్దకాలంలో సెన్సెక్స్ ఒక్కరోజులో ఈ స్థాయిలో క్షీణించలేదు. 2008 అక్టోబరు 24న సెన్సెక్స్ 1,070.63 పాయింట్లు క్షీణించింది. మొత్తంగా చూస్తే సెన్సెక్స్ చరిత్రలో నాలుగో అతిపెద్ద పతనం నమోదైంది. సెన్సెక్స్ క్షీణత నేపథ్యంలో ఇన్వెస్టర్ల సంపద ఒక్క రోజులోనే రూ.3,46,256.76 కోట్లు తుడిచిపెట్టుకుపోయింది. దీంతో బీఎస్‌ఈలో నమోదైన కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.1,53,04,724.97 కోట్లకు చేరుకుంది. గత ఏడాది జూలైలో ప్రవేశపెట్టిన బడ్జెట్ నాటి నుంచి ఈ బడ్జెట్ వరకు చూస్తే సెన్సెక్స్ 222.14 పాయింట్లు పెరగ్గా, నిఫ్టీ 149.30 పాయింట్లు క్షీణించింది.

- సెన్సెక్స్ సూచీలోని 30 షేర్లలో 24 షేర్లు నష్టాలతోనే ముగిశాయి.
- సెన్సెక్స్ షేర్లలో ఐటీసీ అత్యధికంగా 6.97 శాతం నష్టపోయింది. సిగరెట్లపై ఎక్సైజ్ సుంకాన్ని పెంచడం ఈ షేరు పతనానికి కారణమైంది. ఎల్ అండ్ టీ. హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ, ఓఎన్‌జీసీ, ఐసీఐసీఐ బ్యాంకు, ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లలో గరిష్ఠంగా 5.98 శాతం నష్టం నమోదైంది.
- టీసీఎస్ షేరు 4.13 శాతం పెరిగింది. హెచ్‌యూఎల్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్ షేర్లు కూడా లాభాలతో ముగిశాయి.

బడ్జెట్ రోజు సెన్సెక్స్ ముగింపు

2019 జూలై5	2020 ఫిబ్రవరి1
39,513.39	39,735.53
- 394.67	- 987.96

సెన్సెక్స్

శుక్రవారం ముగింపు	: 40,723.49
శనివారం ప్రారంభం	: 40,753.18
గరిష్ఠం	: 40,905.78
కనిష్ఠం	: 39,631.24
ముగింపు	: 39,735.53

"ఆదాయ పన్ను స్లాబుల్లో మార్పుల మూలంగా పన్ను ఆదాయ పెట్టుబడి పథకాల్లోకి పెట్టుబడుల రాక తగ్గిపోతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ టాక్స్‌ను ఇన్వెస్టర్లకు బదిలీ చేయాలన్న ప్రతిపాదన ప్రతికూల సెంటిమెంట్‌కు దారితీసింది.' - విశ్లేషకులు

"లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ) టాక్స్‌కు సంబంధించి ఎలాంటి ఉపశమనం లభించకపోవడంతో ఇన్వెస్టర్లు నిరాశకు గురయ్యారు. రంగాలవారీగా కూడా పెద్ద ఉద్దీపనలు లేకపోవడం కూడా ఆసంతృప్తి కలిగించింది. ఇంతకు ముందు కార్పొరేట్ పన్నును తగ్గించారు. దానికి కొనసాగింపుగా డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ టాక్స్‌ను తొలగించారు. ఇది స్థానిక, అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు సానుకూల సంకేతాలను పంపుతుంది"

- ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఎండీ కృష్ణ కుమార్ కర్వా

"వృద్ధికి ఊతమిచ్చే భారీ చర్యలు లేకపోవడం ఈక్విటీ మార్కెట్‌కు ప్రతికూలంగా మారింది. డివిడెండ్ పన్ను నిబంధనల్లో మార్పులు కూడా దేశీయ ఈక్విటీ ఇన్వెస్టర్లకు ప్రతికూలమే. మొత్తంగా చూస్తే ఈక్విటీ మార్కెట్‌కు ఈ బడ్జెట్ నెగిటివ్‌గా ఉంది".

- సుజనా హజ్రా, చీఫ్ ఎకనామిస్ట్, ఆనంద్ రాఠీ

"డీడీటీ తొలగింపు మంచి నిర్ణయం. అయితే డివిడెండ్‌ను పొందే వారు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. 20 శాతం పన్ను స్లాబు ఎగువన ఉన్న వారు తమ డివిడెండ్ ఆదాయంపై ఎక్కువ పన్ను చెల్లించాల్సి వస్తుంది".

- క్లియర్ టాక్స్ సీఈఓ అర్చిత్ గుప్తా

తాయిలాల ఊసేది : ఇండియా ఇంక్

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఇండియా ఇంక్ ఆచితూచి స్పందించింది. ప్రగతిశీల బడ్జెట్ అని కొంతమంది పారిశ్రామికవేత్తలు వ్యాఖ్యానించగా మరికొంత మంది తాయిలాల మాటే ఎత్తలేదని పెదవి విరిచారు.

ప్రపంచవ్యాప్తంగా కార్చిచ్చులు, కరోనా వైరస్‌ల వంటి సమస్యలు చెలరేగిపోతున్న తరుణంలో ఆర్థిక మంత్రి ముఖ్యమైన సమస్యల్ని ఎదుర్కొనేందుకు దీర్ఘకాలిక వ్యూహాన్ని రచించారు. దేశమంతా 'కరోనా' అంటూ విజ్ఞప్తి చేస్తున్నా ఏదైనా చేసేందుకు ఆమెకు తగిన అవకాశం బడ్జెట్‌లో లభించలేదు.

- హర్ష్ గోయెంకా, చైర్మన్ ఆర్‌పీజీ ఎంటర్‌ప్రైజెస్

కంపెనీల చట్టాన్ని సవరిస్తూ.. కఠిన నిబంధనల్ని సరళీకరించి భారత సంస్థలకు పన్నుల ఇబ్బందుల్ని తొలగించే విధంగా బడ్జెట్ భరోసానిస్తోంది.

- కిరణ్ మజుందార్ షా, సీఎండీ, బయోకాన్

ఎగుమతులకు ప్రపంచవ్యాప్తంగా విలువ పెరిగే విధంగా, ఉత్పత్తి రంగానికి స్వరైన చోదకంగా ఎలక్ట్రానిక్స్‌లో పెట్టుబడులు, నాణ్యతపై దృష్టి, ఎగుమతులకు సౌకర్యాలు కావాలి. నిర్ణయాల్ని వెంటనే అమలు చేయడమే ఇక్కడ కీలకం.

- పవన్ గోయెంకా, ఎండీ, ఎం అండ్ ఎం

ఆర్థిక మంత్రి ప్రగతిశీల బడ్జెట్‌నే ప్రవేశపెట్టారు. అయితే.. రియల్టీ రంగానికి ఏవిధమైన ప్రత్యేక కేటాయింపులు లేవు. పన్ను ప్రయోజనాలను పొడిగించడం స్వాగతించదగిందే. కానీ రియల్టీ రంగం అద్దె ఇళ్ల రంగానికి సంబంధించిన విధానాలు, గృహనిర్మాణాలకు సంబంధించిన రుణాల్లో రూ.45 లక్షల పరిమితి తొలగింపు కోసం రియల్టీ రంగం ఎదురుచూసింది. ఆ ఎదురుచూపులు ఫలించలేదు.

- జాక్సీ షా, జాతీయ చైర్మన్, క్రెడాయ్

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

1వ తేదీకి..		విజయవాడ	350
హైదరాబాద్	355	విశాఖపట్నం	375
2వ తేదీకి..		వరంగల్	358
చిత్తూరు	393	డజను గుడ్లు రూ. 60	
గోదావరి	350		

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	82	విజయవాడ	87
వరంగల్	82	గుంటూరు	87
మహబూబ్‌నగర్	82	ఒంగోలు	89
కరీంనగర్	82	చిత్తూరు	87
కర్నూలు	82	నెల్లూరు	87
విశాఖపట్నం	75	అనంతపురం	82
గోదావరి	81		

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	40,810	41,100	42,020	40,900	41,180
క్రితం ముగింపు	40,820	40,700	42,020	---	40,770
22 క్యారెట్లు	38,840	38,000	38,650	37,900	39,220
క్రితం ముగింపు	38,850	37,700	38,650	---	38,830
వెండి (కిలో)	46,900	48,400	48,300	47,800	50,900
క్రితం ముగింపు	46,500	48,000	48,300	---	50,300

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

వధువు కావలెను

★ రెండవ పెళ్ళి / 51 / B.Com /Govt. Job / VRS / పెన్షనర్ /డూప్లెక్స్ ఇల్లు / B / 10 L / మంచి మనసున్న వరునికి / Job చేస్తున్న విడో / VRS / సన్నగా ఫేర్ వధువు కావలెను. డైరెక్ట్ వాట్సాఫ్: 8186976920
AJH-856

★ రెడ్డి / విడోయర్ /50 /Fair /Nellore /50 ఎ॥ చేపల చెరువులు, తోటలు /Own Business / Well Settled ఏకైక వరునికి సాంప్రదాయ వధువు కావలెను. ఫోన్: 9912038880
AJH-856

★ డైరెక్ట్: బ్రాహ్మణ, 47, 5'5" కుల ప్రసక్తిలేదు. వధువు కావలెను. HYD, విజయవాడ, గుంటూరు లోవారు సంప్ర॥ 8008789331. (నో బ్రోకర్స్)
AJG-580172

★ CNB, RICH, వెల్‌సెటిల్ 30Y సినీహీరోకి మరియు 41y. Rich బిజినెస్‌మెన్‌కి Rich వధువులు కావలెను. డైవర్సీ/ విడో/ లేట్/ NRI డైరెక్ట్ కాల్ : 9393930419. (నో బ్రోకర్స్)
AJG-2495

★ ఆర్యవైశ్య అబ్బాయికి OC లేదా BC కులానికి చెందిన అమ్మాయి కావలెను. వయస్సు : 29, ఎత్తు : 5.6, నో బ్రోకర్స్, డైరెక్ట్ సంప్ర : 98494 81352
AJK-592261

★ కులపట్టింపు లేదు : B.C 48 సం.లు, నెలకు రూ. 34,000/-, ఎలాంటి బాదర బంధీలేని బాగుగా చూసుకునే పెన్షన్‌దారునికి విడో/డైవర్స్ గాని, జీవితాంతం తోడు కొరకు వధువు కావలెను. డైరెక్ట్ : 72076 55142.
AJT- 7356

★ చౌదరి, 50 సం॥లు, ఎరుపు, 5'10", అందమైన మంచి ఆస్తికల ఆఫీసర్‌కు OCలో ఆదర్శభావాలు కలవారు, సహజీవనానికి సంప్రదించగలరు. సెల్: 91004 37020
AJB-584143

★ కమ్మ, 40, 5.8, MBA, సొంత బిజినెస్ 20 కోట్లు ఆస్థిగల వెల్ సెటిల్డ్ వరుడుకు పెళ్ళి లేదా తోడుకై కుల ప్రసక్తిలేని తగిన వధువు కావలెను. Whatsapp No: 91778 72645
AJB-584233

గమనిక

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వరుడు కావలెను

★ కాపు / విడో / 52 / 5'4" / Fair / ఆంధ్రా / Own House / ల్యాండ్స్ / Well Settled / అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9394288881
AJH-856

★ కుల పట్టింపు లేదు / విడో/ 40 / Ananthapur /MBA /Accountant / 40,000/- P.M. /Own House /వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9010411547
AJH-856

★ కాపు / విడో / 45 / 5'5" / Electrical Dept. / 1 L P.M. / Own Apartments కలిగిన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. ఫోన్: 9885347752
AJH-856

★ కమ్మ / విడో / 50 / 5'4" / విజయవాడ / రియల్ ఎస్టేట్ / Own సైట్స్, Own ల్యాండ్స్ / Own House, Rents / ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9948070006
AJH-856

★ కాపు / విడో / 55 / 5'4" / Fair / తెనాలి / Own House, Rents / Own Business / (1) పాప USAలో సెటిల్డ్ / అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9581187172
AJH-856

★ కుల పట్టింపులేదు / విడో / 52 / 5'4" / ఆంధ్రా / లెక్చరర్ / Own House, Rents / Well Settled / పిల్లలు లేని ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. (ఇల్లరికం OK) ఫోన్: 9912916046
AJH-856

★ FC /విడో/61Y / 5'4" / V.Fair / Govt. రిటైర్డ్ పెన్షనర్ / సొంత ఇల్లు & రెంట్స్ గల సాంప్రదాయ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. ఫోన్: 8499909096
AJH-856

★ కమ్మ /Unmarried/28Y / 5'4" / సొంత ఫిట్‌నెస్ సెంటర్ / 15 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపు లేని వరుడు కావలెను.ఫోన్: 9963825259
AJH-856

★ రెడ్డి/57Y /విడో/ 5'5" / V.Fair / Govt.Job / సొంత ఇల్లు / అద్దెలు & పొలాలు / 1L P/M Incom గల పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7095001526
AJH-856

★ బ్రాహ్మిన్స్ /48Y / 5'4" / BA, BEd., / Own స్కూల్ బిజినెస్‌లు / డూప్లెక్స్ House వెల్ సెటిల్డ్ / అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. ఇల్లరికం OK. ఫోన్: 9505425297
AJH-261

★ చౌదరి /48Y / 5'5" / P.G. / విడో / Govt. Job / Own House / Own బిజినెస్ / పండ్ల తోటలు, పొలాలు, కమర్షియల్ కాంప్లెక్స్ & వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9542945967
AJH-261

★ వీడో / రెడ్డి /50Y / 5'4" / MBA / బ్యాంక్ ఎంప్లాయి / VRS / 45 T పెన్షన్ / Own అగ్రికల్చర్ ల్యాండ్స్, జెనీవీ బంధ్లు Own House బిజినెస్ ఉన్న అందమైన ఏకైక వధువుకు ఇల్లరికం వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. ఫోన్: 8367546369
AJH-261

★ పద్మశాలి /48Y / 5'4" / PG / Govt. Job / Own House / Own క్లాత్ షోరూం / ఎక్స్‌పోర్ట్ బిజినెస్ గల వధువుకు FC/BC వరుడు కావలెను. ఇల్లరికం OK. ఫోన్: 9505800459
AJH-261

★ చౌదరి /విడో/40Y / 5'3" / Full Fair / ఓన్‌రైస్ మిల్ కంపెనీ / 4 lak PM / 20 Cr. ప్రాపర్టీ గల అందమైన వధువుకి 1,2వ వరుడు కావలెను. వాట్సాప్: 9133676905
AJH-856

★ రాజులు / విడో / 32Y / 5'4" / Full Fair / ఓన్‌బిజినెస్ / 2 lak PM / 15 Cr. ప్రాపర్టీ గల అందమైన వధువుకి 1,2వ వరుడు కావలెను. వాట్సాప్: 9603004230
AJH-856

★ చౌదరి / విడో / 45Y / 5'3" / Full Fair / 4 lak PM / 24 Cr. ప్రాపర్టీ గల అందమైన వధువుకి 1,2వ వరుడు కావలెను. వాట్సాప్: 9133686472
AJH-856

★ చౌదరి / విడో / 38Y / 5'4" / Full Fair /2 lak PM / 20 Cr. ప్రాపర్టీ గల అందమైన వధువుకి 1,2వ వరుడు కావలెను. వాట్సాప్: 9705795393
AJH-856

★ కుల ఆస్తి పట్టింపు లేదు / రాజులు మొదటి పెళ్ళి/ 28Y / 5'5" / Full Fair /డిగ్రీ / 12 ఎకరాల జీడితోట / 24 Cr. ప్రాపర్టీ గల అందమైన వధువుకి వరుడు కావలెను. వాట్సాప్: 8186084698
AJH-856

★ చౌదరి / కుల ఆస్తి పట్టింపు లేదు/ 20Y / 5'5" / MBA / లేట్ మ్యారేజ్ /Full Fair / 26 Cr. ప్రాపర్టీ గల అందమైన వధువుకు 1, 2వ వరుడు కావలెను. వాట్సాప్: 9133202729
AJH-856

★ చౌదరి / కుల ఆస్తి పట్టింపు లేదు/డైవర్సీ/ 32Y / 5'6" / M.COM / Fair /24 Cr. ప్రాపర్టీ గల అందమైన వధువుకు 1, 2వ వరుడు కావలెను. వాట్సాప్: 9133832017
AJH-856

★ కుల ఆస్తి పట్టింపు లేదు / రాజులు / విడో / 36Y / 5'4" / V.Fair/MBBS ఓన్ హాస్పిటల్ / అపార్ట్‌మెంట్ / రెంట్స్ / పిల్లలు లేదు / అందమైన వధువుకు 1, 2వ వరుడు కావలెను. వాట్సాప్: 7036188696
AJH-856

★ రెడ్డి / డెవర్సీ / 48Y / 5'3" / ప్రాపర్ ఆంధ్ర/ Hyd. లో సొంత పంక్షన్ హాల్ / సూపర్ మార్కెట్ / మంచి ఆస్తిగల వధువుకి కుల ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. (అర్జెంట్)(నోబ్రోకర్స్) : 9581776711 / 9581151051
AJH-856

★ రెడ్డి / 44Y / లేట్ మ్యారేజ్ / 5'3" / Fair / PG/ జ్యూయలరీ బిజినెస్ / పెట్రోలు బంక్స్ / గల కుల ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. (నోబ్రోకర్స్) : 7730915235 / 7287045913
AJH-856

★ యాదవ / 50Y / RTC వాలెంటరీ రిటైర్మెంట్ పెన్షన్ / 50,000 PM /కుల పట్టింపు లేదు. సొంత ఇల్లు 5 కోట్ల ప్రాపర్టీగల వధువుకి వరుడు కావలెను. ఫోన్:7893810588
AJH-856

★ Yadava / 54Y /విడో/ సొంత రిసార్ట్స్ / 3 ఎ. పొలం, సొంత ఇల్లు / రెంట్స్ / 25000, చదువు, కుల, ఆస్తి పట్టింపు లేని వరుడు కావలెను. ఫోన్:9542945493
AJH-856

★ కుల పట్టింపు లేదు / 55Y / ఉద్యోగం / సొంత ఇల్లు / V.Fair /5'3" / మధ్య తరగతి వధువుకి వరుడు కావలెను. ఫోన్: 7075214835
AJH-856

★ BC /విడో/ 44Y / కులప్రసక్తి లేదు /MBA / ఫ్యాషన్ డిజైనర్ / Open Plots గల వధువుకి FC/BC వరుడు కావలెను. ఫోన్: 7095329671
AJH-856

★ యాదవ /విడో/ 53Y /డిగ్రీ/ గవర్నమెంట్ జాబ్ / సొంత ఇల్లు /నిమ్మ తోటలు / 1L P/M / ఆదాయంగల వధువుకి మధ్య తరగతి వరుడు కావలెను. ఫోన్: 7993862009
AJH-856

★ రెడ్డి /విడో/ 49Y / Fair / 10th Class / 5 ఎకరముల పొలం / సొంత ఇల్లు / పాప మ్యారీడ్ / మృధుస్వభావికి మధ్యతరగతి వరుడు కావలెను. ఫోన్: 9951702156
AJH-856

★ లేట్ మ్యారేజ్, రెండవ పెళ్ళి అనంతపురం,నెల్లూరు, విజయవాడ,ఒంగోలు,నర్సీంగ్, కరీంనగర్, కడపలో ఉన్న వధువులకు ఇల్లరికం వరులు కావలెను. (Age 35-52) Cont: 9966392646
AJA-580838

★ కాపు, విడో, 32 yrs. కోట్ల స్థిరాస్తి కలిగి పిల్లలు లేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. (ఆస్తి, కుల, వయసు పట్టింపు లేదు) Whatsapp : 9849714645
AJV_2480

★ కమ్మ, విడో, 29 yrs. కోట్ల స్థిరాస్తి కలిగి పేరెంట్స్ లేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. (ఆస్తి, కుల పట్టింపు లేదు) Whatsapp : 7207214721
AJV_2480

★ కాపు, 26 సం॥, 5.4, తెలుపు, MBA అందమైన ఆస్తికల వధువుకు OBC లో సెటిల్డ్ వరుడు కావలెను. కమ్మ, కాపు, హైప్రొఫైల్స్ సంబంధాలకై సంప్రదించండి (లేట్ మ్యారేజెస్ వారు కూడా) సెల్: 97043 78800
AJB-584142

కళ్యాణ వేదిక

★ 1st March 2020 బ్రాహ్మణ వధూ వరుల వివాహ పరిచయ వేదిక జ్యోతి గార్డెన్స్, ECIL, Hyd.లో జరుగును. Time : 1 PM TO 6 PM / Cell : 9704656103/9533608887
AJH-856

★ ముదిరాజ్ మహా కళ్యాణ వేదిక: ముదిరాజ్ కులస్తులకు మాత్రమే పెళ్ళి సంబంధాలు చూడబడును. ఎం.పవన్‌కుమార్ ముదిరాజ్. ఫోన్: 7093222727 Org. by ముదిరాజ్ సేవా సమితి
AJH-856

★ Face to Face Programme On Friday / for Hindus / All Caste / Organizing by NAAZ MATRIMONIALS, MPTM. Cell : 9133301043
AJH-856

అన్నపూర్ణ మ్యారేజెస్

• అన్ని కులముల వారికి పెళ్ళి సంబంధములు కుదర్చబడును, ఉన్నతమైన కుటుంబాల ఎంపిక •
www.annapurnamarriages.com
ప్రవేశం ఉచితం
గుంటూరు -77 99 389 555, విజయవాడ - 93 97 97 97 10
హైదరాబాద్ మియాపూర్ Near మెట్రో స్టేషన్- 93 97 97 97 70
ఒంగోలు - 93 97 97 97 60, తెనాలి - 93 97 97 97 20, నెల్లూరు - 93 97 97 97 40.
పెళ్ళి కావలసిన వరుడు, వధువు మీ పూర్తి వివరములను FREE గా ఇచ్చి ID గా రిజిస్టర్ చేసుకోగలరు. 83670 55566, 77993 89555

వధువు కావలెను

కమ్మ: 93 97 97 97 60
★(AM64893)-A-30;H-5'8";MS(Engg); 83La/Pa;
★(AM64947)-A-30;H-5'11";MD(Doctor); 18La/Pa;
★(AM61743)-A-33;H-5'7"; MS(Engg); 10 La/Pa;
★(AM64602)-A-30;H-5'8";MS(Engg); 80La/Pa;
★(AM63529)-A-30;H-5'11";B.Tech; 6La/Pa;
★(AM61183)-A-30;H-6'1";M.S(Engg); 72La/Pa;
కాపు: 81849 11555
★(AM64242)-A-35;H-5'8";M.Sc; 25La/Pa;
★(AM64217)-A-31;H-5'7";MBA; 10La/Pa;
★(AM55865)-A-34;H-6'1";B.Tech; 6La/Pa;
★(AM55237)-A-32;H-5'7";Govt.Job; 2.5La/Pa;
★(AM45492)-A-27;H-5'11";MS(Engg); 18La/Pa;
★(AM43652)-A-32;H-5'6";M.Tech; 12La/Pa;
రెడ్డి: 93 97 97 97 70
★(AM64724)-A-28;H-5'7";SWE; 33La/Pa;
★(AM64764)-A-31;H-5'7";MBA; 12La/Pa;
★(AM64487)-A-28;H-5'10";MS(Engg); 70La/Pa;
★(AM64551)-A-30;H-5'11";MS(Engg); 85La/Pa;
★(AM59676)-A-33;H-5'10";MBA; 4.8 La/Pa;
ఆర్యవైశ్య: 83670 22266
★(AM63463)-A-29;H-5'10";M.S(Engg); 1Cr/Pa.
★(AM61400)-A-33;H-5'8";M.Sc; 20La/Pa;
★(AM61421)-A-32;H-5'10";M.Com; 7 La/Pa;
గౌడ: 93 97 97 97 10
★(AM64976)-A-27;H-5'9";MS(Engg); 75La/Pa;
★(AM64514)-A-31;H-5'7";MCA; 45La/Pa;
★(AM59185)-A-30;H-5'7";B.Tech;SWE; 54La/Pa;
హిందూ మాదిగ: 93 97 97 97 40
★(AM60198)-A-25;H-5'8";B.Tech; 4.8La/Pa;
★(AM57530)-A-31;H-5'4";Master in medicine;
★(AM52682)-A-35;H-5'10";B.Tech; SWE; 36La/Pa; 4 crores.
★(AM53051)-A-28;H-5'5";Govt.Job; 3.6La/Pa

వరుడు కావలెను

కమ్మ: 93 97 97 97 10
★(AM64529)-A-27;H-5'3"; MS(Engg) 60La/Pa;
★(AM64648)-A-29;H-5'5";M.Tech;
★(AM64200)-A-36;H-5'5";B.Tech; 84La/Pa;
★(AM64873)-A-29;H-5'3";MS(Engg); 50La/Pa;
★(AM60633)-A-25;H-5'3";B.Tech;
★(AM59757)-A-30;H-5'4";B.Tech; 8.5La/Pa;
కాపు: 93 97 97 97 50
★(AM65134)-A-28;H-5';M.B.B.S;
★(AM64314)-A-32;H-5'4"; M.B.A
★(AM64499)-A-26;H-5'3";B.Tech; 1.2 La/Pa
★(AM63535)-A-33;H-5'7";Govt.Job; 4.2La/Pa;
★(AM63300)-A-27;H-5'8";M.B.A
★(AM60127)-A-27;H-5'4";M.B.A; 4.5La/Pa;
రెడ్డి: 88869 53666
★(AM65146)-A-30;H-5'2";MS(Engg); SWE
★(AM63974)-A-29;H-5'3"; B.Tech; 8La/Pa.
★(AM63636)-A-27;H-5'4";B.Tech; 4.8La/Pa;
★(AM63315)-A-22;H-5'3";B.Sc;
★(AM63526)-A-30;H-5'5";M.Pharmacy;
బ్రాహ్మణ: 83673 55577
★(AM64762)-A-27;H-5'4";B.Tech, M.B.A; 11La/Pa
★(AM63862)-A-26;H-5'6";Govt.Job; 4.2La/Pa;
★(AM59946)-A-32;H-5'2";M.C.A
ముస్లిం: 93 97 97 97 40
★(AM64198)-A-23;H-5'2";Pharm.D;
★(AM60300)-A-28;H-5'4";B.Tech; 3La/Pa.
★(AM60144)-A-24;H-5'2";MBA;
★(AM59664)-A-24;H-5';Diploma;
క్రిస్టియన్ మాల : 83673 55577
★(AM65038)-A-26;H-5'6";BDS;
★(AM64972)-A-36;H-5'6";MBA, SWE;
★(AM64824)-A-28;H-5'7";MS(Engg); SWE At USA; 30La/Pa.

★ దేవి మ్యారేజ్ బ్యూరో అన్ని కులాల, అన్ని మతాల వారికి సంబంధాలు వెంటనే కుదుర్చబడును. 2వ సంబంధాలు 15 రోజుల్లో చూపబడును. స్త్రీలకు ఫ్రీ. ఫోన్: 6302541321
AJH-856

★ "222 సెకండ్ మ్యారేజెస్" కాపు, కమ్మ, రెడ్డి & ఇతరులకు రెండవ పెళ్ళి సంబంధాలు కలవు. 2nd & లేట్ మ్యారేజెస్ మా ప్రత్యేకత. ఫోన్: 9573218796
AJH-856

★ Kamma Decent Matches India & Abroad. Contact: Amaravathi Matrimony, Estd: 1989. Ph: 9100324999, 7036445566
AJH-20128

★ కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ లేట్ మ్యారేజెస్, డైవర్సీస్, విడోస్, విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులముల వారికి ఫ్రాస్ట్ సెటిల్‌మెంట్ (స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 7416303057
AJH-856

VIP MATRIMONY
(కమ్మ వారికి మాత్రమే)
కమ్

ఆంధ్రజ్యోతి
విజయవాడ
ఆదివారం 2 ఫిబ్రవరి 2020
www.andhrajyothy.com

2020 బడ్జెట్

• ద్రవ్య లోటు పోటే...

ద్రవ్యలోటును జీడీపీలో 3.3 శాతానికి కట్టడి చేస్తామని గతంలో నిర్మలా సీతారామన్ ప్రకటించారు. కానీ... సవరించిన అంచనాల ప్రకారం 2019-20లో ద్రవ్యలోటు 3.8 శాతానికి పెరిగింది. అంటే... కట్టుదాటి ముందుకెళ్లింది. ఇక... 2020-21 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోలోటును 3.5 శాతానికి చేర్చుతామని నిర్మల ప్రకటించారు. ఆర్థిక రంగంపై అలుముకున్న నీలి మేఘాలు, తగ్గుతున్న ఆదాయం... ఈ పరిస్థితుల్లో ద్రవ్యలోటు తగ్గడం సాధ్యమేనా?

ఆకాంక్షలు... అవకాశాలు!

అభివృద్ధి భారతానికి బడ్జెట్ బాట.. 'సబ్‌కా' నినాదంతోనే ముందుకు.. బలంగా దేశ ఆర్థిక పునాదులు

- 'బేటీ పడావో' విజయవంతం
- సమాజంలో అందరికీ ఆదరణ
- బడ్జెట్ ప్రసంగంలో నిర్మల భరోసా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: యువ భారత ఆకాంక్షలు నెరవేర్చడం, అందరికీ అభివృద్ధి ఫలాలు అందించడం, అందరినీ ఆదరించడం... బడ్జెట్ రూపకల్పనలో అనుసరించిన 'త్రిసూత్రం' ఇదే అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, పనిచేసే వారి వయసు (15-65) అత్యధికంగా ఉన్న దేశంగా భారత్.. ఈ రెండు అంశాలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ప్రతిపాదనలు రూపొందించామని తెలిపారు. శనివారం ఆమె 2020-21 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 2019 ఎన్నికల్లో ప్రజలు తమపైనా, తమ ఆర్థిక విధానాలపైనా విశ్వాసం ప్రకటిస్తూ ఘన విజయం కట్టబెట్టారన్నారు. దేశ ఆర్థిక పునాదులు బలంగా ఉన్నాయని ప్రకటించారు. ప్రపంచంలో భారత్ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. జీఎస్టీ అమలు చరిత్రాత్మకమని... ఈ పన్ను విధానం గాడిన పడిందని తెలిపారు. జీఎస్టీ వల్ల కొత్తగా 60 లక్షల మంది పన్నులు చెల్లించారని తెలిపారు. "ప్రభుత్వం రూపాయి విడుదల చేస్తే 15 పైసలు మాత్రమే సామాన్యుడికి చేరుతోందని ఒక మాజీ ప్రధాని అన్నారు' అంటూ పరోక్షంగా రాజీవ్ గాంధీని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్' నినాదంతో ప్రతి ఒక్కరికీ వేగంగా, పక్కాగా అభివృద్ధి ఫలాలు అందేలా ముందుకు వెళుతోందని తెలిపారు.

> 'దయచేసి గమనించండి. ఇది చాలా ముఖ్యమైన అంశం' అంటే చాలా వివరాలను రెండోసారి చదివి వినిపించారు.

సాగు కోసం 16 సూత్రాలు..

2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యంలో భాగంగా వ్యవసాయంపై ప్రధాన దృష్టి సారించారు. 16 అంశాలతో కార్యాచరణ ప్రకటించారు. వ్యవసాయం, సాగునీటి పారుదల, పంచాయతీరాజ్‌కు కలిపి రూ.2.83 లక్షల కోట్లు కేటాయించారు. 'ఆకాంక్షలతో కూడిన భారత్'లో భాగంగా విద్య, వైద్య రంగాల వృద్ధికి తీసుకుంటున్న చర్యల గురించి కూడా నిర్మల వివరించారు. త్వరలోనే కొత్త విద్యా విధానాన్ని ప్రకటిస్తామని, దీనిపై రెండు లక్షలకుపైగా సూచనలు అందాయని తెలిపారు. ఉన్నత విద్యలో ప్రమాణాలు పెంచేందుకు భారీగా నిధులు అవసరమని... ఈ రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ), విదేశీ రుణాలను అనుమతిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి నాటికి 150 విద్యా సంస్థల్లో అప్రెంటిస్‌షిప్‌తో కూడిన డిగ్రీ/డిప్లొమా కోర్సులను ప్రారంభిస్తామన్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారికి పట్టణ స్థానిక సంస్థల్లో ఏడాది ఇంటర్న్‌షిప్ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడతామని తెలిపారు.

> తెలుగింటి కోడలు... తమిళనాడు మహిళ నిర్మలా సీతారామన్ శనివారం బంగారు రంగు పట్టుచీర ధరించి పార్లమెంటుకు వచ్చారు. గత ఏడాది బంగారు జరీ ఉన్న పింక్ కలర్ చీర కట్టుకున్నారు. 'నారీ తు నారాయణీ' అనే నినాదం చేశారు. ఇక... దేశం పురోగమిస్తోందనే 'మూడ్'ను ప్రతిబింబించేందుకే శనివారం బంగారు రంగు చీరె కట్టుకున్నారనే వ్యాఖ్యలు వినిపించాయి.

అందరికీ చదువుకునే అవకాశం కల్పించేలా డిగ్రీ స్థాయిలో పూర్తిగా ఆన్‌లైన్ కోర్సులు ప్రవేశపెడతామన్నారు. జాతీయ ఫోరెన్సిక్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు.

కొత్త కొత్తగా...

కొత్తగా ఐదు స్మార్ట్ సిటీలను అభివృద్ధి చేస్తామని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో దిగుమతులు తగ్గించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే, ఎగుమతులను ప్రోత్సహించేందుకు 'నిర్విక్' అనే కొత్త పథకం ప్రవేశపెడతామన్నారు. ఐదేళ్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కోటి కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించారు. 'ఉడాన్'లో భాగంగా మరో వంద వివరాణాశ్రయాలు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. జాతీయ లాజిస్టిక్ విధానాన్ని కూడా ప్రకటిస్తామన్నారు. విద్యుత్ రంగంలో సంస్కరణలను ప్రతిపాదించారు. రాష్ట్రాలన్నీ సంప్రదాయ మీటర్ల స్థానంలో 'ప్రీ-పెయిడ్' స్మార్ట్ మీటర్లను ప్రవేశపెట్టాలని సూచించారు. పల్లె సీమలకు బ్రాడ్ బ్యాండ్ వసతి కల్పించే 'భారత్ నెట్'కు రూ.6వేల కోట్లు కేటాయించారు. స్త్రీ, శిశు సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలను నిర్మల వివరించారు. రూ.28,600 కోట్లను అచ్చంగా మహిళల సంక్షేమం, అభివృద్ధికే కేటాయించినట్లు నిర్మల ప్రకటించారు. వయోజనులు, దివ్యాంగుల కోసం రూ.9500 కోట్లు కేటాయించామన్నారు.

ప్రసంగంలో చెమటలు తుడ్చుకుంటున్న నిర్మల

సిబ్బంది మంచినీళ్లు తెచ్చేలోపు చాక్లెట్లు ఇచ్చిన గడ్కరీ

- రెండు పేజీలు మిగిలి ఉండగానే ప్రసంగం ముగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: నిర్మలా సీతారామన్ కొత్త రికార్డు సృష్టించారు. 2 గంటల 41 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం చేసి తన రికార్డును తానే తిరగరాశారు. గత ఏడాది మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు ఆమె 2 గంటల 17 నిమిషాలసేపు ప్రసంగించారు. రెండున్నర గంటల తర్వాత ఆమె అలిసిపోయినట్లు కనిపించారు. మూడుసార్లు మంచినీళ్లు తాగారు. సిబ్బంది మంచినీళ్లు తెచ్చేలోగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇచ్చిన చాక్లెట్‌ను ఆమె తిన్నారు. మరో మంత్రి హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ కూడా నిర్మల వద్దకు వచ్చి చాక్లెట్ ఇచ్చారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా కూడా ఆమెతో మాట్లాడడం కనిపించింది. బడ్జెట్ ప్రసంగపాఠం ఇంకా రెండు పేజీలు మిగిలి ఉండగా ఆమెకు ఓపిక సన్నగిల్లింది. ఇక ప్రసంగించలేక అక్కడితో ముగించారు. ఈ విషయం స్పీకర్‌కు చెప్పి తన స్థానంలో కూర్చుండిపోయారు. సభ వాయిదా పడగానే ప్రధాని నరేంద్ర మోదీ ఆమె వద్దకు వచ్చి అభినందించారు. పీయూష్ గోయల్, స్మృతీ ఇరానీ సహా పలువురు కేంద్ర మంత్రులు కూడా నిర్మలతో మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. ఆమె సభ నుంచి వెళ్తూ గ్యాలరీలో ఉన్న తన కుమార్తె వాఙ్మయి పరకాల, కుటుంబ సభ్యులకేసి చూసి చేయి ఊపారు. కాగా, 2003లో జశ్వంత్ సింగ్ 2 గంటల 13 నిమిషాలు, 2014లో అరుణ్ జైట్లీ 2 గంటల 10 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగాలు చేశారు.

- నిర్మల తన ప్రసంగంలో 13,331 పదాలు వాడారు. 'ట్యాక్స్' (పన్ను) అనే పదాన్ని అత్యధికంగా 101 సార్లు పలికారు.
- బడ్జెట్ ప్రసంగంలో అత్యధిక పదాలు (18,520) వాడింది మన్మోహన్‌సింగ్(1991లో).
- సీడీ దేశ్‌ముఖ్ (1952) అతి తక్కువగా 4,454 పదాలు ఉపయోగించారు.

'సూక్తి' ముక్తావళి

'పెద్దలు చెప్పారు. మేం ఆచరిస్తున్నాం'... ఇది నిర్మలా సీతారామన్ మాట! ఆమె తన బడ్జెట్ ప్రసంగంలో కాళిదాసు నుంచి తిరువళ్లువర్ దాకా... పలువురు ప్రముఖుల సూక్తులను పఠించారు. కశ్మీరీ కవి పండిత్ దీనానాథ్ కౌల్ రాసిన కవితను చదివి సభను మరింత ఆకట్టుకున్నారు. కశ్మీరీ కవితకు తెలుగులో స్వేచ్ఛానువాదమిది..

మన దేశం... షాలిమార్ ఉద్యానవనం
మన దేశం... దాల్ సరస్సులో విరిసిన కమలం
మన దేశం... ఉత్తేజం నిండిన ఉడుకు రక్తం
ఇది నా దేశం... మీ దేశం... మనందరి దేశం...
ఈ ప్రపంచమే మెచ్చిన, నచ్చిన దేశం
మన మాట, మన చేత దేశ హితం కోసం!

పంచ వజ్రాలు...

'ఈ ఐదు వజ్రాలు ఉంటే చాలు... ఆ దేశం అత్యుత్తమమైనది, అద్భుతమైనది' అంటూ తిరువళ్లువర్ మాటలను నిర్మల వల్లెవేశారు. అవి..

1) ఆరోగ్యం; 2) సంపద;
3) మంచి పంటలు; 4) ఆనందం; 5) భద్రత

ప్రధాని మోదీ ఈ అన్ని రంగాలపై దృష్టి సారించారని, బడ్జెట్ కూడా ఇదే బాటలో సాగిందని నిర్మల తెలిపారు.

పన్నులు ప్రజల కోసమే!

ప్రజల నుంచి పన్నులు వసూలు చేయాల్సిన విధానంపై 'రఘువంశం'లో కాళిదాసు చెప్పిన సూక్తులను నిర్మల గుర్తు చేశారు.

ప్రజానామేవ భూత్యర్థం! సతాభ్యో బలిమగ్రహీత
సహస్ర గుణ మృత్సష్టు మాదత్తే హిరసంరవిః

(సూర్యుడు అతి సూక్ష్మస్థాయిలో తుంపరల నుంచి నీటిని సేకరిస్తాడు! సమృద్ధిగా వర్షాలు కురిపిస్తాడు. అలాగే... రాజు కూడా సూక్ష్మంగానే పన్నులు వసూలు చేయాలి. పన్నులు వేసేది ప్రజల మేలు కోసమే)

భూమి... భుక్తి!

విచ్చలవిడిగా వాడుతున్న రసాయన ఎరువుల వాడకానికి కళ్లెం వేయాల్సిన అవసరాన్ని, ఆ దిశగా తాము తీసుకుంటున్న చర్యల గురించి నిర్మల వివరించారు. ఈ సందర్భంగా తమిళ కవయిత్రి అవ్వైయ్యార్ చెప్పిన చిన్న సూక్తిని గుర్తు చేశారు. అదేమిటంటే..

"ముందు భూమిని బాగు చేయాలి. ఆ తర్వాతే భుక్తి గురించి ఆలోచించాలి! కష్టపడినప్పుడే కడుపు నిండుతుంది!"

జవాన్‌కు అండదండ (రక్షణ కేటాయింపులు)

(రూ.కోట్లలో)



రక్షణకు మరి కాస్త!

ఆయుధ సంపత్తికి 1.13 లక్షల కోట్లు

కొత్త బడ్జెట్లో రక్షణ శాఖకు కేటాయింపు స్వల్పంగా పెరిగింది. గత బడ్జెట్లో 3.18 లక్షల కోట్లు కేటాయించగా, 2020-21లో రూ.3.37 లక్షల కోట్లకు పెరిగింది. ఈ మొత్తం కేటాయింపులో రూ.1.13 లక్షల కోట్లు కొత్త ఆయుధాలు, విమానాలు, యుద్ధనౌకలు, ఇతర మిలటరీ హార్డ్‌వేర్ కొనుగోలు కోసం పక్కన పెట్టారు. రెవిన్యూ వ్యయాన్ని రూ.2.09 లక్షల కోట్లుగా అంచనా వేశారు. రక్షణ శాఖ కేటాయింపు జీడీపీలో 1.5 శాతంగా ఉందని, దీనిలో పెద్ద మార్పులేదని రక్షణ రంగ నిపుణులు అన్నారు.

బడ్జెట్ రేటింగ్ 1 లేదా 0

కేంద్ర ఆర్థిక మాజీ మంత్రి చిదంబరం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): నిర్మల బడ్జెట్‌కు కేంద్ర ఆర్థిక మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత పి.చిదంబరం దారుణమైన రేటింగ్ ఇచ్చారు. కేంద్ర బడ్జెట్‌కు 1 నుంచి 10 లోపు ఎంత రేటింగ్ ఇస్తారంటూ శనివారం మీడియా భేటీలో విలేకరులు ఆయనను ప్రశ్నించారు. 'పదిలో రెండు అంకెలు ఉన్నాయి.. ఒకటి, మరొకటి సున్నా. మీరు దేన్నైనా ఎంచుకోవచ్చు' అంటూ వ్యంగ్యంగా జవాబిచ్చారు. ఆర్థిక సవాళ్లను సైతం కేంద్రం విస్మరిస్తోందని దుయ్యబట్టారు. అభివృద్ధిని వేగవంతం చేసి, ఉపాధి కల్పనను పెంచేందుకు కేంద్ర బడ్జెట్ ఏ మాత్రం దోహదం చేయదని విమర్శించారు. ఆహార సబ్సిడీ, ఎరువుల సబ్సిడీని తగ్గించారని, చమురు ధరలు పెరుగుతాయన్న ఉద్దేశంలో పెట్రోలియం సబ్సిడీని నామమాత్రం పెంచారని చెప్పారు. ప్రభుత్వానికి నిర్మాణాత్మక సంస్కరణలపై విశ్వాసం లేదని, ఆర్థిక సర్వేలో పేర్కొన్న సంస్కరణలనూ పట్టించుకోలేదన్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో డిమాండ్, పెట్టుబడులు దెబ్బతిన్నాయని, ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆర్థిక మంత్రి ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని విమర్శించారు. ఎల్ఐసీ ప్రైవేటీకరణ సరైంది కాదన్నారు. వచ్చే ఏడాది 6-6.5 శాతం వరకు వృద్ధి రేటు సాధిస్తామని చెప్పడం విస్మయం కలిగిస్తోందని చిదంబరం అన్నారు.

ఆదాయాన్ని పెంచే బడ్జెట్!

పెట్టుబడులనూ పెంచుతుంది.. ఆర్థిక వ్యవస్థను శక్తిమంతం చేస్తుంది.. ప్రధాని మోదీ ప్రశంసలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్‌పై ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తమ బడ్జెట్‌కు దార్శనికత, కార్యాచరణ ఉన్నాయని చెప్పారు. ఈ బడ్జెట్ ఆర్థిక వృద్ధి వేగాన్ని పెంచుతుందన్నారు. దేశంలోని ప్రతి పౌరుడూ ఆర్థిక సాధికారత సాధిస్తారని తెలిపారు. కొత్త దశాబ్దంలో ఆర్థిక వ్యవస్థ పునాదులను బలోపేతం చేస్తుందన్నారు. 'తీవ్ర మాంద్యం నెలకొన్న పరిస్థితుల్లో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను శక్తిమంతం చేస్తుంది. ప్రజల ఆదాయం, పెట్టుబడులతో పాటు డిమాండ్, వినియోగాన్ని పెంచుతుంది. ఆర్థిక వ్యవస్థ, రుణ పరపతిని శక్తిమంతం చేస్తుంది' అని మోదీ పేర్కొన్నారు. వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, జౌళి, సాంకేతికతలు ఉపాధి కల్పనలో ప్రధాన రంగాలని.. వీటికి తాజా బడ్జెట్‌లో అత్యధిక ప్రాధాన్యమిచ్చామని వెల్లడించారు. చేపల ప్రాసెసింగ్, మార్కెటింగ్ రంగంలో యువతకు సరికొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. 'కనిష్ఠ ప్రభుత్వం.. గరిష్ఠ పాలన అన్న మా విధానానికి ఈ బడ్జెట్ మరింత ఊతమిస్తుంది. పన్నుల ప్రక్రియను సులభతరం చేసింది. ఉద్యోగ కల్పన అవకాశాలను పెంచేందుకు ప్రాధాన్యమిచ్చింది. స్మార్ట్‌సిటీలు, డేటాసెంటర్ పార్కులు, బయో టెక్నాలజీ.. ఇలా విధానపరంగా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నాం' అని మోదీ చెప్పారు. రైతుల కోసం భారీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని, వారి ఆదాయం రెట్టింపు అయ్యేందుకు ఈ బడ్జెట్ దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య రంగానికీ అత్యధిక ప్రాధాన్యమిచ్చామన్నారు. మౌలిక సదుపాయాల రంగంలో కోటి కోట్ల పెట్టుబడులు పెట్టనున్నామని.. తద్వారా యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దక్కుతాయని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ఆన్‌లైన్‌లో ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నామని మోదీ వివరించారు.

బడ్జెట్‌పై ఎవరేమన్నారు?

• పన్ను చెల్లింపుదారులకు గొప్ప ఊరట

పన్నుల వ్యవస్థ హేతుబద్ధీకరణ చర్యలతో మౌలిక వసతుల రంగానికి ఊతమిచ్చినట్టే. బ్యాంకింగ్ రంగం బలోపేతమవుతుంది. పన్ను చెల్లింపుదారులకు ఈ బడ్జెట్ పెద్ద ఊరటనిచ్చింది.

- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

• ఆర్థిక ప్రగతికి ఊతం

ఆర్థిక రంగానికి ఊతమిచ్చే బడ్జెట్ ఇది. రానున్న కాలంలో ఆర్థిక, ఆరోగ్య భారత్‌ను ఈ బడ్జెట్ ఆవిష్కరిస్తుంది. రైతులతో పాటు అన్నివర్గాల సంక్షేమం, అభివృద్ధిపై నిర్మల ప్రత్యేకంగా దృష్టి సారించారు. కొత్తగా ఉద్యోగావకాశాలకు ఈ బడ్జెట్ వీలు కల్పిస్తుంది.

- రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

• కొండంత రాగం తీసి..

ప్రభుత్వానికి వ్యూహాత్మక, నిర్మాణాత్మక ఆలోచనేదీ ఉన్నట్లుగా బడ్జెట్‌లో కనిపించలేదు. దేశంలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యకు, ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దేందుకు ప్రభుత్వం ఎటువంటి పరిష్కారాలూ చూపలేదు. సుదీర్ఘ ప్రసంగం.. డొల్లతనం తప్ప బడ్జెట్‌లో ఏమీలేదు.

- రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ నేత

• వరాలు చూసి మాట్లాడండి

బడ్జెట్ ప్రసంగం సుదీర్ఘంగా సాగిన విషయం వాస్తవమే. అయితే యువత కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు చేపడుతోంది. వాటి ద్వారా యువతకు కలిగే ప్రయోజనాలను సమగ్రంగా వివరించాను. కొంతమంది దీనిని ఊహించి ఉండకపోవచ్చు.

- నిర్మలా సీతారామన్, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి

• మళ్లీ సవతితల్లి ప్రేమే

ఢిల్లీపై కేంద్ర ప్రభుత్వం మరోసారి సవతి తల్లి ప్రేమ చూపింది. బీజేపీ ప్రాధాన్యాల్లో ఢిల్లీ లేనప్పుడు.. ప్రజలు ఆ పార్టీకి ఎందుకు ఓట్లు వేయాలి?

- ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్

• సాదాసీదా బడ్జెట్

నిర్మల బడ్జెట్ సాదాసీదాగా ఉంది. పెరుగుతున్న నిరుద్యోగం, ధరలు, రైతుల ఆత్మహత్యలకు ప్రత్యామ్నాయాలు చూపలేకపోయారు.

- సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

రూపాయి ఖర్చు

కార్పొరేట్ పన్ను	18
ఆదాయపు పన్ను	17
కస్టమ్స్ సుంకం	4
కేంద్ర ఎక్సైజ్ సుంకం	7
వస్తు సేవల పన్ను (జీఎస్టీ)	18
పన్నేతర ఆదాయం	10
రుణేతర మూలధన వసూళ్లు	6
రుణాల ద్వారా	20

అంకెలు పైసల్లో..

కేంద్ర ప్రాయోజిత పథకాలకు	9
కేంద్ర పథకాలకు	13
వడ్డీ చెల్లింపులకు	18
రక్షణకు	8
సబ్సిడీలకు	6
ఆర్థిక సంఘం, ఇతర బదిలీలకు	10
కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా	20
పింఛన్లు	6
ఇతరములు	10

సబ్సిడీల్లో దేనికెంత? (రూ.కోట్లలో)

- ఆహారం 1,15,570
- ఎరువులు 71,309
- పెట్రో ఉత్పత్తులు 40,915

కొత్త ఉద్యోగాలు

2019-21 మధ్య 2.62 లక్షల ఉద్యోగాలు

అత్యధికంగా పోలీసింగ్‌లో 79వేలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కల్పనపై బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత ఏడాదితో కలుపుకొని రెండేళ్లలో (2019-2021)లో విభిన్నరంగాల్లో మొత్తంగా 2.62లక్షలకుపైగా ఉద్యోగాలు వస్తాయని కేంద్రం పేర్కొంది. 2019 మార్చి 1వ తేదీ వరకు 35,25,388 ఉద్యోగులు ఉన్నారని.. 2021 మార్చి 1నాటికి ఈ సంఖ్య 35,25,388కి చేరుతుందని అంచనా వేసింది. అత్యధికంగా పోలీసింగ్‌లో 79,353 ఉద్యోగాలు వస్తాయని పేర్కొంది. రక్షణ మంత్రిత్వశాఖ (సివిల్)లో 22,046, కేబినెట్, పోలీస్, ఫోర్సెస్, కేంద్రపాలిత ప్రాంతాల్లో మినహా హోంమంత్రిత్వ శాఖలో 8,200, సంస్కృతిక శాఖలో 3,903, రోదసి విభాగంలో 3,243, రెవెన్యూలో 2,581, విదేశీ మంత్రిత్వశాఖలో 2,167, పర్యావరణం, అడవుల శాఖలో 2,136, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో 1,347 ఉద్యోగాలు వస్తాయని అంచనా వేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి వ్యవసాయ, సహకార, రైతుల సంక్షేమ విభాగంలో 1766 ఉద్యోగాలు రానున్నాయి.

2020 బడ్జెట్

• కార్పొరేట్ కష్టాలు

'కార్పొరేట్' ఆరోగ్యంగా ఉంటే ఆర్థిక రంగమూ ఆరోగ్యంగా ఉంటుంది. కానీ.. మన దేశంలో కార్పొరేట్ కంపెనీలు కష్టాల కడలిని ఈదుతున్నాయి. బెల్జియంకు చెందిన అంతర్జాతీయ సంస్థ 'చట్ట విరుద్ధ రుణాల రద్దు కమిటీ' (సీఏడీటీఎం) నివేదిక ప్రకారం... 2019 నాటికి మన దేశంలో కార్పొరేట్ రుణాలు అంతకంతకు పెరుగుతున్నాయి. అందులోనూ... లోహ, విద్యుత్తు, టెలికమ్యూనికేషన్ రంగాల వాటాయే 40 శాతం! మరి... కార్పొరేట్‌కు కళ ఎలా?



ఉన్నోళ్లకే ఊరట

"పథకాల్లో పెట్టుబడిగా పెట్టడం కన్నా.. డబ్బు ప్రజల చేతుల్లో ఉండాలనే మేం కోరుకుంటాం

- నిర్మలా సీతారామన్

పాత-కొత్త మాయ

పన్ను మినహాయింపులు లేని కొత్త విధానాన్ని ఎంచుకోవాలా? లేక మినహాయింపులు ఉన్న పాత విధానాన్ని ఎంచుకోవాలా? తెలియక సందేహంలో పడిననవారి కోసం ఒక ఉదాహరణ. బాలాజీ అనే వ్యక్తి స్థూల వార్షికాదాయం రూ.7,35,200 అనుకోండి. పాత పన్ను విధానం ప్రకారమైతే అతడు ఎంత చెల్లించాలి? కొత్త పద్ధతి ప్రకారం ఎంత కట్టాల్సి ఉంటుందో లెక్క చూస్తే..

పాత పద్ధతి ప్రకారం..

స్థూల వార్షికాదాయం:	7,35,200
ప్రామాణిక తగ్గింపు:	50,000
సెక్షన్ 80 సి కింద తగ్గింపులు:	1,05,384
మెడీ క్లెయిమ్:	25,000
ఈ తగ్గింపులన్నీ పోగా..	
పన్ను చెల్లించదగ్గ ఆదాయం:	5,54,820
ఆదాయపన్ను:	23,464
విద్యా సుంకం:	939
మొత్తం చెల్లించాల్సింది:	24,403

కొత్త పన్ను విధానం ప్రకారమైతే

స్థూల వార్షికాదాయం:	7,35,200
తగ్గింపులు, మినహాయింపులు:	0
పన్ను చెల్లించదగ్గ ఆదాయం:	7,35,200
ఆదాయపన్ను:	36,020
విద్యా సుంకం:	1441
మొత్తం చెల్లించాల్సింది:	37,461

(పదవీ విరమణానంతర ప్రయోజనాల వంటివాటిపై కొన్ని కొత్త పన్ను పద్ధతిలో మినహాయింపు పొందవచ్చు. కానీ అలాంటివారి సంఖ్య చాలా తక్కువ)

(మొదటిపేజీ తరువాయి)

మినహాయింపులు ఉండే పాత విధానం కావాలా.. మినహాయింపులు లేకుండా పన్ను రేట్లు తక్కువగా ఉండే కొత్త విధానం కావాలా? ఏది కావాలో ఎంచుకోవాలంటూ వేతన జీవులను డోలాయమానంలో పడేసింది!! ఆదాయ పన్నుకు సంబంధించి ప్రస్తుతం నాలుగు శ్లాబులు ఉండగా.. ఏడు శ్లాబులతో కొత్త విధానాన్ని తెస్తున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. కావాలనుకుంటే ప్రస్తుతం ఉన్న విధానంలోనూ పన్ను చెల్లించవచ్చన్నారు. ఈ విధానంలో పన్ను రేట్లు ఎక్కువేగానీ.. 80సి, 80డి వంటి సెక్షన్ల కింద పన్ను మినహాయింపులను ఉపయోగించుకోవచ్చు. పాత విధానంతో పోలిస్తే కొత్త పన్ను రేట్లు చాలా తక్కువ. కానీ.. ప్రస్తుతం ఉన్న 100 రకాల పన్ను మినహాయింపుల్లో 70 మినహాయింపులు కొత్త విధానంలో ఉండబోవని నిర్మల ప్రకటించడం అందరినీ హతాశులను చేసింది. ముఖ్యంగా.. ప్రామాణిక తగ్గింపుతో మొదలెట్టి, అన్ని కీలక మినహాయింపులకూ కొత్త విధానంలో కోత పెట్టేశారు. పిల్లల ట్యూషన్ ఫీజులు, ఎల్ఐసీ, ఆరోగ్య బీమా, గృహ రుణాల వడ్డీ వంటి మినహాయింపులను కొత్త పద్ధతిలో పూర్తిగా కోల్పోవాల్సి వస్తుంది. ఆఖరికి సర్కారుకు చేరే వృత్తి పన్నుపై మినహాయింపును క్లెయిమ్ చేసుకునే చిన్నపాటి అవకాశాన్నీ దూరం చేశారు. ప్రతి ఉద్యోగికీ రిటైర్‌మెంట్ నాటికి అక్కరకొచ్చే భవిష్య నిధి చెల్లింపుపై లభించే మినహాయింపునూ తొలగించారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే సెక్షన్ 80సీ, 80డీ, 80జీ వంటివన్నీ ఆర్థిక మంత్రి ఒక్క ప్రకటనతో మాయమైనట్లే! వందలో మిగిలే 30 మినహాయింపులనూ భవిష్యత్తులో తొలగిస్తామని నిర్మల ప్రకటించడం విశేషం. కొత్త పన్ను రేట్ల కారణంగా ప్రభుత్వానికి ఏటా రూ.40 వేల కోట్ల నష్టం వస్తుందని, పన్ను చెల్లింపుదారులకు ఆ మేరకు భారీ ఊరట కలుగుతుందని ఆమె ఘనంగా ప్రకటించారు. ఇందుకు ఒక ఉదాహరణ కూడా ఆమె చెప్పారు. ఏడాదికి రూ.15 లక్షలు సంపాదించే ఒక వ్యక్తి పాత పన్ను విధానంలో అయితే రూ.2.73 లక్షల పన్ను చెల్లించాల్సి వస్తుందని.. అదే కొత్త విధానంలో అయితే రూ.1.95 లక్షలు చెల్లిస్తే సరిపోతుందని, తద్వారా రూ.78 వేలు లాభమని ఆమె వివరించారు. ఆమె కావాలనే ఇలా రూ.15 లక్షలు సంపాదించే వ్యక్తి ఉదాహరణ చెప్పారని.. అంతకన్నా తక్కువ సంపాదించే వ్యక్తులకు పాత విధానమే మేలని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. రూ.15 లక్షలు అంతకంటే ఎక్కువ సంపాదించే వారికే కొత్త పద్ధతి ఉపయోగకరమని వారు స్పష్టం చేస్తున్నారు.

ముందే పూర్తి చేసిన ఫారాలు

ఐటీ రిటర్నులు దాఖలు చేయాలంటే అందుకు నిపుణులైనవారి సహకారం తీసుకోక తప్పని పరిస్థితి ఇప్పుడు ఉంది. ఆ పరిస్థితిని మార్చి సులభంగా ఐటీ రిటర్నులు దాఖలు చేయడానికి వీలుగా 'ప్రీ ఫిల్డ్' (ముందే పూర్తిచేసిన) ఫారాలను ప్రవేశపెట్టనున్నట్టు నిర్మలా సీతారామన్ తెలిపారు. వాటితో ఐటీ రిటర్నుల దాఖలు సులువు అవుతుందని, ఎవరి సాయమూ అవసరం ఉండదని వివరించారు. కాకపోతే ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలంటే.. కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది.

ఆదాయపన్ను పరిధిని పెంచుతారని ఆశించిన వేతన జీవులు.. కొత్త విధానాన్ని ప్రకటించడం, కావాలంటే పాత విధానంలో కూడా పన్ను కట్టొచ్చని చెప్పడంతో ఒక్కసారిగా గందరగోళంలో పడిపోయారు. ఏ పద్ధతిని ఎంచుకుంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందో ఎవరికి వారు వ్యక్తిగతంగా లెక్కలు వేసుకుని ఆ ప్రకారం రిటర్నులు దాఖలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉదాహరణకు.. రాము, సోము అనే ఇద్దరు వ్యక్తులు ఉన్నారనుకోండి.

ఏది ఎవరికి లాభం?

వారిలో రాముకు పెళ్లయి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అతడికి జీవిత బీమా పాలసీలు, ఆరోగ్య బీమా పాలసీలు ఉన్నాయి. పిల్లలకు ఏడాదికి రూ.లక్ష దాకా స్కూలు ఫీజు చెల్లిస్తాడు. సోముకు ఇవేవీ లేవు. వచ్చే జీతంలో పీఎఫ్ తప్ప మరేమీ కట్ కాదు. వీరిలో రాము పాత పద్ధతి ప్రకారం పన్ను చెల్లిస్తే ఉపయోగమని.. సోముకు ఇవేవీ లేవు కాబట్టి కొత్త పద్ధతి ప్రకారం పన్ను చెల్లిస్తే ఎక్కువ ప్రయోజనమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

పాత-కొత్త తేడా!

నిర్మలా సీతారామన్ ప్రతిపాదించిన కొత్త పన్ను విధానంలో శ్లాబులను పాత విధానంతో పోల్చి చూస్తూ.. శ్లాబులు	రూ.2.5 లక్షల దాకా	రూ.2.5 నుంచి 5 లక్షల దాకా	రూ.5 నుంచి 7.5 లక్షల దాకా	రూ.5 నుంచి 7.5 లక్షల దాకా	రూ.10 నుంచి 12.5 లక్షల దాకా	రూ.12.5 నుంచి 15 లక్షల దాకా	రూ.15 లక్షలకు పైన ఆదాయం ఉంటే
పాత రేటు	0	5%	20%	20%	30%	30%	30%
కొత్త రేటు	0	5%	10%	15%	20%	25%	30%

ప్రైవేటురంగ పెన్షనర్ల ఆశలపై నీళ్లు

కనీస పెన్షన్ గురించి ప్రస్తావించని మోదీ సర్కారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ప్రైవేటురంగ ఉద్యోగుల ఆశలపై కేంద్ర ప్రభుత్వం నీళ్లు చల్లింది. బడ్జెట్‌లో మోదీ ప్రభుత్వం ప్రైవేటురంగ ఉద్యోగుల కనీస పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచుతుందని అంతా భావించగా.. సర్కారు మాత్రం అటువంటి ప్రస్తావనేదీ చేయలేదు. భారత పెన్షన్ ఫండ్ నియంత్రణ, అభివృద్ధి సంస్థ (పీఎఫ్ఆర్‌డీఏ) చట్టంలో మార్పులు చేయనున్నట్లు మాత్రమే ప్రకటించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతులు దులుపుకొన్నారు. 2013 సెప్టెంబరులో భారత భవిష్యనిధి చట్టం రూపుదిద్దుకోగా.. 2014లో అమల్లోకి వచ్చింది. ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతోపాటు, ప్రైవేటురంగ ఉద్యోగులు కూడా ఈ చట్టం పరిధిలో ఉన్నారు. అవ్యవస్థీకృత రంగ ఉద్యోగులతోపాటు అల్పాదాయ వర్గాల కోసం ఉద్దేశించిన అటల్ పెన్షన్ యోజన కూడా ఈ చట్టం పరిధిలోనే ఉంది. అయితే ఇకపై ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేకంగా పెన్షన్ ట్రస్ట్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ చట్టంలో మార్పులు చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రైవేటు ఉద్యోగులు పెన్షన్ ట్రస్ట్‌లు 'ఏర్పాటు చేసుకునేందుకు' అనుగుణంగా కూడా చట్టాన్ని తీర్చిదిద్దుతామన్నారు. భవిష్యనిధి చట్టాన్ని మరింత బలోపేతం చేసేందుకే ఈ చర్చలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేటు రంగ ఉద్యోగులు పదవీ విరమణ అనంతర జీవితం గురించి చక్కటి ప్రణాళిక రూపొందించుకునేందుకు ఈ చట్టంలో మార్పులు దోహదం చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక ఉద్యోగం నుంచి మరో ఉద్యోగానికి మారినా ఉద్యోగుల ప్రయోజనాలకు భంగం కలగని విధంగా చట్టంలో మార్పులు తెస్తామన్నారు. 2019 నవంబరు 9 వరకు దేశవ్యాప్తంగా 3.12 కోట్ల మంది ఖాతాదారులకు చెందిన రూ.3.85 లక్షల కోట్లు ఈ భవిష్యనిధిలో ఉన్నట్లు తెలిపారు. ఈ నిధుల్ని సమర్థంగా సంరక్షించడంతోపాటు ఉద్యోగులకు మేలు చేసే వ్యవస్థను ఏర్పాటు చేయడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

ఉద్యోగి సామాజిక భద్రత నిధుల్లో యజమాని వాటా 7.5 లక్షలు దాటకూడదు!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: జాతీయ పెన్షన్ పథకం (ఎన్పీఎస్), ప్రావిడెంట్, సూపర్‌యాన్యుయేషన్ ఫండ్‌లు... ఈ మూడింటికి కలిపి ఒక్కో ఉద్యోగి ఖాతాలో యజమాని వాటా ఏడాదికి రూ.7.5 లక్షలు దాటకుండా పరిమితి విధించాలని కేంద్రం నిర్ణయించింది. ఎవరైనా యజమాని ఈ మొత్తం కంటే ఎక్కువ చెల్లిస్తే దాన్ని సంబంధిత ఉద్యోగి అదనపు ఆదాయంగా పరిగణించి పన్ను విధించనున్నట్లు బడ్జెట్‌లో ప్రకటించింది. ఈ విధానం వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం... గుర్తింపు పొందిన ప్రావిడెంట్ ఫండ్‌లో యజమాని వాటా ఉద్యోగి వేతనంలో 12 శాతం దాటితే పన్ను విధిస్తున్నారు.

కొత్త విధానంలోనూ వర్తించే మినహాయింపులు

ఆదాయ పన్ను వ్యవస్థను సరళీకరించేందుకు తాను ఆ చట్టంలో ఉన్న అన్ని పన్ను మినహాయింపులనూ పరిశీలించగా.. 100కు పైగా మినహాయింపులు (ఎగ్జెంప్షన్స్), తగ్గింపులు (డిడక్షన్స్) లెక్క తేలినట్లు నిర్మల చెప్పారు. కొత్త పన్ను విధానంలో భాగంగా వాటిలో 70 మినహాయింపులను తొలగించినట్లు వివరించారు. మిగతా వాటిని కూడా సమీక్షించి రానున్న కొన్నేళ్లలో వాటిని హేతుబద్ధీకరిస్తామని, పన్ను వ్యవస్థను సరళీకరించి పన్ను రేట్లను మరింత తగ్గిస్తామని ఆమె ప్రకటించారు. కొత్త విధానంలోనూ వర్తించే మినహాయింపులు ఏవంటే..

- మరణానంతర లేదా పదవీ విరమణ ప్రయోజనాలు
- పెన్షన్ కమ్యూటేషన్
- పదవీ విరమణ సమయంలో వచ్చే లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ సొమ్ము
- ఉద్యోగుల భవిష్య నిధి సొమ్ము
- చదువు నిమిత్తం అందుకునే ఉపకార వేతనం

ఈ మినహాయింపులు ఉండవ్

ఇంటి అద్దె, గృహ రుణ వడ్డీ, ఆరోగ్య బీమా జీవిత బీమా, ఎల్టీసీ, పీఎఫ్.. తగ్గింపులన్నీ గాయబ్

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించిన కొత్త ఆదాయపన్ను విధానంలో పన్ను రేట్లు తగ్గుతాయిగానీ.. పాత విధానంలో ఇచ్చిన పలు మినహాయింపులు, తగ్గింపులు పోతాయి. అవేంటంటే..

- 80సీ, 80సీసీసీ, 80సీసీడీ సెక్షన్ల కింద గరిష్ఠంగా లభించే రూ.1.5 లక్షల మినహాయింపు పోతుంది. ప్రజా భవిష్యనిధి (పీపీఎఫ్), ఉద్యోగ భవిష్య నిధి (ఈపీఎఫ్), బ్యాంకులో వేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఆరోగ్య బీమా, ఎల్ఐసీ ప్రీమియమ్‌లు, పిల్లల ట్యూషన్ ఫీజులు వంటివి ఈ సెక్షన్ల కిందికి వస్తాయి.
- 80 డి కింద ఆరోగ్య బీమా (మామూలు వ్యక్తులకు రూ.25 వేలు, వృద్ధులకైతే రూ.30 వేలు) పై మినహాయింపు పోతుంది.
- సెక్షన్ 80టీటీఏ కింద.. పొదుపు ఖాతాలపై వచ్చే వడ్డీ (రూ.10 వేల లోపు) మినహాయింపు పోతుంది.
- ఈక్విటీ సేవింగ్ పథకాల్లో పెట్టే సొమ్ములో 50 శాతం (గరిష్ఠంగా రూ.25 వేలు)పై 80 సీసీజీ కింద వర్తించే పన్ను మినహాయింపు లభించదు.
- ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై సెక్షన్ 80ఈఈబీ కింద.. ఉన్నత విద్యకు తీసుకునే రుణాలపై వడ్డీకి సంబంధించి సెక్షన్ 80ఈ కింద (దీనికైతే పరిమితి లేదు).. దాతృత్వ సంస్థలకు ఇచ్చే విరాళాలపై 80జీ కింద.. వైద్య ఖర్చులపై సెక్షన్ 80 డీడీబీ కింద.. ఉద్యోగులకు ఎల్టీసీ, హౌస్ రెంటు అలవెన్స్ (అద్దె భత్యం) కింద ఇస్తున్న చాలా మినహాయింపులు పోతాయి.



వృద్ధుల కోసం రూ.9వేల కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 : సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.9వేల కోట్లు కేటాయించారు. నాన్-గెజిటెడ్ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ఆన్‌లైన్‌లో ఉమ్మడి అర్హత పరీక్ష నిర్వహించాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. తొలిసారిగా జాతీయ పోలీసు విశ్వవిద్యాలయం, జాతీయ ఫోరెన్సిక్ వర్సిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ పాలనా యంత్రాంగం నడిచే తీరుపై అవగాహన కల్పించేందుకు యువ ఇంజనీర్లకు పట్టణ స్థానిక సంస్థల్లో ఏడాదిపాటు ఇంటర్న్‌షిప్‌కు అవకాశం కల్పించాలని నిర్ణయించారు.

బడ్జెట్‌కు 3 ప్రాతిపదికలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: మూడు ప్రధాన ప్రాతిపదికలుగా బడ్జెట్‌కు రూపకల్పన చేసినట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. ఇవి:

1. **ఆకాంక్షలతో కూడిన భారతావని :** సమాజంలోని అన్ని వర్గాలకు ఆరోగ్యం, విద్య, ఉపాధి అందాలి. మెరుగైన జీవన ప్రమాణాలు కలగజేయాలి
2. **సమగ్ర ఆర్థికాభివృద్ధి :** సబ్‌కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ నినాదానికి అనుగుణంగా అన్ని వర్గాల అభ్యున్నతి. ఇందులో ప్రైవేటు రంగానికీ తగిన స్థానం. ప్రభుత్వ, ప్రైవేటురంగాలు కలిసి మరింత సమర్థతతో ఉత్పాదకత పెంచాలి
3. **సంరక్షణ వహించే సమాజం:** మానవీయత, కరుణ ఆలంబనగా ప్రజల బాగోగులు చూసే సమాజం కోసం...అంటే సమాజంలోని చిట్టచివరి వ్యక్తి మంచి చెడ్డలు కూడా పట్టించుకోవడం లక్ష్యం

ఈ మూడు పూవులు ఉన్న గుచ్ఛమే సులభతర జీవనం. ఈ గుచ్ఛాన్ని పైకెత్తే రెండు చేతులు... ఒకటి: అవినీతి-రహిత, మంచి విధానాలతో కూడిన సుపరిపాలన, రెండు: స్వచ్ఛమైన, బలమైన ఆర్థిక వ్యవస్థ" అని ఆర్థిక మంత్రి వివరించారు.

డిజిటల్ విప్లవ రెండో దశ మొదలు కాబోతోందని నిర్మల చెప్పారు. వీటిద్వారా అనేకాంశాలను లక్షిస్తున్నట్లు చెబుతూ 1) డిజిటల్ పాలన ద్వారా సేవల చేరవేత 2) జాతీయ మౌలిక సౌకర్యాల కల్పన విధానం ద్వారా నాణ్యమైన జీవనం అందచేయడం 3) విపత్తులను సమర్థంగా ఎదుర్కొనడం ద్వారా ప్రమాదాలను తగ్గించగలగడం 4) పెన్షన్లు, బీమా సౌకర్యాల విస్తరణ ద్వారా సామాజిక భద్రత కలగజేయడం.. అని నిర్మల విశదీకరించారు.

మీ విరాళాల వివరాలు రిటర్నుల్లోనే

» స్వచ్ఛంద సంస్థలకు ప్రత్యేక రిజిస్ట్రేషన్ నెంబర్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే విరాళాల మొత్తాన్ని దాతలు ఇక నుంచి తమ ఐటీ రిటర్న్స్‌లో తెలపాల్సిన అవసరం లేదు. విరాళాలపై పన్ను మినహాయింపు విధానాన్ని సులభతరం చేయడం కోసం కేంద్రం స్వచ్ఛంద సంస్థలకు ఆన్‌లైన్‌లో ప్రత్యేక రిజిస్ట్రేషన్ నెంబర్లను కేటాయించనుంది. తమకు వచ్చిన విరాళాలను, దాతల వివరాలను సంస్థలు అక్కడ నమోదు చేస్తాయి. అవి నేరుగా ఐటీ రిటర్నుల్లోకి వెళ్తాయి. దీంతో దాతలు ఆదాయ పన్ను రిటర్న్స్ సమర్పించేటప్పుడు విరాళాల వివరాలు ఇవ్వకున్నా దాతలకు పన్ను మినహాయింపు లభిస్తుంది. అయితే స్వచ్ఛంద సంస్థలు తమకొచ్చిన విరాళాల వివరాలను ఐటీ శాఖకు సమర్పించని పక్షంలో దాతలు ఏం చేయాలన్నదానిపై స్పష్టత లేదు. తాజా విధానం ప్రకారం దాతలు విరాళాల వివరాలను సొంతంగా సమర్పించే వీలు లేదు. అంటే స్వచ్ఛంద సంస్థలు వివరాలు వెల్లడించకపోయినా.. కేంద్రం వాటిని ధ్రువీకరించకపోయినా దాతలకు పన్ను మినహాయింపు లభించదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



ఎన్నారైలపై పన్ను పంజా

వేరే దేశంలో కట్టకుంటే ఇక్కడ కట్టాల్సిందే

గల్ఫ్ దేశాల్లోని బడుగు ప్రవాసుల ఆందోళన

(గల్ఫ్ నుంచి 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధి)

పన్ను స్వర్గాలుగా భావించే దేశాల్లో ఉంటున్న భారతీయుల ఆదాయంపైనా కేంద్రం కన్ను వేసింది. వారు ఉండే దేశంలో ప్రభుత్వానికి పన్ను కట్టకపోతే.. ఆ ఆదాయంపై ఇక్కడ పన్ను కట్టేలా కొత్త నిబంధన తెచ్చింది. ఉదాహరణకు.. గల్ఫ్ దేశాల్లో ఎక్కడా ఆదాయపన్ను విధానం లేదు. దీంతో అక్కడి భారతీయులెవరూ పన్ను చెల్లించరు. కానీ, కొత్త నిబంధనల కారణంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వారు కూడా పన్ను పరిధిలోకి వస్తారు. నిజానికి గల్ఫ్‌లో ఉండే భారతీయుల్లో అధిక భాగం చిన్నాచితక పనులు చేసుకుని పొట్టపోసుకునే బడుగు జీవులే. వారంతా ప్రభుత్వ ప్రకటనతో ఆందోళన చెందుతున్నారు. అలాగే.. టప్రస్తుతానికి ఏడాదిలో 182 రోజులకు పైబడి వేరే దేశంలో ఉండే భారతీయులను ఎన్నారైలుగా పరిగణిస్తున్న ప్రభుత్వం.. ఆ వ్యవధిని 240 రోజులకు పెంచింది. అంటే ఒక వ్యక్తి ఎన్నారై అనిపించుకోవాలంటే ఏడాదిలో 240 రోజులపాటు విదేశాల్లో ఉండాలి.



'పట్టా'పగ్గాల్లేని నిరుద్యోగిత

దేశంలో నిరుద్యోగిత అంతకంతకు పెరుగుతోంది. డిగ్రీలు పూర్తయినా ఉద్యోగాలు దొరకని వారి సంఖ్య.. ఏటా 2 శాతం తగ్గని వృద్ధితో నాలుగేళ్ల వ్యవధిలో 8.1 శాతం అధికమైంది. 2016-2020 మధ్య గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. నాడు ఖాళీగా ఉన్న ఉద్యోగార్హులైన యువత (ఎంప్లాయిబుల్ యూత్) 38.1 శాతం కాగా.. నేడు అది 46.2 శాతానికి చేరింది. చిత్రమేమంటే.. ప్రధాన కోర్సులైన, ఎక్కువమంది ఆసక్తి చూపే ఎంబీఏలో 54 శాతం మందికి, బీటెక్‌లో 49 శాతం మందికి కొలువులు రావడం లేదు. మరో ప్రధాన కోర్సు ఎంసీఏ పట్టభద్రుల్లో ఏకంగా 75 శాతం మంది బాబ్స్ దక్కించుకుండటం విశేషం.

ఒకే పరీక్ష... నిరుద్యోగులకు ఊరట

నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగాల వేటలో ఉన్న నిరుద్యోగ యువతకు గొప్ప ఊరట. నాన్ గెజిటెడ్ ఉద్యోగాల నియామకం కోసం ఇప్పటి వరకు పలు రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక మీదట ఈ ఉద్యోగాల భర్తీ కోసం ఒకే ఉమ్మడి పరీక్ష (కామన్ ఎంట్రెన్స్ టెస్ట్)ను నిర్వహిస్తారు. ఇందు కోసం ప్రత్యేకంగా నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీని ఏర్పాటు చేయనున్నారు. ప్రతి జిల్లాలో, ప్రత్యేకించి అవసరం ఉన్న జిల్లాల్లో ముందుగా రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ద్వారా నాన్ గెజిటెడ్ ఉద్యోగాల నియామకం కోసం పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. గ్రూప్-బీ, సీ, డీ ఉద్యోగాల కోసం కామన్, ఎలిజిబిలిటీ టెస్ట్‌ను ఈ ఏజెన్సీ నిర్వహిస్తుంది. 'నాన్ గెజిటెడ్ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు పరీక్షల మీద పరీక్షలు రాయాలి వస్తోంది. వేర్వేరు ఏజెన్సీలు వేర్వేరు సమయాల్లో పరీక్షలు నిర్వహించడం వల్ల యువత వ్యయ ప్రయాసలు పడుతోంది. ఇక అలాంటి సమస్యలు లేకుండా ఒకే పరీక్ష ద్వారా వేగంగా ఉద్యోగాలను పొందేందుకు ఈ ఏజెన్సీ తోడ్పడుతుంది' అని నిర్మల పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్
ఆదివారం 2 ఫిబ్రవరి 2020
www.andhrajyothy.com

2020 బడ్జెట్

• పడిపోయే పన్నులు...

పెరుగుతున్న పన్ను వసూళ్లు అభివృద్ధికి సూచికలు. పన్నులు వసూలైతేనే పనులు జరిగేది. కానీ... ఈ ట్రెండ్ రివర్స్‌లో నడుస్తోంది. 2019-20లో పన్నుల రాబడి 22.4 లక్షల కోట్లు! అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో పన్నుల ఆదాయం 24.6 లక్షల కోట్లు. అంటే... ఏకంగా 2.2 లక్షల కోట్ల ఆదాయం కోల్పోయినట్లు 15వ ఆర్థిక సంఘం తెలిపింది. మరి... మన ఆర్థిక రంగం ఆరోగ్యంగా ఉన్నట్లేనా?



'ఫిట్ ఇండియా' దిశగా..

ఆరోగ్య రంగానికి పెద్దపీట.. 69 వేల కోట్లు కేటాయింపు

- మిషన్ ఇంద్రధనుష్‌లో వ్యాధుల సంఖ్య 12కు పెంపు
- టీబీని 2025 నాటికి దేశం నుంచి పారదోలడం లక్ష్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: దేశాన్ని ఆరోగ్య భారత్‌గా మార్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2020-21 బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేసింది. గత బడ్జెట్ కన్నా అధికంగా.. ఈసారి రూ.69 వేల కోట్లు కేటాయించింది. 2019-2020 బడ్జెట్‌లో కేటాయించిన (రూ.62,659 కోట్లు) దాని కన్నా ఇది 10 శాతం అదనం. కాగా ప్రజలను వ్యాధుల బారినుంచి కాపాడేందుకుగాను మిషన్ ఇంద్రధనుష్‌లో నయం చేసే వ్యాధుల సంఖ్యను 12కు పెంచనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. కొత్తగా 5 వ్యాధులకు వ్యాక్సిన్‌లను ఈ పథకంలో చేర్చనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు 'ఫిట్ ఇండియా ఉద్యమం' పేరుతో కార్యక్రమం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (పీఎంజేఏవై) కింద ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 20 వేలకు పైగా ఆస్పత్రులు ఉన్నాయన్నారు. అయితే నిరుపేదలకు ఈ పథకం కింద మరిన్ని సేవలందించేందుకుగాను ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాల్లో ఈ ఆస్పత్రులను ఎక్కువగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్య రంగానికి కేటాయించిన బడ్జెట్ నుంచి ఈ పథకానికే రూ.6400 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఆస్పత్రులు లేని జిల్లాల్లో హాస్పిటళ్లను నెలకొల్పనున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వీటికి అనుబంధంగా పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి కనబరిచిన జిల్లాల్లో తొలి విడతలో ఏర్పాటు చేస్తామని, మిగిలిన జిల్లాలను ఆ తరువాత పూర్తి చేస్తామని ప్రకటించారు. ఈ మెడికల్ కాలేజీల ద్వారా డాక్టర్ల కొరతను కూడా అధిగమించే అవకాశం ఉంటుందన్నారు. దీంతోపాటు మందుల అమ్మకంతో వచ్చే పన్నులతో మౌలిక సౌకర్యాల ఏర్పాటుకూ అవకాశం ఉంటుందన్నారు. ఇక క్షయ వ్యాధి (టీబీ)ని 2025 వరకు దేశం నుంచి పారదోలాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఇందుకోసం 'టీబీని ఓడిద్దాం.. దేశాన్ని గెలిపిద్దాం' పేరుతో ప్రచార కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు. 2024 నాటికి దేశంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో జన్ ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేసి.. తక్కువ ధరకే మందులను సరఫరా చేస్తామన్నారు. వాటిలో 2వేల రకాల మందులు, 300 సర్జికల్ పరికరాలను అందుబాటులో ఉంచుతామన్నారు. ఇక వైద్య పరికరాల ఉత్పత్తులపై పన్నులు విధించనున్నట్లు, ఈ ఆదాయాన్ని ఆస్పత్రుల ఏర్పాటుకు వినియోగించనున్నట్లు చెప్పారు. టీచర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందికి ప్రత్యేక బ్రిడ్జ్ కోర్సును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

ఆయా దేశాలు జీడీపీలో ఆరోగ్య రంగంపై వెచ్చిస్తున్న శాతం



జీడీపీలో ప్రజారోగ్యానికి కేటాయింపులు చేసే విషయంలో భారత్ పొరుగుదేశాల కంటే చాలా వెనుకబడింది. చైనా అత్యధికంగా 6.36 శాతం నిధులను జనం ఆరోగ్య పరిరక్షణకు వెచ్చిస్తుండగా.. భారత్ కేవలం 1.28 శాతానికే పరిమితమైంది. ఈవిభాగంలో మన కంటే శ్రీలంక, పాక్, బంగ్లాదేశ్‌లు మెరుగ్గా ఉన్నాయి.

విద్యలోనూ ఎఫ్‌డీఐ!

త్వరలోనే జాతీయ విద్యావిధానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: జాతీయ విద్యా విధానంపై అన్ని రాష్ట్రాలు, భాగస్వామ్యపక్షాలతో సంప్రదింపులు జరిపినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. త్వరలోనే జాతీయ విద్యా విధానాన్ని(ఎన్ఈపీ) అమలు చేస్తామన్నారు. విద్యా రంగంలోకి ఎఫ్‌డీఐలను అనుమతిస్తామని చెప్పారు. 2030కల్లా ప్రపంచంలోనే అత్యధిక యువజనులు ఉండే దేశంగా భారత్ అవతరిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో చదువుతో పాటు ఉపాధి, జీవన నైపుణ్యాలు కూడా అవసరమని.. అందుకే ఎన్ఈపీని తీసుకువస్తున్నామన్నారు. దీనిపై 2 లక్షలకు పైగా సలహాలు వచ్చాయన్నారు. గ్రేటర్ నోయిడాలో జాతీయ పోలీస్ యూనివర్సిటీ, జాతీయ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

విద్యా రంగానికి సంబంధించి ప్రధాన అంశాలు..

- 2021 మార్చి నాటికి 150 ఉన్నత విద్యా సంస్థలు అప్రెంటీస్‌షిప్‌తో కూడిన డిగ్రీ/డిప్లొమా కోర్సులను ప్రారంభిస్తాయి.
- దేశవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల్లో తాజా ఇంజనీర్లకు ఏడాది పాటు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించే కార్యక్రమం.
- అణగారిన వర్గాలు, ఉన్నత విద్యకు నోచుకోని వారి కోసం డిగ్రీ స్థాయిలో పూర్తిగా ఆన్‌లైన్ విద్యా కార్యక్రమం. జాతీయస్థాయి ర్యాంకింగ్స్‌లో టాప్ 100లోపు ఉన్న సంస్థల ద్వారానే ఆన్‌లైన్ విద్యను అందించాలని నిర్ణయం.
- దేశాన్ని ఉన్నత విద్యకు గమ్యస్థానంగా మార్చాలి. 'స్టడీ ఇన్ ఇండియా'లో భాగంగా విదేశీ విద్యార్థులు ఇక్కడికి వచ్చి చదువుకొనేందుకుగాను భారతీయ శైలిలో శాట్ (ఇండ్- శాట్) పరీక్ష.
- టీచర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, సంరక్షకుల (కేర్- గివర్స్)కు విదేశాల్లో భారీ డిమాండ్ ఉంది. కానీ, చాలా సందర్భాల్లో మన వారి నైపుణ్యాలు అక్కడి ప్రమాణాలకు తగ్గట్లుగా ఉండడం లేదు. ఈ నేపథ్యంలో ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి శాఖలు సమన్వయంతో పనిచేసి వృత్తి నైపుణ్యాలను పెంచేందుకు ప్రత్యేకంగా బ్రిడ్జి కోర్సులను అందుబాటులోకి తేవాలి. వేర్వేరు దేశాల్లో అవసరమైన భాషా పరిజ్ఞానాన్ని కూడా పెంపొందించాలి. ఇందుకోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల ఏర్పాటు.
- విద్యారంగానికి రూ.99,300 కోట్లు, నైపుణ్యాభివృద్ధి కోసం రూ.3 వేల కోట్లు కేటాయింపు.

జనాభాపరంగా ప్రపంచంలో మొదటి రెండుస్థానాల్లో నిలిచే చైనా, భారత్‌లు విద్యారంగానికి చేస్తున్న కేటాయింపుల వాటా ఆయా స్థూల దేశీయోత్పత్తు(జీడీపీ)ల్లో దాదాపు సరిసమాన స్థాయిలో ఉన్నాయి. మనదేశం.. పొరుగు దేశాలకంటే ఎక్కువే వెచ్చిస్తోంది.

జీడీపీలో విద్యకు ఆయా దేశాల కేటాయింపులు



నిర్మల గారి బడ్జెట్

బ - బడ్జెట్ అంచనా
స - సవరించిన అంచనా

	వివరం	2018-19 (స.అం)	2019-20 (బ.అం)	2019-20 (స.అం)	2020-21 అంచనాలు
1)	రెవెన్యూ వసూళ్లు	15,52,916	19,62,761	18,50,101	20,20,926
	ఎ)పన్ను ఆదాయం	13,17,211	16,49,582	15,04,587	16,35,909
	బి) పన్నేతర ఆదాయం	2,35,705	3,13,179	3,45,514	3,85,017
2)	మూలధన వసూళ్లు	7,62,197	8,23,588	8,48,451	10,21,304
	ఎ) రుణ వసూళ్లు	18,052	14,828	16,605	14,967
	బి) ఇతర వసూళ్లు	94,727	1,05,000	65,000	2,10,000
	సి) రుణాలు	6,49,418	7,03,760	7,66,846	7,96,337
3)	మొత్తం వసూళ్లు	23,15,113	27,86,349	26,98,552	30,42,230
4)	పథకాలకు వ్యయం	20,07,399	24,47,780	23,49,645	26,30,145
5)	పథకేతర వ్యయం	3,07,714	3,38,569	3,48,907	4,12,085
6)	మొత్తం వ్యయం	23,15,113	27,86,349	26,98,552	30,42,230
7)	రెవెన్యూ లోటు	4,54,483	4,85,019	4,99,544	6,09,219
8)	ద్రవ్య లోటు	6,49,418	7,03,760	7,66,846	7,96,337

రూ. కోట్లలో

కొత్త పథకాలు

ఇంజనీరింగ్ చేసిన వారికి ఏడాది పాటు ఇంటర్న్‌షిప్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ఇంజనీరింగ్ చేసిన వారికి ఉద్యోగావకాశాలను మెరుగుపర్చేందుకు కేంద్రం సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ఆయా రాష్ట్రాల్లోని పట్టణ స్థానిక సంస్థల్లో ఏడాది పాటు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించనుంది. అంతే కాకుండా విదేశీ విద్యార్థులు ఇండియా విద్యాసంస్థల్లో చేరేందుకు ఇండ్-సాట్ పరీక్షను ప్రవేశపెడతామని నిర్మల తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఈ ఏడాది నైపుణ్యాభివృద్ధి కోసం రూ. 3వేల కోట్లకు పైగా కేటాయించారు.

ధాన్యలక్ష్మిగా గ్రామీణ మహిళ

ఎస్‌హెచ్‌జీలకు గోదాముల బాధ్యతలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక బృందాలు(ఎస్‌హెచ్‌జీ) గోదాములను నిర్మించే పథకానికి కేంద్రం రూపకల్పన చేసింది. వీటి కోసం కేంద్రమే రుణాలను అందజేస్తుంది. గోదాముల నిర్వహణ బాధ్యతను కూడా స్వయం సహాయక బృందాలకే అప్పగిస్తారు. మహిళను ధాన్య లక్ష్మిగా తీర్చిదిద్దేందుకే ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. రైతులు పండించిన పంటలను ఇక్కడ నిల్వ చేసుకోవచ్చు.

ఉపాధ్యాయులు, నర్సులకు స్పెషల్ బ్రిడ్జి కోర్సులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ఉపాధ్యాయులు, నర్సులు, పారా మెడికల్ సిబ్బందికి విదేశాల్లో భారీ డిమాండ్ ఉంది. అయితే భాషా సమస్యలు, అక్కడి పరిస్థితులకు తగ్గ నైపుణ్యం లేని కారణంగా చాలా మంది వెళ్లలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో టీచర్లు, నర్సులకు ప్రత్యేక బ్రిడ్జి కోర్సులను ప్రవేశపెట్టనున్నారు. ఆరోగ్య, నైపుణ్యాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిపుణులతో శిక్షణిస్తారు. దీనికి సంబంధించిన శిక్షణ ప్యాకేజీలను ఇప్పటికే రూపొందించారు.

దేశంలో కొత్తగా 100 విమానాశ్రయాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ఉడాన్ పథకంలో భాగంగా దేశంలో వివిధ ప్రాంతాలను వాయు మార్గాల ద్వారా అనుసంధానం చేసేందుకు కొత్తగా 100 విమానాశ్రయాలను నిర్మించనున్నారు. ఐదేళ్లలో వీటి నిర్మాణం పూర్తవుతుందని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఎయిర్ ట్రాఫిక్ పెరుగుదలలో అంతర్జాతీయ సగటుతో పోల్చితే భారతదేశం సగటు వేగంగా పెరుగుతోందని చెప్పారు.

మహిళల అభివృద్ధే లక్ష్యం!

- వివిధ పథకాలకు 28,600 కోట్లు
- యువతుల వివాహ వయసుపై టాస్క్‌ఫోర్స్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: మహిళల సాధికారత దిశగా కేంద్ర బడ్జెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మహిళలు, చిన్నారుల ఆరోగ్యం సహా అతివలు ఆర్థికంగా బలపడేందుకు అవసరమైన అన్ని చర్యలూ చేపడుతున్నట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయనున్నట్టు చెప్పారు. మహిళల అభివృద్ధే లక్ష్యంగా వివిధ పథకాలకు ఈ బడ్జెట్‌లో రూ.28,600 కోట్లు కేటాయిస్తున్నట్టు తెలిపారు. గతంలో ప్రవేశపెట్టిన 'పోషణ్ అభియాన్' కార్యక్రమం ద్వారా 0-6 ఏళ్ల చిన్నారులు, యువతులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించి, వారి ఆరోగ్యాన్ని సంరక్షించినట్టు మంత్రి వివరించారు. దాదాపు 10 కోట్ల మంది చిన్నారులు, మహిళల పోషకాహార స్థాయిలను ప్రభుత్వం సేకరించిందని, ఈ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. పోషణ్ అభియాన్‌ను మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు రూ.35వేలకోట్లు కేటాయిస్తున్నట్టు వివరించారు.

వివాహ వయో పరిమితి సవరించాలి..

యువతులకు మరిన్ని ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికాయుతంగా ముందుకు వెళ్తోందని నిర్మల వెల్లడించారు. ఈ నేపథ్యంలో యువతుల వివాహ వయో పరిమితిని మరోసారి సవరించాల్సిన అవసరం ఉందని భావిస్తున్నట్టు చెప్పారు. 1929లో తీసుకువచ్చిన శారదా చట్టాన్ని 1978లో సవరించి యువతుల వివాహ వయసును 15 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు పెంచారని, ఇప్పుడు మరోసారి దీనిపై చర్చ జరుగుతోందని తెలిపారు. ఈ క్రమంలోనే దీనిపై టాస్క్‌ఫోర్స్ వేయాలని ప్రతిపాదించినట్టు చెప్పారు.

బాలికా విద్య పుంజుకుంది ఇలా..

విద్య	బాలికలు	బాలురు
ఎలిమెంటరీ	94.32%	89.28%
సెకండరీ	81.32%	78%
హయ్యర్ సెకండరీ	59.70%	57.54%

బాలికలదే పైచేయి.. 'బేటీ పఢావో' దిగ్విజయం

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'బేటీ బచావో-బేటీ పఢావో' కార్యక్రమం దిగ్విజయంగా సాగుతోందని నిర్మల పేర్కొన్నారు. ఆడపిల్లలను విద్యకు చేరువ చేయాలనే సత్సంకల్పంతో తీసుకొచ్చిన ఈ కార్యక్రమం ఆడపిల్లల విషయంలో ప్రజల ఆలోచనా విధానాన్ని సమూలంగా మార్చివేసిందన్నారు. ఈ కార్యక్రమం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యలో బాలికల సంఖ్య అనూహ్యంగా పెరిగిందన్నారు. బాలురితో పోల్చుకుంటే బాలికల శాతమే ఎక్కువగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

కోటి కోట్ల 'ఇన్‌ఫ్రా'

6500 ప్రాజెక్టుల కార్యాచరణ సిద్ధం.. 22 వేల కోట్ల పెట్టుబడితో సర్కారు ఊతం

- రోడ్ల ప్రాజెక్టులకు రూ.1.7 లక్షల కోట్లు
- ప్రైవేటుతో కలిసి పలు మార్గాల్లో రైళ్లు
- నాలుగేళ్లలో వంద విమానాశ్రయాలు
- ప్రైవేటుతో కలిసి 5 స్మార్ట్ నగరాలు
- గ్రామాల్లో అందరికీ డిజిటల్ కనెక్టివిటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: అత్యధిక ఉద్యోగాలు కల్పించే ఇన్‌ఫ్రా రంగంపై మోదీ సర్కారు ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. కోటి కోట్ల రూపాయల పెట్టుబడిని ఈ రంగంలో ఆహ్వానించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే ఆర్థిక మంత్రి నిర్మల తాజా బడ్జెట్లో రెండు ప్రభుత్వరంగ మౌలిక సదుపాయాల ఆర్థిక సంస్థల్లో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించారు. వచ్చే ఐదేళ్లలో కోటి కోట్ల రూపాయల విలువైన 6500 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను నిర్మిస్తామన్నారు. ఇటీవలే ప్రకటించిన జాతీయ మౌలిక సదుపాయాల పైప్‌లైన్‌లో భాగంగా ఈ ప్రాజెక్టులను చేపడతామని చెప్పారు. ఈ ప్రాజెక్టులు సమాజంలోని అన్ని వర్గాల జీవన ప్రాణాలను పెంచుతాయని అన్నారు. కొత్త ప్రాజెక్టుల్లో గృహ నిర్మాణం, సురక్షిత తాగునీరు, కాలుష్యం లేని, చవుక ఇంధనం, అందరికీ వైద్యం, అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలు, ఆధునిక రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, బస్టాండ్‌లు, మెట్రోలు, గిడ్డంగులు, సాగునీటి ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ ఏడాది కేవలం రోడ్డు రవాణా ప్రాజెక్టుల్లో 1.7 లక్షల కోట్లు పెట్టనున్నట్లు తెలిపారు.

- రైల్వే భూముల్లో సోలార్ ప్యానళ్లు.
- రూ.18,600 కోట్లతో 150 కిలోమీటర్ల బెంగళూరు సబర్బన్ రవాణా ప్రాజెక్టు.
- మరిన్ని తేజస్ రైళ్లు. ముంబయి-అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు.
- ప్రైవేటు భాగస్వామ్యంతో 1150 రైళ్లు.

ఇన్‌ఫ్రాలో కీలక నిర్ణయాలు

- 2023 కల్లా ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్ హైవే పూర్తి
- 'ఉడాన్' కింద 2024 కల్లా వంద కొత్త విమానాశ్రయాల నిర్మాణం
- విద్యుత్, పునర్వినియోగ ఇంధనం కోసం 22,000 కోట్లు
- నదుల వెంట ఆర్థిక కార్యకలాపాలకు అర్ధ్ గంగ ప్రాజెక్టు
- త్వరలో చిన్న పరిశ్రమలు లాభదాయకంగా లాజిస్టిక్స్ విధానం
- పీపీపీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 5 స్మార్ట్ నగరాల నిర్మాణం
- ప్రైవేటు రంగంలో డేటా సెంటర్ పార్కులు ఏర్పాటుపై విధివిధానాలు
- ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల కోసం ప్రాజెక్టు ప్రిపరేషన్ కేంద్రం ఏర్పాటు
- యువతలోని స్టార్టప్ స్ఫూర్తిని కాపాడేందుకు ప్రభుత్వరంగ మౌలిక సదుపాయాల విభాగాల్లో వారికి అవకాశం
- జాతీయ గ్యాస్‌గ్రిడ్ 16,200 కిలోమీటర్ల నుంచి 27000 కిలోమీటర్లకు విస్తరణ
- 2350 కిలోమీటర్ల పరిమిత ప్రవేశ హైవేల నిర్మాణం
  - 2000 కిలోమీటర్లు పోర్టులను కలిపే రోడ్లు
  - 12 మార్గాల్లో కొత్తగా టోల్స్ వసూలు

బడ్జెట్ కేటాయింపులు (రూ. కోట్లలో)

హరిత క్రాంతి	కిసాన్ సించాయ్ యోజన	మధ్యాహ్న భోజనం	ఆయుష్మాన్ భారత్	అమృత్, స్మార్ట్ సిటీ	పంట బీమా పథకం
13,320	11,127	11,000	6,429	13,750	15,695

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్
ఆదివారం 2 ఫిబ్రవరి 2020
www.andhrajyothy.com

2020 బడ్జెట్

సాగు... ఇదేం బాగు?

2022 నాటికి అన్నదాతల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం! కానీ... దేశంలో రైతుల పరిస్థితి మరింత గజారిపోతోంది. 2015-18 మధ్య ఒక్క మహారాష్ట్రలోనే 12 వేల మంది అన్నదాతలు ఆత్మహత్య చేసుకున్నారు. అధికారిక గణాంకాల ప్రకారం... దేశంలో ఏటా 16వేల మంది రైతులు బలవన్మరణం పాలవుతున్నారు. అంటే... సగటున రోజుకు నలభై మంది! హే భగవాన్... రైతు కష్టం తీరేదెలా?



ప్రైవేటు భాగస్వామ్యంతో.. 150 రైళ్ల పరుగులు

పీపీపీలో 4 రైల్వేస్టేషన్ల అభివృద్ధి
పెరగనున్న తేజస్ తరహా రైళ్లు
కేంద్ర బడ్జెట్‌లో రూ. 70 వేల కోట్లు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ప్రైవేటు భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా 150 రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. గత ఏడాది ఓటాన్, పూర్తిస్థాయి బడ్జెట్లలో రైల్వేలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)ని ప్రోత్సహిస్తామని ప్రకటించిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్.. ఈ సారి బడ్జెట్‌లో 150 రైళ్లను ప్రైవేటు భాగస్వామ్యంతో నడుపుతామని తెలిపారు. తాజా బడ్జెట్‌లో రైల్వేకు రూ. 70వేల కోట్లు కేటాయించారు. దీని ప్రకారం.. పీపీపీ పద్ధతిలో నాలుగు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తారు. 'తేజస్' తరహాలో వేగంగా పరుగులు తీసే రైళ్ల సంఖ్య పెరగనుంది. ప్రధానంగా పర్యాటక కేంద్రాలకు వెళ్లే రూట్లలో ఇలాంటి ఎక్స్‌ప్రెస్‌లను నడుపుతారు. మరోవైపు రైల్వే ఆదాయాన్ని పెంచుకునేదిశలో.. పట్టాల పక్కన ఉండే రైల్వే భూముల్లో సౌరవిద్యుదుత్పత్తిని ప్రోత్సహిస్తారు.

గత ఏడాది ప్రకటించిన ముంబై-అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ ప్రాజెక్టు పనులను కొనసాగిస్తారు. 2,700 కిలోమీటర్ల మేర.. 11 వేల రైల్వే ట్రాక్‌లను విద్యుదీకరిస్తారు. గత ఏడాది ప్రకటించిన బెంగళూరు సబ్‌అర్బన్ రైల్వే ప్రాజెక్టుకు (రూ. 18,600 కోట్ల అంచనా వ్యయం).. రైల్వే పోర్టుల స్టాక్ ఈక్విటీని ప్రారంభించి.. అందులోంచి 20% మేర కేటాయింపులు చేయనున్నారు. కాగా.. గడిచిన ఏడాది కాలంలో 550 స్టేషన్లలో వై-ఫై సేవలు అందుబాటులోకి వచ్చాయని నిర్మల వెల్లడించారు. కాగా, ప్రయాణికులు, సరుకు రవాణా, ఇతరత్రా ఆదాయ మార్గాలు కలుపుకొని మొత్తం ఆదాయం రూ. 2,25,613 కోట్లుగా అంచనా వేశారు.

సాగుకు 160 లక్షల కోట్లు

పంట ఉత్పత్తుల ఎగుమతికి రైళ్లు, విమానాలు

- యువతకు చేపల పెంపకంలో భాగస్వామ్యం
- 100 కరువు పీడిత జిల్లాల్లో సమగ్ర కార్యాచరణ
- 20 లక్షల మంది రైతులకు సోలార్ పంపుసెట్లు
- మరో 15 లక్షల మందికి ఆర్థిక సాయం కూడా
- బీడు భూముల్లో సోలార్ ప్లాంట్లు.. గ్రిడ్‌కు సంధానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: పంటలు పండించుకోవడానికి సోలార్ పంపు సెట్లు! పంట ఉత్పత్తులను నిల్వ చేయడానికి గ్రామాల్లోనే గోదాములు! వాటిని ఎగుమతి చేసుకోవడానికి రైళ్లు, విమానాలు! బీడు భూముల్లోనూ సిరులు పండించుకోవడానికి సోలార్ ప్లాంట్లు! చేపల ఉత్పత్తి, ఉద్యానవనాల ప్రోత్సాహానికి కార్యాచరణ! వెరసి, వ్యవసాయాభివృద్ధికి బడ్జెట్లో మోదీ సర్కారు పెద్దపీట వేసింది. వ్యవసాయం, సాగునీరు, అనుబంధ రంగాలకు ఏకంగా రూ.1.60 లక్షల కోట్లు, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్‌కు మరో రూ.1.23 లక్షల కోట్లు కేటాయించింది. వెరసి, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి భారీగా రూ.2.83 లక్షల కోట్లను ఇచ్చింది. వ్యవసాయంలో సోలార్‌కు ప్రాధాన్యం పెంచింది. కొత్తగా నాలుగు పథకాలను ప్రకటించింది. వ్యవసాయ రుణాల లక్ష్యాన్ని 15 లక్షల కోట్లకు పెంచింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 11 శాతం పెరిగింది. ఫసల్ బీమా యోచన కింద 6.11 కోట్ల మంది రైతులకు బీమా కల్పించినట్లు వెల్లడించింది. బీడు భూములు ఉన్న రైతులు వాటిలో సోలార్ విద్యుత్తు ప్లాంట్లను పెట్టుకుని విద్యుదుత్పత్తి చేసి గ్రిడ్‌కు అమ్ముకోవచ్చు.

రైతుల కోసం కొత్తగా నాలుగు పథకాలు

రైతు సంక్షేమానికి కేంద్రం 16 సూత్రాలు..

- కేంద్రం తీసుకొచ్చిన మోడల్ అగ్రికల్చరల్ ల్యాండ్ లీజింగ్ యాక్ట్ 2016; మోడల్ అగ్రికల్చర్ ప్రొడ్యూస్ అండ్ లైవ్‌స్టాక్ మార్కెటింగ్ యాక్ట్ 2017; మోడల్ అగ్రికల్చర్ ప్రొడ్యూస్ అండ్ లైవ్‌స్టాక్ కాంట్రాక్ట్ ఫార్మింగ్ అండ్ సర్వీసెస్ ప్రొమోషన్ అండ్ ఫెసిలిటేషన్ యాక్ట్‌లను ఆమోదించిన రాష్ట్రాలకు ప్రోత్సాహం.
- దేశంలో నీటి కొరత తీవ్ర ఆందోళనకరంగా మారింది. అందుకే, 100 కరువు పీడిత జిల్లాల్లో సమగ్ర కార్యాచరణ.
- రైతులు డీజిల్‌పై ఆధారపడడాన్ని ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా, ఉత్థాన్ మహాభియాన్ (కుసుమ్) గణనీయంగా తగ్గించింది. దీంతో 20 లక్షలమంది రైతులకు సోలార్ పంపుసెట్లను కేంద్రం అందించనుంది. ఈ సెట్ల ఏర్పాటుకు మరో 15 లక్షల మంది రైతులకు సాయం చేయనుంది.
- ఎరువులను సమతుల్యంగా ఉపయోగించేలా ప్రభుత్వం ప్రోత్సహించనుంది. ప్రస్తుతం రసాయనిక ఎరువులను ప్రోత్సహించే విధానం కొనసాగుతోంది. ఈ పరిస్థితిని మార్చడానికి కొత్త విధానం తప్పనిసరి.
- దేశంలో ప్రస్తుతం 162 టన్నుల సామర్థ్యం ఉన్న కోల్డ్ స్టోరేజీలు, గోదాములు ఉన్నాయి. వాటిని నబార్డ్ జియో ట్యాగ్ చేస్తుంది. దీనికితోడు, స్వయం సహాయక సంఘాల నిర్వహణలో గ్రామానికో గోదాము రానుంది.
- తక్కువ సాగునీరు, సరైన ఎరువు వినియోగించడంపై రైతులకు సహకరించడానికి ప్రత్యేక చర్యలు
- తొందరగా పాడైపోయే పదార్థాల రవాణాకు రైల్వే శాఖ కొత్తగా కిసాన్ రైలును ప్రవేశపెడుతుంది.
- జాతీయ, అంతర్జాతీయ రూట్లలో పౌర విమానయాన శాఖ కొత్తగా కిసాన్ ఉడాన్ పథకాన్ని ప్రవేశపెడుతుంది.
- ఆహార ధాన్యాల కంటే ఉద్యానవన పంటల ఉత్పత్తి ఎక్కువైంది. అందుకే, ఉద్యానవన పంటలను ప్రోత్సహించడానికి రాష్ట్రాలకు ప్రోత్సాహం. 'ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి' విధానం అమలు.
- గోదాముల నిర్మాణానికి సమీకృత పెట్టుబడి విధానం. గోదాములను, ఈనామ్‌ను సమీకృతం చేసేలా చర్యలు. బ్లాక్, మండల స్థాయిలో పీపీపీ పద్ధతిలో గోదాముల నిర్మాణానికి చర్యలు.
- జైవిక్ ఖేతి పోర్టల్‌ను మరింత బలోపేతం చేస్తారు.
- నబార్డ్ రీఫైనాన్స్ పథకం మరింత విస్తరిస్తారు. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీలు), సహకార సంస్థలను కూడా దీని పరిధిలోకి తీసుకొస్తారు.
- పశువులకు సోకే వ్యాధుల నివారణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- పాల ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపు.. 108 మెట్రిక్ టన్నులకు పెంపునకు లక్ష్యం
- 2 లక్షల టన్నుల మేరకు చేపల ఉత్పత్తి పెంపు
- సాగర మిత్ర పథకం కింద చేపల పెంపకంలో యువతకు భాగస్వామ్యం.

రైతుల కోసం కృషి ఉడాన్

విమానాల్లో పంట ఉత్పత్తుల తరలింపు

మెరుగైన ధరల కోసం రైతులు తమ పంట ఉత్పత్తులను వేర్వేరు ప్రాంతాలకు తరలించడం కోసం కేంద్రం కృషి ఉడాన్ అనే పథకాన్ని ప్రకటించింది. దీని ద్వారా రైతులు తమ ఉత్పత్తులను విమానాల్లో తక్కువ ఖర్చుతో, వేగంగా తరలించవచ్చు. ఈ పథకాన్ని పౌర విమానయాన శాఖ అమలు చేయనుంది. అంతర్జాతీయ రూట్లలో కూడా ఈ విమానాలను నడపనున్నారు. ఈ పథకం ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలకు మేలు చేస్తుందని నిర్మలా సీతారామన్ చెప్పారు.

లక్ష పంచాయతీల 'నెట్'సంధానం

భారత్‌నెట్ ద్వారా 2020-21 ఆర్థిక సంవత్సరంలో లక్ష గ్రామ పంచాయతీలను అనుసంధానం చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.6 వేల కోట్లు కేటాయించారు. వేగంగా డిజిటల్ సేవలు అందించడమే లక్ష్యమని నిర్మల పేర్కొన్నారు.

జల జీవన్‌కు 'జీవ కళ'

రూ.3.6 లక్షల కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 01: 'జల జీవన్ మిషన్' పథకానికి కేంద్రం రూ.3.6 లక్షల కోట్ల భారీ బడ్జెట్ కేటాయించింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో జల జీవన్ కింద రూ.11,500 కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ 'హర్ ఘర్ నల్ సే జల్' అని వాగ్దానం చేసినట్లు 2024 నాటికి గ్రామాల్లో 18 కోట్ల ఇళ్లకు నల్లా కనెక్షన్ ఇస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50% చొప్పున వాటా భరిస్తాయన్నారు. శుద్ధమైన తాగు నీరు, పారిశుధ్యంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రధాన దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. నీటి కొరత కలిగిన 100 జిల్లాలను గుర్తించి ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. 10 లక్షల కంటే ఎక్కువ జనాభా గల పట్టణాల్లో స్థానిక నీటి వనరులను మెరుగు పరచడం, జల శుద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని చెప్పారు. జలశక్తి మంత్రిత్వ శాఖకు రూ.30,478 కోట్లు కేటాయించారు. గతేడాదితో పోలిస్తే ఈ సారి 7.84% ఎక్కువ కేటాయించారు.

మన భారతం



బడ్జెట్లో నాకేంటి..?

సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్.. ప్రధాని మోదీ తరుచూ ప్రవచించే నినాదం. దీన్నే బడ్జెట్లో మూడు నాలుగుమార్లు వల్లెవేశారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. అసలు వివిధ వర్గాలకు ఆమె విదిల్చినదేమిటి? ఎంత? స్థూలంగా ఆమె చెప్పిందేమిటి..?

యువత.. ఉపాధే సవాల్

వీళ్లకు ఉపాధి కల్పించలేకపోతే సమాజంలో అశాంతి తప్పదు. నిర్మాణ, నిర్వహణ, మౌలిక సౌకర్యాల కల్పనా రంగంలో కోటి కోట్లు పెడతామని ప్రభుత్వం చెబుతోంది. ఈ ఏడాది లక్ష కోట్లకు పైనే వెచ్చిస్తానని చెబుతున్నా పెట్టుబడుల ఉపసంహరణ డబ్బులు వస్తేనే అది సాధ్యమౌతుంది. 2030 నాటికి అతి పెద్ద వర్కింగ్ ఏజ్ జనాభా భారత్‌లోనే ఉండబోతోంది. వీరందరికీ ఉపాధి సవాలే!

విద్యార్థి.. సరైన విద్య

రేపటితరం. దేశ భవిష్యత్తు వీరి చేతుల్లోనే ఉంది. వీరికి సరైన విద్య అందించేందుకు కొత్త విద్యా విధానాన్ని ప్రతిపాదించారు. ఉన్నత విద్యలో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతించారు. ఉన్నత విద్యా సంస్థల్లో డిగ్రీ, డిప్లొమా కోర్సులకు అప్రెంటిస్‌షిప్ ప్రతిపాదించారు. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఏడాదిపాటు స్థానిక సంస్థల్లో పని ఇస్తారు.

మహిళ.. సమానంగా

ఆకాశంలో సగమే కానీ అవకాశాల్లో మాత్రం కాదు. చట్టం ముందు కూడా అసమానురాలే. మహిళ వివాహ వయసును పురుషులతో సమానంగా పెంచే విషయమై ప్రభుత్వం యోచిస్తోంది. టాస్క్‌ఫోర్స్‌ను వేస్తోంది. మహిళాభ్యున్నతి పథకాలకు 14 శాతం అధికంగా రూ 28,600 కోట్లు కేటాయించారు. బాలికల నుంచి మహిళ దాకా వివిధ వయస్సుల వారి సంక్షేమం కోసం నిధులు పెంచారు.

వేతనజీవి.. నుయ్యి గొయ్యి

చచ్చినట్లు పన్నుకట్టే అభాగ్యుడు తనే. ఈ బడ్జెట్లో తనకేమీ ఒరగలేదు. ఆదాయపు పన్నుపై పాత విధానమా లేక కొత్త విధానమా అన్నది తానే తేల్చుకోవాలి. పాత విధానాన్ని కొనసాగిందల్చుకుంటే అనేక రకాల మినహాయింపులు కొనసాగుతాయి. కొత్త విధానమైతే అవేవీ ఉండవు. ఏడు రకాల పన్ను శ్లాబులు ప్రకటించారు. 5లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి పన్ను ఉండదు. 5-7.5 లక్షలైతే 10 శాతం, 7.5-10 లక్షలైతే 15 శాతం... ఇలా!

రైతు.. పేరుకే రాజు

2022కల్లా రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వ్యవసాయ రుణాలు 15 లక్షల కోట్లకు(11శాతం) పెంచుతామన్నారు. కృషి ఉడాన్, కృషి రైల్ పేరిట రైలు, విమాన మార్గాల ద్వారా ఉత్పత్తుల రవాణాకు అవకాశం కల్పిస్తామన్నారు. ఉద్యాన పంటల ఎగుమతి, మార్కెటింగ్ పెంచడానికి వన్ ప్రొడ్యూస్ వన్ డిస్ట్రిక్ట్ పథకాన్ని ప్రకటించారు. వ్యవసాయంలోని వివిధ విభాగాలకు నామమాత్రపు కేటాయింపులే చేశారు.

వ్యాపారి.. రెడీ స్టార్ట్

వ్యాపారులను దొంగల్లాచూసి పెద్దనోట్లు రద్దు చేసిన ప్రభుత్వం ఇప్పుడిప్పుడే వారి విలువ తెలుసుకుంటోంది. యువ వ్యాపారవేత్తలను ప్రోత్సహించడానికి లైసెన్సుల జారీకి ఇన్వెస్ట్‌మెంట్ సెల్ ఏర్పాటు చేస్తోంది. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే స్టార్టప్‌లకు ఊతమిస్తోంది.. మాంద్యంలో వ్యాపారులకు అండగా నిలవడమే ఇప్పుడు కీలకం.

పురాతన నగరాల పంచతంత్రం!

దేశంలోని ఐదు పురాతన ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. హర్యానాలోని రాఖీగఢ్, యూపీలోని హస్తినాపుర్, గుజరాత్‌లోని ధోలావీరా, తమిళనాడులోని అడిచనల్లూర్, అసోంలోని శివసాగర్‌లోని కట్టడాలను అభివృద్ధి చేయనున్నట్లు ఆమె ప్రకటించారు.



రాఖీగఢ్: హర్యానాలోని హిసార్ జిల్లాలో ఉన్న గ్రామం. వాయవ్య ఢిల్లీకి ఇది 150 కిలోమీటర్ల దూరంలో ఉంది. క్రీస్తు పూర్వం 2600-1900 నాటి సింధు లోయ నాగరికతకు సంబంధించి అవశేషాలు కలిగిన ప్రాంతం.

హస్తినాపుర్: ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలోని పట్టణం. మహాభారత్, హిందూ పురాణ ఇతిహాసాలలో కురువంశపు రాజధాని. నాటి సాంస్కృతిక వైభవానికి ప్రతీక.

ధోలావీరా: గుజరాత్‌లోని కచ్ జిల్లాలోని పురాతన ప్రాంతం. హరప్పన్ ప్రాంతాలలో అతిపెద్ద ఐదో నగరం ఇది. సింధూ లోయలోని పౌరజీవన శిథిలాలు ఇక్కడ కనిపిస్తాయి.

అడిచనల్లూర్: తమిళనాడులోని తుత్తుకూడి జిల్లాలో ఉంది. 3800 ఏళ్ల నాటి మానవ కళేబరాలు ఇక్కడ భారీగా బయటపడ్డాయి. అవన్నీ తమిళ్, ఆగ్నేయాసియా, తూర్పుఆసియా, మధ్యప్రాచ్యం ప్రాంతాలకు చెందినవిగా గుర్తించారు.



శివసాగర్: అసోంలోని శివసాగర్ జిల్లా కేంద్రం. ఈ నగరానికి మధ్యలో ఉన్న ఒక సరస్సు పేరే శివసాగర్. అహోంలు పాలించిన ప్రాంతం. 1699-1788 కాలంలో అహోంల రాజధాని. ఆనాటి ఆనవాళ్లకు సంబంధించిన అనేక కట్టడాలు ఇక్కడ బయటపడ్డాయి.

ఆంధ్రజ్యోతి
విజయవాడ
ఆదివారం 2 ఫిబ్రవరి 2020
andhrajyothibusiness@gmail.com

2020 బడ్జెట్ 20

● దెయ్యంలా ద్రవ్యోల్బణం

'వదలకుండా వెంటాడుతున్న ద్రవ్యోల్బణంతో ఆర్థికాభివృద్ధికి విఘాతం'... అని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వాపోయారు. ప్రస్తుతం కూరగాయల ద్రవ్యోల్బణం 26 శాతం, పప్పు దినుసుల ద్రవ్యోల్బణం 11 శాతంగా నమోదైంది. సబ్సిడీలేని వంటగ్యాస్ సిలిండర్ ధర ఆరు నెలల్లో రూ.140 వరకు పెరిగింది. అంతర్జాతీయ పరిణామాల కారణంగా పెట్రో ధరలూ పెరుగుతున్నాయి. దీనిని ప్రభుత్వం ఎలా కట్టడి చేస్తుంది? ఏ సంస్కరణలు తీసుకొస్తుంది?



పబ్లిక్ ఇష్యూకు ఎల్ఐసీ

వాటాలు విక్రయించనున్న ప్రభుత్వం

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగంలోని భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) స్టాక్ మార్కెట్లో లిస్టవుతుందంటూ కొంతకాలంగా వస్తున్న ఊహాగానాలు నిజమయ్యాయి. ఎల్ఐసీని స్టాక్ మార్కెట్లో నమోదు చేయనున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారంనాడు ప్రకటించారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా నిధులు సమీకరించే ప్రయత్నాల్లో భాగం గా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ద్వారా ఎల్ఐసీలో ఉన్న వాటాలో కొంత భాగాన్ని విక్రయించాలని ప్రభుత్వం ప్రతిపాదిం చిందన్నారు. లిస్టింగ్ ద్వారా కంపెనీల్లో ఆర్థిక క్రమశిక్షణ పెరుగుతుందని, ఆర్థిక మార్కెట్లలోకి ప్రవేశించే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. సంపద సృష్టిలో రిటైల్ ఇన్వెస్టర్లు భాగస్వాములయ్యే అవకాశం లభిస్తుందన్నారు. ఎల్ఐసీలో వాటా విక్రయ ప్రతిపాదన 2020-21 బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ చేసిన అతిపెద్ద ప్రకటనగా చెప్పుకోవచ్చు. అయితే ఎల్ఐసీలో ఎంత వాటాను ఎప్పటి వరకు విక్రయించాలనుకుంటున్నది మాత్రం ఆమె వెల్లడించలేదు.

తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ద్వారా ఎల్ఐసీలో వాటాలను విక్రయించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను ఆ సంస్థ తీవ్రంగా ఉద్యోగ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ప్రభుత్వ ఆలోచన జాతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉందని ఉద్యోగ సంఘ నేత ఒకరు తెలిపారు. దేశ ఆర్థిక వృద్ధికి ఎల్ఐసీ ఎంతగానో దోహదపడిందన్నారు.

ఇలాంటి సంస్థలో ప్రభుత్వ వాటాను విక్రయించడం వల్ల దేశ ఆర్థిక సార్వభౌమత్వానికే ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం వాటా విక్రయం విషయంలో మరింత ముందుకు వెళితే దేశవ్యాప్తంగా ఉద్యోగ సంఘాలు నిరసన ప్రదర్శనలు చేపడతామన్నారు. ఎల్ఐసీలో వాటా విక్రయం వల్ల కోట్లాది మంది పాలసీదారులపైనా ప్రభావం ఉంటుందని ఆయన ఆరోపించారు.

ఉద్యోగ సంఘాల వ్యతిరేకత

- ఎల్ఐసీ చట్టం ద్వారా 1956 సంవత్సరంలో ఎల్ఐసీ ఏర్పాటైంది. ఇందులో ప్రభుత్వానికి 100 శాతం వాటా ఉంది. ఇతర బీమా కంపెనీల మాదిరిగానే ఎల్ఐసీ కూడా భారతీయ బీమా రంగ నియంత్రణ, అభివృద్ధి సంస్థ (ఐఆర్డీఏఐ) పరిధిలోకే వస్తుంది
- ప్రస్తుతం ఎల్ఐసీ దేశంలో అతిపెద్ద బీమా సంస్థ
- 2019 ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు ఎల్ఐసీ వసూలు చేసిన నూతన ప్రీమియం మొత్తం రూ.1.37 లక్షల కోట్లు. క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చితే వృద్ధి 45.5 శాతం
- ప్రీమియం పరంగా 2019 డిసెంబరు నాటికి ఎల్ఐసీ మార్కెట్ వాటా 70.52 శాతంగా ఉంది
- 2009 నుంచి 2019 వరకు పెట్టుబడుల ద్వారా వచ్చిన ఆదాయంలో 291 శాతం వృద్ధి నమోదైంది
- 2018-19లో పెట్టుబడుల ద్వారా ఆదాయం రూ.2,21,573 కోట్లుగా ఉంది
- 2018-19లో ఎల్ఐసీ పెట్టుబడులు రూ.29.84 లక్షల కోట్లు. ఇందులో సెక్యూరిటీల వాటా రూ.28.3 లక్షల కోట్లు, రుణాల వాటా రూ.1.17 లక్షల కోట్లు (పాలసీ రుణాలు, మార్ట్‌గేజ్ రుణాలు సహా)గా ఉంది
- 2018-19లో ఈక్విటీ మార్కెట్లో ఎల్ఐసీ రూ.68,620 కోట్ల పెట్టుబడి పెట్టింది.
- 2019-20 ప్రథమార్ధంలో ఈక్విటీ మార్కెట్లో ఎల్ఐసీ పెట్టుబడి సుమారు రూ.33,500 కోట్లుగా ఉంది
- ఎల్ఐసీని పబ్లిక్ ఇష్యూకు తీసుకువెళ్లాలంటే ఎల్ఐసీ చట్టంలో ప్రభుత్వం సవరణలు చేయాల్సి ఉంటుంది. ఐపీఓకు పార్లమెంట్ అనుమతి అవసరం. ఆ తర్వాత ఎల్ఐసీ బోర్డు, ఐఆర్డీఏఐ అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది
- ఎల్ఐసీ మొత్తం ఆస్తులు 2018-19లో అంతకు ముందు ఆర్థిక సంవత్సరంతో పోల్చితే దాదాపు 9 శాతం పెరిగి రూ.36.11 లక్షల కోట్లకు చేరాయి
- 2018-19లో మొత్తం ప్రీమియం ఆదాయం 6 శాతం పెరిగి రూ.3.37 లక్షల కోట్లకు చేరింది
- మొత్తం ఆదాయం (పెట్టుబడులు సహా) 7 శాతం పెరిగి రూ.5.6 లక్షల కోట్లకు చేరుకుంది
- క్లెయిమ్‌లు 26.6 శాతం పెరిగి రూ.2.5 లక్షల కోట్లకు చేరాయి
- 2019 ఆర్థిక సంవత్సరంలో ఎన్‌పీఏల కోసం రూ.23,760 కోట్లు కేటాయించారు
- 2019 మార్చినాటికి పెయిడ్‌అప్ క్యాపిటల్ రూ.100 కోట్లుగా ఉంది

అతిపెద్ద లిస్టెడ్ కంపెనీగా..

మార్కెట్ విలువ రూ.8-10 లక్షల కోట్లు

బీమా రంగ దిగ్గజం ఎల్ఐసీ దేశంలోనే అతిపెద్ద కంపెనీగా ఆవిర్భవించనున్నట్టు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. లిస్టింగ్‌లో మార్కెట్ విలువ రూ.8-10 లక్షల కోట్ల వరకు ఉండవచ్చని అంటున్నారు. ఎల్ఐసీ ఐపీఓ 'దశాబ్దకాలపు ఐపీఓ'గా నిలువనుందని చెబుతున్నారు. "లిస్టింగ్ రోజే ఎల్ఐసీ మార్కెట్ క్యాపిటలైజేషన్‌పరంగా దేశంలో అతిపెద్ద కంపెనీగా ఆవిర్భవించే అవకాశం ఉంది. నిర్వహణలోని ఆస్తుల పరంగా (ఏయూఎం) ఎల్ఐసీ అతిపెద్ద కంపెనీగా ఉంది" అని ఐసీఐసీఐ డైరెక్ట్ ఎనలిస్టు కాజల్ గాంధీ పేర్కొన్నారు. నిర్వహణలోని ఆస్తులు, లాభాలు కీలకమైన అంశాలన్నారు. ప్రభుత్వరంగ కంపెనీ అయినందు వల్ల ప్రైవేటు కంపెనీతో పోల్చితే వాల్యుయేషన్‌లో కాస్త వ్యత్యాసం ఉండవచ్చని చెప్పారు. 25-30 శాతం ఏయూఎంతోనూ కంపెనీ విలువ దాదాపు రూ.8-10 లక్షల కోట్లు ఉండవచ్చన్నారు.

"ఎల్ఐసీ ఐపీఓ ఈ బడ్జెట్‌లో హైలైట్‌గా చెప్పుకోవచ్చు. దేశీయ క్యాపిటల్ మార్కెట్‌కు ఇది సౌదీ అరామ్కో లిస్టింగ్ లాంటిది. ఈ ఐపీఓ ఈ దశాబ్ద కాలపు ఐపీఓగా నిలుస్తుంది" అని అసోసియేషన్ ఆఫ్ నేషనల్ ఎక్స్ఛేంజెస్ మెంబర్స్ ఆఫ్ ఇండియా (ఏఎన్ఎంఐ) ప్రెసిడెంట్ విజయ్ భూషణ్ అన్నారు. ప్రస్తుతం సౌదీ అరామ్కో విలువ 11,782 కోట్ల డాలర్లుగా ఉంది. గత డిసెంబరులో ఇది సౌదీ స్టాక్ ఎక్స్ఛేంజీలో నమోదైంది.

"కార్పొరేట్ పాలనా, పారదర్శకతకు ఎల్ఐసీ ఐపీఓ అనేది ఎంతో అనుకూలమైనది. ప్రభుత్వం నిధులు సమీకరించేందుకు ఇదొక మార్గమవుతుంది" అని ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఎండీ కృష్ణ కుమార్ కర్వా తెలిపారు.

"ఎల్ఐసీ స్టాక్ మార్కెట్లో నమోదు అవుతుందంటూ వస్తున్న ఊహాగానాల పట్ల ఆర్థిక మంత్రి స్పష్టతనిచ్చారు. 2020-21లో రానున్న ఈ ఇష్యూ ద్వారా ద్రవ్య లోటును తగ్గించుకోవడానికి అవసరమైన నిధులు ప్రభుత్వానికి సమకూరే అవకాశం ఏర్పడుతుందని సాంకో సెక్యూరిటీస్ సీఈఓ జిమీత్ మోదీ తెలిపారు.

డీడీటీకి మంగళం

ఇకపై డివిడెండ్ అందుకున్న వారిపైనే పన్ను

ప్రభుత్వ నిర్ణయంపై మార్కెట్లో మిశ్రమ స్పందన

కంపెనీలపై డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ టాక్స్ (డీడీటీ)ను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇకపై డివిడెండ్ అందుకున్న వారే తమకు వర్తించే రేటుకు అనుగుణంగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కంపెనీలపై డీడీటీని ఎత్తివేయడం ద్వారా ప్రభుత్వ వార్షికాదాయానికి రూ.25,000 కోట్ల మేర గండిపడవచ్చని అంచనా.

"భారత ఈక్విటీ మార్కెట్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చడంతోపాటు మార్కెట్లోని చిన్న మదుపరులకు ఊరట కల్పించేందుకు డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ టాక్స్ (డీడీటీ)ని తొలగించి సంప్రదాయ డివిడెండ్ పన్ను విధానాన్నే అనుసరించాలని ప్రతిపాదిస్తున్నా. కొత్త విధానంలో కంపెనీలు డీడీటీ చెల్లించాల్సిన అవసరం ఉండదు. వాటాదారులు అందుకున్న డివిడెండ్‌పైన మాత్రం వారికి వర్తించే రేటుకు అనుగుణంగా పన్ను విధించడం జరుగుతుంద"ని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ప్రస్తుత డీడీటీ విధానంలో ఇన్వెస్టర్లపై పన్ను భారం పెరగుతోందన్నారు. అంతేకాదు, భారత్‌లో చెల్లించే డీడీటీపై విదేశీ ఇన్వెస్టర్లలో చాలా మందికి తమ స్వదేశంలో పన్ను మినహాయించుకునే అవకాశం లేదని, దాంతో వారికి ఈక్విటీ పెట్టుబడులపై లభించే ప్రతిఫలాలు తగ్గుతున్నాయని మంత్రి అన్నారు. కాబట్టి, భారత విభాగం నుంచి డివిడెండ్ పొందే హోల్డింగ్ కంపెనీలకు పన్ను మినహాయించుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.

డీడీటీ

రద్దుతో భారత కార్పొరేట్ పన్ను పునర్వ్యవస్థీకరణ పూర్తయినట్లయింది. తద్వారా భారత్ పెట్టుబడులకు ప్రపంచంలోని అత్యంత ఆకర్షణీయ గమ్యంగా మారింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో భారత కంపెనీల్లో పెట్టుబడులు కలిగిన విదేశీ ఇన్వెస్టర్లకు తమ వాటాపై ప్రతిఫలాలు గణనీయంగా పెరగనున్నాయి.

- సుధీర్ కపాడియా, ఈవై ఇండియా

ప్రస్తుతమిలా..

ప్రస్తుత విధానంలో కంపెనీలు తమ వాటాదారులకు చెల్లించే డివిడెండ్‌పై 15 శాతం డీడీటీతోపాటు సర్‌చార్జీ, సెస్సు కలిపి మొత్తం 20.35 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కంపెనీలు తమ లాభాలపై చెల్లించాల్సిన కార్పొరేట్ పన్నుకు ఇది అదనం. ఇక వాటాదారుల విషయానికొస్తే, ఏటా రూ.10 లక్షల వరకు డివిడెండ్ ఆదాయంపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అంతకుమించితే, 10 శాతం పన్ను (సూపర్ రిచ్ డివిడెండ్ టాక్స్) చెల్లించాల్సి ఉంటుంది.

కంపెనీలకు మోదం.. బడా ఇన్వెస్టర్లకు ఖేదం

డీడీటీ రద్దుపై మార్కెట్ వర్గాల్లో స్పందన మిశ్రమంగా ఉంది. ఈ నిర్ణయం బడా కార్పొరేట్ కంపెనీలు, బహుళ జాతి కంపెనీలకు లాభమని.. కంపెనీ ప్రమోటర్లు, బడా ఇన్వెస్టర్లపైన మాత్రం అదనపు భారం పడనుందని పన్ను విశ్లేషకులంటున్నారు. పెద్ద ఇన్వెస్టర్లపై పన్ను భారం 43 శాతం వరకు పెరగవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు. అంతేకాదు, దేశీయ కంపెనీల కంటే విదేశీ ఇన్వెస్టర్లు, ఎంఎన్ సీలకే అధిక లబ్ధి చేకూరనుందంటున్నారు.



స్టార్టప్‌లకు భారీ ఊరట

స్టార్టప్‌ల వృద్ధికి ప్రోత్సాహకరంగా పన్ను రాయితీలతోపాటు బడ్జెట్లో పలు ప్రకటనలు చేశారు. ఆ వివరాలు..

- స్టార్టప్‌లు ఉద్యోగులకు కల్పించే ఎంప్లాయిస్ స్టాక్ ఆప్షన్స్ (ఈఎస్ఓపీ)పై పన్నును 5 ఏళ్లు లేదా ఉద్యోగి షేర్లను విక్రయించేవరకు లేదా కంపెనీని వీడే వరకు (ఏది ముందైతే అది) వాయిదా వేసింది. స్టార్టప్‌ల బడ్జెట్ డిమాండ్లలో ఇదే అతి ముఖ్యమైనది. ప్రభుత్వ ప్రకటనతో స్టార్టప్ వర్గాలు సంతోషం వ్యక్తం చేశాయి. సాధారణంగా స్టార్టప్‌లు తొలినాళ్లలో నిపుణులను ఆకర్షించేందుకు, ప్రతిభావంతులు సంస్థను వీడకుండా ఉండేందుకు ఉద్యోగులకు వేతన ప్యాకేజీలో భాగంగా ఈఎస్ఓపీని ఆఫర్ చేస్తుంటాయి.
- రూ.25 కోట్ల వరకు టర్నోవర్ కలిగిన అర్హులైన స్టార్టప్‌లు ఏడేళ్లలో వరుసగా మూడు మదింపు సంవత్సరాలపాటు 100 శాతం లాభాలకు పన్ను మినహాయింపు కల్పించారు.
- బడా స్టార్టప్‌ల టర్నోవర్ పరిమితిని సైతం రూ.25 కోట్ల నుంచి రూ.100 కోట్లకు పెంచారు. వీటికి 100 శాతం మినహాయింపు వెసులుబాటు అందుబాటులో ఉండే కాలపరిమితిని 7 ఏళ్ల నుంచి 10 ఏళ్లకు పెంచారు.
- తొలి దశ స్టార్టప్‌లకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు సీడ్ ఫండ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

డిజిన్వెస్ట్‌మెంట్‌తో రూ.2.10 లక్షల కోట్లు

2020-21కి భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్న సర్కారు

ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ (డిజిన్వెస్ట్‌మెంట్) ద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరం (2020-21) రూ.2.10 లక్షల కోట్లు సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వచ్చేసారి ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో వాటాల విక్రయం ద్వారా రూ.90,000 కోట్ల వరకు లభిస్తాయని మోదీ సర్కారు అంచనా వేస్తోంది. తద్వారా లక్ష్యాన్ని చేరుకోవచ్చని భావిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ), ఐడీబీఐ బ్యాంక్‌లోని వాటాను విక్రయించనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ప్రస్తుతం ఎల్ఐసీలో కేంద్ర ప్రభుత్వానికి 100 శాతం వాటా ఉంది. ఇక ఐడీబీఐ బ్యాంక్‌లో కేంద్రానికి 46.5 శాతం, ఎల్ఐసీకి 51 శాతం వాటా ఉంది. ఎల్ఐసీ మార్కెట్ లిస్టింగ్, ఐడీబీఐ బ్యాంక్‌లో వాటా విక్రయం ద్వారా వచ్చేసారి డిజిన్వెస్ట్‌మెంట్ ఆదాయ లక్ష్యానికి చేరుకోగలుగుతామని ఆర్థిక కార్యదర్శి రాజీవ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. కొన్ని బడా పీఎస్‌యూల్లో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి సమకూరనున్న ఆదాయం డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యాల సాధనకు దోహదపడుతుందని దీపం కార్యదర్శి తుహిన్ కాంత పాండే అన్నారు.

ఎయిర్ ఇండియా బిడ్డింగ్ కోసం ఇప్పటికే ఆసక్తి వ్యక్తీకరణలు కోరడం జరిగిందని, బీపీసీఎల్ కోసం త్వరలోనే బిడ్లను ఆహ్వానిస్తామని ఆయన చెప్పారు. 2020-21లో భారీగా సమకూరనున్న డిజిన్వెస్ట్‌మెంట్ ఆదాయం ద్రవ్యలోటు లక్ష్య సాధనకు దోహదపడనుందని బడ్జెట్ అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వచ్చేసారి ద్రవ్య లోటును జీడీపీలో 3.5 శాతానికి కట్టడి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సర లక్ష్యం కుదింపు

రెండేళ్ల తర్వాత మోదీ సర్కారు మళ్లీ డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2019-20)లో డిజిన్వెస్ట్‌మెంట్ ద్వారా రూ.1.05 లక్షల కోట్లు సమకూరుతాయని గత బడ్జెట్లో అంచనా వేశారు. కానీ, ఇప్పటివరకు సమకూరింది రూ.18 వేల కోట్లే. ప్రతికూల మార్కెట్ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది డిజిన్వెస్ట్‌మెంట్ అంచనాను రూ.65,000 కోట్లకు కుదించారు.

ఎంఎస్ఎంఈలకు చేయూత

రూ.5 కోట్ల టర్నోవర్ వరకు నో ఆడిట్

కీలకమైన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా కంపెనీ (ఎంఎస్ఎంఈ)లకు చేయూత కోసం ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో కొన్ని ప్రత్యేక చర్యలు ప్రకటించారు. ఆడిటింగ్ పరిధిలోకి వచ్చే ఎంఎస్ఎంఈల వార్షిక టర్నోవర్ పరిమితిని రూ.కోటి నుంచి రూ.5 కోట్లకు పెంచారు. ఇంకా ఈ సంస్థలపై నిబంధనల పాటింపు భారం తగ్గించేందుకు కొన్ని ప్రత్యేక చర్యలు ప్రకటించారు.

ఎలక్ట్రానిక్స్ 'తయారీ'కి కొత్త పాలసీ

దేశంలో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాల తయారీతోపాటు సెమీకండక్టర్ ప్యాకేజింగ్‌ను ప్రోత్సహించేందుకు కొత్త పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు బడ్జెట్లో ప్రకటించారు. భారత్‌ను ఎలక్ట్రానిక్స్ తయారీకి గ్లోబల్ హబ్‌గా మార్చడంతోపాటు దేశంలో భారీగా ఉద్యోగాలను సృష్టించే ప్రయత్నాల్లో భాగంగా ప్రభుత్వం కొత్త పథకాన్ని తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఇదే పథకానికి అవసరమైన మార్పులు చేసి వైద్య పరికరాల తయారీ రంగానికి వర్తింపజేయనున్నట్లు వెల్లడించారు.

బ్యాంకు డిపాజిట్లపై బీమా కవరేజీ రూ.5 లక్షలకు పెంపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: బ్యాంకు డిపాజిట్లపై బీమా కవరేజీని రూ.లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ప్రస్తుతం బ్యాంకులు విఫలమైన పక్షంలో ప్రజలు దాచుకున్న సొమ్ములో రూ.లక్ష మాత్రమే తిరిగి చేతికందుతోంది. మిగతా సొమ్ము నష్టపోతున్నారు. పీఎంసీ బ్యాంకు పతనం తర్వాత డిపాజిట్ల భద్రత చర్చనీయాంశమైంది. బీమా సదుపాయం పరిమితిని పెంచాలన్న డిమాండ్ బలంగా వినిపించింది. ఎస్‌బీఐ విశ్లేషణ ప్రకారం దేశంలో 61 శాతం డిపాజిట్ ఖాతాలు రూ.లక్ష లోపువే. 70 శాతం రూ.2 లక్షల కంటే తక్కువవి. 98.2 శాతం రూ.15 లక్షలకు మించలేదు. డీఐసీజీసీ చట్టం (1961) కింద డిపాజిట్లకు బీమా వర్తింపజేస్తున్నారు. దీన్ని రూ.5 లక్షలకు పెంచడం చిన్న డిపాజిటర్లలో నమ్మకాన్ని పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు.

ఆశలపై నీళ్లు!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం మధ్యాహ్నం 11 గంటలకు లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తన రికార్డును తానే తిరగరాస్తూ సుదీర్ఘంగా 2.41 గంటలపాటు ప్రసంగించారు. చివరకు, ఓపిక సన్నగిల్లడంతో ప్రసంగాన్ని పూర్తి చేయకుండానే ముగించారు. ఏకంగా 160 నిమిషాలపాటు ప్రసంగించినా.. ఏ వర్గాన్నీ ఆర్థిక మంత్రి సంతృప్తిపరచలేకపోయారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు ఆశించిన ప్రయోజనాలు ఏమీ బడ్జెట్లో లేవు. మహిళలు.. వృద్ధులు.. నిరుద్యోగులు.. ఇలా అన్ని వర్గాలనూ బడ్జెట్ నిరాశ పరిచింది. ఆరోగ్య సంరక్షణకు కేటాయింపులు స్వల్పంగానే పెరిగాయి. ప్రభుత్వం కేటాయించిన రూ.60 వేల కోట్లు ఏమాత్రం సరిపోవని ఆరోగ్య సంరక్షణ నిపుణులు అంటున్నారు. స్టాక్ మార్కెట్ ఏకంగా ఒక దశలో 1000 పాయింట్లకుపైగా పడిపోయిందంటే బడ్జెట్ ప్రభావాన్ని అర్థం చేసుకోవచ్చు. రాబోయే ఐదేళ్లలో వంద లక్షల కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ప్రకటించినా.. ఆ రంగానికి చెందిన ఎల్అండ్‌టీ, ఎన్‌సీసీ వంటి కంపెనీల షేర్ల ధరలు పడిపోయాయి. దేశంలో ఆటోమొబైల్ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. తయారీ యూనిట్లే మూత పడుతున్నాయి. ఈ బడ్జెట్‌పై ఆటోమొబైల్ రంగం ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ, ఆ రంగానికి ఎలాంటి ప్రత్యక్ష ప్రయోజనాలను ప్రకటించలేదు. పాత వాహనాల తొలగింపునకు ప్రోత్సాహకాలు, డీజిల్ బస్సులకు కేటాయింపులు, లిథియం అయాన్ బ్యాటరీలకు కస్టమ్స్ సుంకం రద్దు వంటి ఉపశమనాలను డిమాండ్ చేసినా.. కేంద్రం పట్టించుకోలేదు. ఆస్పిరేషనల్ ఇండియా, ఎకనామిక్ డెవలప్‌మెంట్, కేరింగ్ సొసైటీ వంటి పెద్ద పెద్ద నినాదాలు ఇచ్చినా.. వాటిని నెరవేర్చడానికి వ్యూహాలను, విధాన నిర్ణయాలనూ ప్రకటించలేదు. సేవా రంగానికి సంబంధించి ఎగుమతులను వేగవంతం చేయడంపై దృష్టి సారించలేదు. పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ)ని పట్టించుకోలేదు. దేశానికి పెను సవాలుగా మారిన ద్రవ్య లోటు సమీప భవిష్యత్తులో తగ్గే అవకాశాలు లేవు. ఆర్బీఐ నుంచి ప్రభుత్వం రూ.58 వేల కోట్లను డివిడెండ్‌గా స్వీకరించినా.. కార్పొరేట్లకు రూ.1.45 లక్షల కోట్ల మేరకు పన్ను రాయితీలు ప్రకటించినా, ఇప్పటికే ఎయిర్ ఇండియా, బీపీసీఎల్, కంటైనర్ కార్పొరేషన్ వంటి వాటిలో పెట్టుబడుల ఉపసంహరణ ప్రకటించినా.. ద్రవ్యలోటు 3.3 శాతం నుంచి 3.8 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలోనే, ద్రవ్య లోటును గత ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యం కంటే ఇంకా తగ్గించాల్సి ఉండగా.. పెంచి చూపించడం దేశ ఆర్థిక పరిస్థితికి దర్పణం పడుతోంది. ఇంకా చెప్పాలంటే.. లోక్‌సభలో ఆమె ప్రసంగం చదువుతుంటే.. చాలా సందర్భాల్లో బీజేపీ సభ్యులు కూడా నిశ్శబ్దంగా వింటూ ఉండిపోయారు. బడ్జెట్ ప్రసంగం తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ నేతలు తప్ప బడ్జెట్‌ను ప్రశంసించేవారే కరువయ్యారు. కాగా, కేంద్రం నుంచి నిధులు రావడం లేదంటూ ఇప్పటికే ఆందోళన చెందుతున్న రాష్ట్ర ప్రభుత్వాలకు మరో చేదు కబురు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాలో 1 శాతం కోత పడింది. ఇప్పటి వరకూ ఉన్న 42 శాతం రాష్ట్రాల వాటాను 41 శాతానికి 15వ ఆర్థిక సంఘం తగ్గించింది. ఈ మేరకు సర్కారుకు మధ్యంతర నివేదికను సమర్పించింది. ఇటు బడ్జెట్ నిరాశ పరచడం.. అటు కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను తగ్గించడంపై ప్రతిపక్ష, ప్రాంతీయ పార్టీల్లో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. బడ్జెట్‌పై ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిందని మండిపడ్డారు.

డిస్కం, రేటు ఇక మీ ఇష్టం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ఇకపై విద్యుత్ కొనుగోలు విషయంలో వినియోగదారులకు స్వేచ్ఛ ఉండబోతోంది. ఏ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (డిస్కం) నుంచి ఎంత రేటుకు విద్యుత్ కొనుగోలు చేస్తారన్నది ప్రజల ఇష్టానికి వదిలేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. బడ్జెట్‌లో నిర్మలా సీతారామన్ ఇందుకు సంబంధించిన కీలక ప్రతిపాదనలు చేశారు. ప్రతీ ఇంటికీ విద్యుత్ కనెక్షన్, ఇరవై నాలుగ్గంటలూ సరఫరా అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అయితే డిస్ట్రిబ్యూషన్ రంగం- మరీ ముఖ్యంగా డిస్కంలు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నాయి. ఈ పరిస్థితి మారాలి. ప్రస్తుత సంప్రదాయక మీటర్ల స్థానే ప్రతీ ఇంట్లో ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలి. మూడేళ్లలోగా ఈ ప్రక్రియ ముగిసేట్లు రాష్ట్రాలు చూడాలి. ఇది జరిగితే తమ సర్వీస్ ప్రొవైడర్‌ను, టారిఫ్‌ను వినియోగదారులు తామే నిర్ణయించుకొనే అవకాశం కలుగుతుంది. డిస్కం సంస్కరణల్లో ఇదో కీలక అంకం. 2020-21 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ రంగానికి రూ 22,000 కోట్ల రూపాయలను కేటాయిస్తున్నాం" అని నిర్మల పేర్కొన్నారు. సౌభాగ్య స్కీం కింద 2.66 కోట్ల కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్ అందించగలిగినట్లు ఆమె చెప్పుకొచ్చారు. పరిమితులను మించి కాలుష్యాన్ని కక్కుతున్న థర్మల్ విద్యుత్కేంద్రాలను మూసెయ్యాలని నిర్ణయించినట్లు కూడా నిర్మల ప్రకటించారు. 10 లక్షల జనాభా దాటిన నగరాలను పాతబడ్డ థర్మల్ విద్యుత్కేంద్రాల నుంచి కాపాడేందుకు రూ 4400 కోట్లతో ఓ పథకాన్ని ప్రారంభించనున్నట్లు కూడా ఆమె వెల్లడించారు.

బడ్జెట్ ప్రతులతో రాష్ట్రపతిని కలిసిన నిర్మల

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్
ఆదివారం 2 ఫిబ్రవరి 2020
www.andhrajyothy.com

2020 బడ్జెట్ 20

టెలి'కామ్'

ప్రతి చేతికీ స్మార్ట్‌ఫోన్ కళ! కానీ, టెలికాం ఆపరేటర్ల పరిస్థితి మాత్రం వెలవెల! ఏజీఆర్ (అడ్జెస్టెడ్ గ్రాస్ రెవెన్యూ) బకాయిలపై వోడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్ దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు గత ఏడాది అక్టోబరులో కొట్టి వేసింది. ఈ తీర్పు సుమారు 15 టెలికాం సంస్థలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇందులో ఐదు సంస్థలే రూ.1.47 లక్షల కోట్ల బకాయి చెల్లించాల్సి ఉంది. వోడాఫోన్ ఐడియా చేతిలో పైసా లేదు. ఆదుకునే వారూ లేరు. హలో... కేంద్రానికి ఈ కష్టాలు వినిపిస్తున్నాయా?



ఆంధ్రకు నిరాశే!

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించారు. ప్రధానంగా రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీల ఊసే ఎత్తలేదు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన జాతీయ విద్యా సంస్థలకు ప్రత్యేక పద్దు కింద నిధులు కేటాయించలేదు. దేశం మొత్తమ్మీద ఉండే సంస్థలకు గంపగుత్తగా నిధులు కేటాయించారు. ఇక ప్రధాన హామీ అయిన ప్రత్యేక హోదా గురించి గానీ.. దాని బదులు ఇస్తామన్న ప్యాకేజీ గురించి గానీ ప్రస్తావించనే లేదు. విభజన చట్టం ద్వారా ఏర్పాటైన రాష్ట్ర రాజధాని అమరావతికి నిధుల్లేవు. వెనుకబడిన ఏడు ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల సమగ్రాభివృద్ధిపై మాట్లాడలేదు. దేశ వ్యాప్తంగా సాగునీటి వసతి కల్పనకు రూ.2.83 లక్షల కోట్లు కేటాయించినా అందులో జాతీయ ప్రాజెక్టు పోలవరం ప్రస్తావనే కనిపించలేదు. నాబార్డు నుంచి రుణం రూపంలో ఇస్తున్నప్పటికీ.. రాష్ట్రప్రభుత్వం ఇంతవరకు పెట్టిన దాదాపు రూ.3,583 కోట్ల రీయింబర్స్‌మెంట్ గురించి, సవరించిన అంచనా వ్యయం ఎక్కడా చెప్పలేదు. 2019-20లో సవరించిన అదనపు బడ్జెట్ కింద పోలవరానికి రూ.1,850 కోట్లు కేటాయించినట్లు చూపగా.. కొత్త బడ్జెట్‌లో అలాంటి ప్రస్తావనే లేదు. కరువు నివారణ కింద రాష్ట్రానికి రూ.200 కోట్లు ప్రతిపాదించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు, విద్యాసంస్థలకు కొంతమేరకు నిధులు కేటాయించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయానికి రూ.60.35 కోట్లు కేటాయించారు. ఇందులో గ్రాస్ బడ్జెటరీ మద్దతు కింద రూ.11.55 కోట్లు, రుణాలపై వడ్డీ చెల్లింపు కోసం హెఫా కింద రూ.3.8 కోట్లు, హెఫా కింద రీపేమెంట్‌కోసం రూ.45 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలోని ఐఐటీ, ఐఐఎం, నిట్, ఐఐఐటీ, ఐఐఎస్ఈఆర్‌లకు ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదు.

విశాఖ-చెన్నై కారిడార్‌కు..

విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి 2019-20 బడ్జెట్‌లో రూ.250 కోట్లు కేటాయించగా.. తాజా బడ్జెట్‌లో రెండు దశల్లో చెరో రూ.300 కోట్లు వంతున కేటాయించారు. విదేశాల నుంచి వివిధ సంస్థల నుంచి తెచ్చిన రుణాలతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. రాష్ట్రానికి 24గంటలపాటు విద్యుత్ సరఫరా చేసే ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో నిరాశే ఎదురైంది. గత ఏడాది రూ.675.61 కోట్లు కేటాయించగా.. కొత్త బడ్జెట్‌లో రూ.470 కోట్లకు సరిపెట్టారు. అది కూడా రెండు దశల్లో ఇస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థకు 2019-20లో రూ.350 కోట్లు కేటాయించగా, కొత్త బడ్జెట్‌లో సుమారు మూడింతలు ఎక్కువగా అంటే రూ.1,000 కోట్లు కేటాయించారు. పట్టణాభివృద్ధి, గ్రామీణ రహదారులకు సంబంధించి ఆంధ్ర, తెలంగాణలకు కలిపి నిధులు కేటాయించడం గమనార్హం. పట్టణాభివృద్ధికి రూ.310 కోట్లు, గ్రామీణ రోడ్లకు రూ.110 కోట్లు ఇవ్వాలని ప్రతిపాదించారు.

కేంద్ర సంస్థల్లో పెట్టుబడులు..

రాష్ట్రంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల కేటాయింపులోనూ అన్యాయం జరిగింది. అరకొర నిధులే కేటాయించారు. గత ఏడాది కంటే బాగా కోత పెట్టారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి గత ఏడాది రూ.1,400 కోట్లు కేటాయించగా.. కొత్త బడ్జెట్‌లో రూ.1,385 కోట్లకే పరిమితం చేశారు. విశాఖపట్నం పోర్టు ట్రస్టుకు రూ.110.7 కోట్లే కేటాయించారు. కాగా.. హిందూస్థాన్ షిప్‌యార్డుకు భారీగా రూ.620 కోట్లు కేటాయించడం గమనార్హం. వడ్డీ రాయితీ కింద 2019-20లాగే ఇప్పుడు కూడా రూ.4.84 కోట్లే కేటాయించారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు కొత్త బడ్జెట్‌లో రూ.5 కోట్లే ప్రతిపాదించారు. మూడు రెట్లు కోత పెట్టారు.

అంతా ప్రశ్నార్థకం!

- హోదా, నిధుల్లో అన్యాయం
- బడ్జెట్ నిరాశ కలిగించింది : బుగ్గన

హైదరాబాద్, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్ అంతా ప్రశ్నార్థకంగా ఉందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రత్యేక హోదా, నిధుల విడుదలలో ఏపీకి అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రానికి కీలకమైన ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు లేకపోవడం నిరాశ కలిగించిందన్నారు. శనివారం హైదరాబాద్‌లోని లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యాసంస్థలకు, కడప ఉక్కు పరిశ్రమకు నిధులు, వెనుకబడిన 7 జిల్లాలకు ప్యాకేజీని కేంద్ర బడ్జెట్ విస్మరించిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. దుగరాజపట్నం రేవునూ పట్టించుకోలేదన్నారు. ఆర్థికమాంద్యం వల్ల రెవెన్యూ రాబడులు రావడం లేదని, రాష్ట్రం రూ.19వేల కోట్ల రెవెన్యూలోటులో ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి ఇబ్బందికర పరిస్థితి నెలకొందని బుగ్గన ఆందోళన వ్యక్తం చేశారు. గోదాముల సామర్థ్యం పెంచడం, ధాన్యలక్ష్మి, కోడ్ సప్లయ్ చైన్, కృషీ ఉడాన్, హార్టికల్చర్‌తో పాటు 112 జిల్లాల్లో ఆస్పత్రుల నిర్మాణానికి వయబులిటీ గ్యాప్ ఫండ్ వంటి పథకాలను స్వాగతిస్తున్నట్లు చెప్పారు.

మీరే తుగ్లక్‌లు: శాసనసభ నిర్ణయాన్ని అడ్డుకుంటామని, మండలిలో తమకు అధికారం ఉందని పదేపదే యనమల బృందం చేసిన ప్రకటనలే మండలి రద్దుకు కారణమయ్యాయని బుగ్గన చెప్పారు. రాష్ట్ర ప్రజల ఆమోదం శాసనసభకు మాత్రమే ఉందని, మండలికి లేదన్నారు. 'వ్యవసాయం దండగ, ఉచిత విద్యుత్ వద్దన్న తుగ్లక్‌లు ఎవరు? ప్రభుత్వ డబ్బుతో నవనిర్మాణ దీక్ష చేసిన తుగ్లక్‌లు ఎవరు? మీరే తుగ్లక్.. దుర్మార్గ తుగ్లక్‌లు. విభజన కారకులే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. పాపిష్టి పనులన్నీ చేసి మా మీద దుమ్మెత్తిపోస్తే ఏం వస్తది' అని ప్రశ్నించారు.

ఏపీకి మొండిచెయ్యి: మంత్రి ధర్మాన

నరసన్నపేట, ఫిబ్రవరి 1: రాష్ట్ర విభజనతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం మరోసారి మొండిచెయ్యి చూపిందని ఆర్‌అండ్‌బీ శాఖమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కేంద్ర బడ్జెట్ నిరుత్సాహపరిచిందన్నారు. జమ్ము, కశ్మీర్‌కు రూ.37వేల కోట్లు ప్యాకేజీ ప్రకటించిన కేంద్రం రాష్ట్రానికి ఏమీ ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టారు. విభజన చట్టంలో హామీగా ఇచ్చిన నిధులు కూడా ఇవ్వకపోవడం తగదన్నారు. రాష్ట్రానికి కొత్త ప్రాజెక్టు వస్తుందని భావించామని, విశాఖ రైల్వేజోన్‌పై స్పష్టత ఇస్తారనుకున్నా అవేవీ నేరవేరలేదన్నారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు ఉత్తరాంధ్రలో ప్రాజెక్టులపై కూడా ఎటువంటి ప్రస్తావన లేకపోవడం నిరుత్సాహాన్ని కలిగించిందన్నారు.

ఇది జగన్ ప్రభుత్వ వైఫల్యం

- ఏ 1, ఏ 2ల డొల్లతనం బయటపడింది
- కేసుల మాఫీపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రయోజనాలపై లేదు
- రాష్ట్ర అవసరాలకు వినతులకన్నా కోర్టు వాయిదాలు ఎగ్గొట్టేందుకే ఎక్కువ లేఖలు
- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రస్తావన ఏది?: టీడీపీ

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): "కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కనీస నిధులు రాబట్టలేకపోవడం వైసీపీ ప్రభుత్వ వైఫల్యమే. కేంద్రం తమ చెప్పుచేతల్లో ఉందని ప్రగల్భాలు పలికిన ఏ1, ఏ2 ల డొల్లతనం దీంతో బట్టబయలయింది. జగన్, విజయసాయిరెడ్డి... 8 నెలల నుంచి కేసుల మాఫీ, స్వప్రయోజనాల కోసం తప్ప ఏనాడూ రాష్ట్ర ప్రయోజనాల కోసం పాటుపడలేదు" అని టీడీపీ విమర్శించింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రత్యేక హోదా, వెనుకబడిన జిల్లాలకు నిధులు సహా రాష్ట్రానికి సంబంధించిన ఒక్క అంశం కూడా లేకపోవడం జగన్ ప్రభుత్వ చేతగానితనమేనని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ఒక్కటంటే ఒక్క కొత్త రైల్వే ప్రాజెక్టును సాధించలేదని, 13 జిల్లాలకు జీవనాడైనా పోలవరానికీ ఒక్క రూపాయి నిధులు రప్పించుకోలేకపోయారని ధ్వజమెత్తారు. 22 మంది ఎంపీలను ఉంచుకుని కేంద్రం మెడలు వంచడమంటే ఇదేనా? అని కళా ఎద్దేవా చేశారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మరో ప్రకటన చేశారు. పక్కనున్న తెలంగాణ రాష్ట్రం సాధించిన మేరకైనా బడ్జెట్‌లో ఏపీకి సాధించలేకపోవడం జగన్, సాయిరెడ్డిల వైఫల్యాన్ని స్పష్టం చేస్తుందన్నారు. జగన్, విజయసాయిరెడ్డిలు ఢిల్లీ వెళ్లేది రాష్ట్రానికి నిధులు సాధించడానికి కాదని తేటతెల్లమవుతుందన్నారు. సీబీఐ కేసులను మాఫీ చేసుకోవడంలో ఉన్న తపన కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు రాబట్టడంలో లేదని వర్ల ఆరోపించారు.

వైసీపీ అసమర్థతతో నష్టం: యనమల

వైసీపీ నేతల అవినీతి, అసమర్థ విధానాల వల్లే రాష్ట్రానికి తీరని నష్టం జరుగుతోందని మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు మండిపడ్డారు. జగన్ తుగ్లక్ చర్యల వల్ల కేంద్ర బడ్జెట్‌లో ఏపికి నిధులు పెద్దగా రాలేదన్నారు. కేంద్ర నిధులు రాబట్టే సామర్థ్యం సీఎం జగన్‌కు లోపించిందన్నారు. రాజధానికి నిధులు వద్దని ప్ర ధానికి ఇచ్చిన వినతిలో జగన్ పేర్కొన్నారని ఆరోపించారు. పీపీఏల రద్దు సరికాదంటూ కేంద్రం హెచ్చరించినా సీఎం జగన్ మూర్ఖంగా ముందుకు సాగారని విమర్శించారు. తాజాగా రాజధానుల నిర్ణయం మరో తుగ్లక్ చర్యన్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్లే కేంద్రం, రాష్ట్రానికి రిక్తహస్తం చూపిందని, దీనిపై జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని యనమల అన్నారు.

మోదీ దగ్గర మెడ వంచేశారు: అచ్చెన్న

22 మంది ఎంపీలనిస్తే కేంద్రం మెడలు వంచుతామన్న జగన్‌కు... మోదీ దగ్గర మెడ సగానికి వంగిపోయిందని ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు విమర్శించారు. ప్రధాని మోదీకి రాష్ట్రానికి అవసరమైన వాటి కోసం వినతుల కన్నా, తన కోర్టు వాయిదాలు ఎగ్గొట్టేందుకే ఎక్కువ లేఖలు రాశారని విమర్శించారు. తన స్వార్థం కోసం జగన్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని మండిపడ్డారు. జగన్ అవినీతి, అసమర్థత వల్ల ఏపీకి తీరని నష్టం జరుగుతోందని ఆరోపించారు. విభజన చట్ట ప్రకారం రావాల్సినవి కూడా రాలేదని మండిపడ్డారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి ఒక్క రూపాయి లేదని విజయవాడ ఎంపీ కేశినేని నాని ట్వి టర్‌లో అసంతృప్తి వ్యక్తం చేశారు. వైసీపీ నేతలపై అక్రమాస్తుల కేసులు ఉన్నాయనీ, అందుకనే కేంద్రం ముందు తోకముడుచుకొంటున్నారనీ టీడీపీ రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ విమర్శించారు. జగన్ ప్రభుత్వం అసమర్థత కారణంగానే నేడు బడ్జెట్‌లో రాష్ట్రానికి సరైన కేటాయింపులు లేక నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు చెందిన 7 జిల్లాల సమగ్రాభివృద్ధికి ఏటా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోగా, కొత్తగా బడ్జెట్‌లో కూడ నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు.

హోదా ప్రస్తావన లేకపోవడం విచారకరం

- జాతీయ ప్రాజెక్టు పోలవరానికీ నిధులు లేవు
- 100 విమానాశ్రయాల్లో మనకెన్నో: విజయసాయిరెడ్డి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): "ఏపీ పునర్విభజన చట్ట ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం బాధాకరం. హోదా ఇచ్చేదాకా కేంద్రంతో పోరాడుతాం. పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం దారుణం" అని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన శనివారం పార్లమెంటు ఆవరణలో విలేకర్లతో మాట్లాడారు. పోలవరం నిర్మాణం కోసం ఖర్చుచేసిన నిధుల ప్రస్తావనగాని, ప్రాజెక్టుకు సవరించిన అంచనా నిధుల గురించిగాని బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం బాధకలిగించిందన్నారు. పోలవరానికి నాబార్డు బ్యాంకు నుంచి రుణం విడుదల కావడానికి ఆలస్యం అవుతున్నందువల్ల బడ్జెట్ నుంచి సహకరించి ఉంటే బాగుండేదన్నారు. దేశం మొత్తంమీద ఇరిగేషన్ కోసం రూ.2.83 లక్షలు, జలజీవ కమిషన్ కింద రూ.3.6 లక్షల కోట్లు కేటాయించినందువల్ల వీటి నుంచి పోలవరానికి నిధులు విడుదల చేయాలని కేంద్రాన్ని పార్లమెంటు సమావేశాల్లో కోరనున్నట్లు తెలిపారు. పునర్విభజన చట్టానికి లోబడి ఏపీలో ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు నిధులు కేటాయించలేదని, ఈ నిధుల విడుదల కోసమూ పోరాడుతామన్నారు. 100 విమానాశ్రయాలను అభివృద్ధి చేస్తామని బడ్జెట్‌లో పేర్కొన్నవాటిలో ఆంధ్రలో ఎన్ని ఉన్నాయో చూడాల్సి ఉందన్నారు.

నవ భారతావనికి పునాది

- మోదీ ఆకాంక్షలకు బడ్జెట్ అద్దం పడుతోంది: పవన్

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్ సరికొత్త భారతావనికి పునాదులు వేస్తోందని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ కొనియాడారు. దేశాన్ని పురోగతి వైపు నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు జనసేన పార్టీ తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికమాంద్యం ప్రభావం భారతదేశంపై ఉన్న గడ్డు పరిస్థితుల్లోనూ కేంద్ర మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ గొప్ప ఆకాంక్షలతో కూడుకున్నదన్నారు. ఈ బడ్జెట్ బలమైన ఆర్థిక ప్రగతిని సాధించేందుకు ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయం, ఉత్పత్తి, నిర్మాణరంగానికి కేటాయించిన నిధులు ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువతకు చాలా అవకాశాలు కల్పిస్తాయన్నారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో ఘోరంగా విఫలమైందని పవన్ ఆరోపించారు. కూల్చివేతలు, రద్దులు, రాజధాని తరలింపులు, ప్రత్యేర్థులను బూతులు తిట్టడంపై పెట్టిన శ్రద్ధ, బడ్జెట్‌ను తెప్పించుకునే అంశంపై పెట్టి ఉంటే కేంద్రం నుంచి రాష్ట్రానికి అదనంగా నిధులు వచ్చేవన్నారు.

వ్యవసాయం శీఘ్ర ప్రగతి: కన్నా

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ అమలుతో వ్యవసాయరంగం శీఘ్ర ప్రగతి సాధిస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మరో అద్భుతమైన బడ్జెట్ అని ట్విటర్‌లో కొనియాడారు. దేశంలో సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనతోపాటు వ్యాపార, నూతన ఉద్యోగ కల్పన, పారిశ్రామిక వృద్ధితో భారత్ వేగంగా 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, కేంద్ర ప్రభుత్వం విద్యా, ఉపాధి రంగాల మీద దృష్టి పెట్టడం సంతోషంగా ఉందని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు నాగోతు రమేశ్ నాయుడు అన్నారు.

అసత్యాలు, అభూతకల్పనల బడ్జెట్

- శైలజానాథ్, తులసిరెడ్డిల విమర్శ

విజయవాడ, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్ మొత్తం అసత్యాలు, అభూత కల్పనలేనని పీసీసీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు తులసీరెడ్డిలు శనివారం ఓ సంయుక్త ప్రకటనలో విమర్శించారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో స్థూలజాతీయ వృద్ధిరేటు 10% ఉంటుందని బడ్జెట్‌లో పేర్కొనడం అసత్యమని ఆరోపించారు. ఆర్థిక సర్వేలో జీడీపీ వృద్ధి రేటు 6 నుంచి 6.5% ఉందని తెలిపారు. ఒక్కరోజు తేడాలో దీన్ని 10 శాతంగా చూపించడంతో బడ్జెట్‌పై విశ్వసనీయత పోయిందన్నారు. ఆర్థిక మంత్రి ప్రసంగం.. ఐసీయూలో ఉన్న రోగి ఒలింపిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన చందంగా సాగిందని ఎద్దేవా చేశారు. ఎల్ఐసీలో పెట్టుబడులను ఉపసంహరించడం చింతామణి నాటకాన్ని తలపించిందన్నారు. ఏపీకి బీజేపీ మరోసారి అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో 40 లక్షల రైతులకు 'ఫసల్ బీమా

- ఆరు జిల్లాల్లో 2 లక్షల సౌర పంపుసెట్లు

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): సాగు సంక్షోభంతో అప్పులపాలవుతున్న అన్నదాతలకు కేంద్రం తీపికబురు చెప్పింది. వ్యవసాయరంగ పునర్వైభవానికి తాజాగా బడ్జెట్‌లో 16 సూత్రాల కార్యాచరణను ప్రకటించింది. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా 6.1 కోట్ల రైతులకు, ఏపీలో దాదాపు 40 లక్షల మంది రైతులకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా పంట నష్టపరిహారం అందించనున్నట్లు ప్రతిపాదించింది. లాభదాయక వ్యవసాయం వైపు రైతులను నడిపించాలని భావిస్తోంది. ఈ క్రమంలో కేంద్ర చట్టాలు అమలు చేసే రాష్ట్రాలకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా దేశంలో నీటి లభ్యత తక్కువగా, కరువు పీడిత ప్రాంతాలుగా ఉన్న 100 జిల్లాలను ఎంపిక చేసిన కేంద్రం... ఏపీలో రాయలసీమలోని 4, ప్రకాశం, నెల్లూరు జిల్లాలను పరిగణనలోకి తీసుకొందని సమాచారం. ఈ ఏడాది కొత్తగా 15 లక్షల మంది రైతులకు సోలార్ పంపులు ఇవ్వాలని నిర్ణయించింది. వీటిలో ఏపీలోని 6 జిల్లాలకు దాదాపు 2లక్షల పంపుసెట్లు కేటాయిస్తుందని అధికారులు అంచనా వేశారు.

జాతీయ సంస్థలకు నిధులేవీ?

- కేంద్రీయ, గిరిజన వర్సిటీలకే కేటాయింపులు
- సెంట్రల్ వర్సిటీకి 60.35 కోట్లు
- ఆంధ్ర, తెలంగాణ ట్రైబల్ వర్సిటీలకు కలిపి 53.80 కోట్లు

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): ఈ దఫా కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ విద్యా రంగానికి నిరాశే మిగిలింది. రాష్ట్రంలో ఏర్పాటుచేసిన జాతీయ విద్యాసంస్థలకు కేంద్రం దాదాపు మొండిచేయే చూపింది. కేవలం రెండు జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలకు మాత్రమే ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. రాష్ట్ర విభజన చట్టం-2014 మేరకు అనంతపురంలో ఏర్పాటైన కేంద్రీయ విశ్వవిద్యాలయానికి రూ.60.35 కోట్లు కేటాయించింది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని గిరిజన విశ్వవిద్యాలయాలకు కలిపి రూ.53.80 కోట్లు ఇస్తున్నట్లు తెలిసింది. విభజన చట్టం ప్రకారం రాష్ట్రంలో ఏర్పాటైన ఐదు జాతీయ విద్యా సంస్థలకు ప్రత్యేకంగా ఎలాంటి కేటాయింపులు చేయకపోవడం గమనార్హం. కేంద్ర బడ్జెట్‌లో విద్యా రంగ అభివృద్ధికి రూ.99,300 కోట్లు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు రూ.3 వేలు కోట్లు కేటాయించడం ద్వారా విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పినప్పటికీ.. రాష్ట్రానికి నయాపైసా రాలేదు. దేశంలోని ఐఐటీలన్నిటికీ కలిపి రూ.7,332 కోట్లు కేటాయించామన్నారు. అందులో తిరుపతి ఐఐటీకి ప్రత్యేకంగా ఎంత కేటాయించారో చెప్పలేదు. తెలంగాణలోని ఐఐటీకి మాత్రం రూ.150 కోట్లు కేటాయించినట్లు తెలిపింది. అలాగే దేశంలోని ఐఐఎంలన్నింటికీ కలిపి రూ.476 కోట్లు కేటాయించింది. విశాఖ ఐఐఎంకు ప్రత్యేకంగా ఎంత ఇస్తున్నారో స్పష్టం చేయలేదు. ఇక ఎన్ఐటీలన్నిటికీ కలిపి రూ.3,885 కోట్లు కేటాయించిన కేంద్రం.. తాడేపల్లిగూడెం ఎన్ఐటీకి ప్రత్యేకంగా ఎంత ఇస్తున్నదో స్పష్టం చేయలేదు. తిరుపతి ఐఐఎస్ఈఆర్ పరిస్థితీ ఇంతే. దేశంలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్‌పీఏ)లకు రూ.275 కోట్లు కేటాయించినా.. విజయవాడ స్కూలుకు కేటాయింపులు చూపలేదు. విద్యారంగ బడ్జెట్ కేవలం రూ.6 వేల కోట్లు మాత్రమే పెరిగింది. 2019-20 బడ్జెట్‌లో రూ.93 వేల కోట్లు కేటాయించగా.. ఈదఫా 99,300 కోట్లకు పెంచారు. నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టినా కేటాయింపులు చేయలేదు. దీంతో రాష్ట్రానికి అన్యాయమే జరిగిందని ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.జోసెఫ్ సుధీర్‌బాబు, ఎం.రఘునాథరెడ్డి పేర్కొన్నారు.

బడ్జెట్‌లో రాష్ట్రానికి షాక్!

- కేంద్ర పన్నుల్లో వాటా తగ్గింపు
- ఆర్థిక శాఖ అధికారుల ఆందోళన

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): ఆర్థిక కష్టాలతో కొట్టుమిట్టాడుతున్న నవ్యాంధ్రకు కేంద్ర బడ్జెట్లో గట్టి షాకే తగిలింది. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంపై పెనుప్రభావం చూపనుంది. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 41 శాతానికి కుదించారు. ఆర్థిక మాంద్యం కారణంగా ఓ వైపు కేంద్రానికి ఆదాయం తగ్గుతోంది. దీనికి తోడు రాష్ట్రాల వాటా కూడా తగ్గడం ఆర్థికశాఖ అధికారులను కలవరపెడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర పన్నుల్లో వాటా కింద రాష్ట్రానికి రూ.34,000 కోట్లు వస్తాయని అంచనా వేశారు. కానీ డిసెంబరు వరకూ కేవలం రూ.12,900 కోట్లే వచ్చాయి. ఈ నిధులు హక్కుగా రాష్ట్రానికి రావలసి ఉన్నా కేంద్రం వద్ద చాలినన్ని నిధుల్లేక తీవ్ర జాప్యం జరుగుతోందని అంటున్నారు. ఈ ప్రభావం ప్రస్తుత ఆర్థిక సంత్సరంతో పాటు వచ్చే బడ్జెట్‌పై నా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని అధికారులు భావిస్తున్నారు. వచ్చే బడ్జెట్‌లో నవరత్నాలన్నీ పూర్తి స్థాయిలో అమలు చేయాల్సి ఉంటుంది. ఈ అరకొర నిధులు ఏమూలకు సరిపోతాయని ప్రశ్నిస్తున్నారు.

అంచనా తప్పింది

- అప్పుతో కలిపి ఆదాయం అంచనా 2.14 లక్షల కోట్లు
- 9 నెలల్లో వచ్చింది 1.12 లక్షల కోట్లు...
- చివరి త్రైమాసికంలో 1.02 లక్షల కోట్ల రాక అనుమానమే
- కేంద్ర పన్నుల్లో గణనీయంగా తగ్గిన రాష్ట్రం వాటా

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బడ్జెట్ బోర్లా పడింది. బడ్జెట్‌లో ఆర్థిక శాఖ వేసిన అంచనాలు ఘోరంగా విఫలమయ్యాయి. కాగ్ వెబ్ సైట్‌లో పేర్కొన్న గణాంకాల ప్రకారం... 12 నెలలకు గానూ రూ. 1.78 లక్షల కోట్ల ఆదాయం(అప్పులు మినహా) వస్తుందని అంచనాలు రూపొందించారు. అప్పులతో కలుపుకుంటే ఆదాయం రూ.2,14,558 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. ఆ అంచనాలకు తగ్గ స్థాయిలోనే భారీగా ఖర్చులు చూపించారు. వాస్తవానికి వచ్చేసరికి ఈ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. మొదటి 9 నెలల్లో వచ్చింది కేవలం రూ.72,322.49 కోట్లు మాత్రమే. అంటే జనవరి, ఫిబ్రవరి మార్చి ఈ 3 నెలల్లో రూ.1.06 లక్షల కోట్ల ఆదాయం రావాలి. ఈ 12 నెలల కాలంలో రూ.35,860 కోట్ల అప్పులు తెచ్చుకుంటామని అంచనాలు బడ్జెట్లో పెట్టారు. కానీ 9 నెలల్లో రూ.40,410 కోట్లు అప్పులు తెచ్చారు. మరో రూ.7,428 కోట్లు అప్పులు తెచ్చేందుకు జనవరిలో కేంద్రం నుంచి అనుమతులు తెచ్చుకున్నారు. ఇందులో ఇప్పటికే రూ.4,000 కోట్లకు పైన తెచ్చివాడారు. ఇన్ని అప్పులు తెచ్చినప్పటికీ జనవరిలో ఓవర్ డ్రాఫ్ట్‌కి వెళ్లారు. జనవరి 13న రూ.2,000 కోట

కెనిన్ కొత్త క్వీన్

ప్రత్యర్థితో పోల్చుకుంటే అనుభవం తక్కువ.. అందునా తొలి గ్రాండ్‌స్లామ్ ఫైనల్.. అయితే రెండు సానుకూల అంశాలతో ఆమె తుది సమరంలోకి అడుగు పెట్టింది. సెమీస్‌లో వరల్డ్ నెంబర్ వన్ ఆష్లీ బార్టీకి షాకివ్వడం ఒకటైతే, ప్రత్యర్థితో గతంలో తలపడినప్పుడు తనదే విజయం కావడం రెండోది. కానీ ఫైనల్లో మొదటి సెట్ చేజార్చుకుంది.. అయినా బెదరలేదు. టైటిలే లక్ష్యంగా నిర్దేశించుకున్న ఆమె విజృంభించింది. తదుపరి రెండు సెట్లను అలవోకగా నెగ్గి తొలి గ్రాండ్‌స్లామ్‌ను దక్కించుకొని రికార్డు సృష్టించింది 21 ఏళ్ల సోఫియా కెనిన్.

సోఫియా కెనిన్

ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో ముగురుజాకు షాక్

తొలి గ్రాండ్‌స్లామ్ గెలిచిన సోఫియా

2 షరపోవా (20 ఏళ్లు) తర్వాత ఆస్ట్రేలియన్ ఓపెన్ నెగ్గిన రెండో పిన్న వయస్కురాలు సోఫియా కెనిన్ (21 ఏళ్లు).

2013 ఫైనల్లో లి నాపై తొలి సెట్ కోల్పోయి అజరెంకా విజేతగా నిలిచిన తర్వాత మళ్లీ అదే రీతిలో ట్రోఫీ అందుకున్న రెండో క్రీడాకారిణి కెనిన్.

ముగురుజాపై గెలవడం సోఫియాకిది రెండోసారి.

మెల్‌బోర్న్: అమెరికాకు చెందిన 14వ సీడ్ సోఫియా కెనిన్ అనుకున్నది సాధించింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ అందుకోవడం ద్వారా తన చిన్ననాటి కలను సాకారం చేసుకుంది. శనివారం జరిగిన ఫైనల్లో కెనిన్ 4-6, 6-2, 6-2తో రెండు గ్రాండ్‌స్లామ్‌ల విజేత గార్బిన్ ముగురుజా (స్పెయిన్)ను కంగుతినిపించింది. రాడ్‌లావెర్ ఎరీనాలో 2 గంటల 3 నిమిషాలు జరిగిన ఫైనల్లో కెనిన్ తొలి సెట్‌లో ఓడింది. మొదటి సెట్‌లో ముగురుజా 4-2 ఆధిక్యం ప్రదర్శించినా..ఆ తర్వాత ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసిన కెనిన్ 4-4తో సమం చేసింది. కానీ 5-4 వద్ద కెనిన్ సర్వీస్ బ్రేక్ చేసిన ముగురుజా ఆధిక్యాన్ని కాపాడుకొని తొలిసెట్ సొంతం చేసుకుంది. సెట్ కోల్పోయినా దూకుడు తగ్గని కెనిన్.. తన పవర్ గేమ్‌కు బేస్‌లైన్ ఆటను జోడించి ప్రత్యర్థిని బెంబేలెత్తించింది. అదేఊపులో మిగతా రెండుసెట్లను అలవోకగా నెగ్గి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. మ్యాచ్‌లో రెండు ఏస్‌లు సంధించిన కెనిన్.. 28 విన్నర్లు కొట్టింది. ఇక ఏకంగా 9 ఏస్‌లు వేసిన ముగురుజా.. 32 విన్నర్లు కొట్టి 45 అనవసర తప్పిదాలకు పాల్పడింది.

ముగురుజా

డబ్ల్యూటీఏ ర్యాంకింగ్స్‌లో ఇప్పటిదాకా 14వ ర్యాంక్‌లోనున్న కెనిన్.. తాజా ప్రదర్శనతో ఏడో స్థానానికి చేరనుంది. అంతేకాదు.. అమెరికా నెంబర్‌వన్‌గా ఉన్న సెరెనాను పక్కకునెట్టి ఆ దేశ టాప్ ర్యాంకునూ చేజిక్కించుకోనుంది.

సంచలన కెర

సోఫియా కెనిన్ రష్యాలో జన్మించింది.. ఆమె పుట్టిన కొద్దినెలలకే తల్లిదండ్రులు అలెగ్జాండర్, లెనా కనిన్ అమెరికా వలస వచ్చారు. ట్యాక్సీ డ్రైవర్ అయిన అలెగ్జాండర్ టెన్నిస్ ప్లేయర్ కూడా. తండ్రిని చూసి స్ఫూర్తి పొందిన సోఫియాకు ఆయనే తొలి గురువు. ఐదేళ్లకే టెన్నిస్ రాకెట్ చేతబట్టి కెనిన్ మెరుగైన శిక్షణ కోసం న్యూయార్క్‌నుంచి ఫ్లోరిడా చేరింది. అక్కడ టెన్నిస్ ట్రెయినింగ్ తీసుకోవడంతోపాటు టెలివిజన్ షోలలో పాల్గొనడం ద్వారా ఫ్లోరిడా రాష్ట్రంలో సోఫియా పాపులర్ అయింది. శిక్షణ సమయంలోనే అమెరికన్ స్టార్లు రాడిక్, మెకెన్రో, వీనస్ విలియమ్స్‌లతో కలిసి ఆడింది. ఏడేళ్ల వయస్సులో యునైటెడ్ స్టేట్స్ టెన్నిస్ అసోసియేషన్ బాలికల అండర్-10 కేటగిరీలో సత్తా చాటిన కెనిన్.. ఆ విభాగంలో ఫ్లోరిడా రాష్ట్రంలో నెంబర్‌వన్‌గా నిలిచింది. 2013లో 14 ఏళ్ల వయస్సులో ఐటీఎఫ్ సర్క్యూట్‌లో ప్రొఫెషనల్ కెరీర్ ప్రారంభించింది. ఇప్పటివరకు రెండు ఐటీఎఫ్, రెండు డబ్ల్యూటీఏ టైటిల్స్ గెలిచింది. 2015లో యూఎస్ ఓపెన్‌తో గ్రాండ్‌స్లామ్ అరంగేట్రం చేసింది. ఇప్పుడు తొలి మేజర్ టైటిల్‌ను అందుకుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ నెగ్గిన రెండో పిన్న వయస్కురాలిగా తన ఆరాధ్య క్రీడాకారిణి షరపోవా తర్వాతి స్థానంలో కెవిన్ నిలవడం విశేషం.

(ఆంధ్రజ్యోతి క్రీడా విభాగం)

ఆస్ట్రేలియన్ ఓపెన్

పురుషుల సింగిల్స్ ఫైనల్ నేడు

జొకోవిచ్ X థీమ్

(మ.2 నుంచి సోనీ సిక్స్‌లో..)

భారత్ X ఆస్ట్రేలియా

మహిళల ముక్కోణపు సిరీస్

(ఉ. 8.30 నుంచి సోనీ ఈఎస్‌పీఎన్‌లో..)

గెలిస్తే చరిత్రే!

- క్లీన్‌స్వీప్‌పై కన్నేసిన భారత్
- న్యూజిలాండ్‌తో ఆఖరి టీ20 నేడు

మ. 12.30 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో..


కోహ్లీ

మౌంట్ మాంగనూ: రెండు వరుస 'సూపర్' విజయాలతో ఊపు మీదున్న భారత జట్టు ఇప్పుడు ప్రపంచ రికార్డుపై కన్నేసింది. ఇప్పటిదాకా ఏ జట్టు కూడా ఐదు టీ20ల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది లేదు. ఈ అరుదైన ఘనత సాధించేందుకు కోహ్లీ సేనకు ఒక్క విజయం చాలు. హ్యాట్రిక్ విజయాలతో సిరీస్‌ను ఇప్పటికే ఖాతాలో వేసుకున్న భారత్ ఆదివారం నాటి చివరి మ్యాచ్‌లోనూ జోరు చూపాలనుకుంటోంది. నామమాత్రమైన ఈ మ్యాచ్‌లో భారత లైనప్‌లో మరిన్ని మార్పులు ఉండే అవకాశం ఉంది. ఇక కివీస్ పరిస్థితి దయనీయంగా ఉంది. ఎంత పోరాడినా భారత్ ముందు నిలవలేకపోతోంది. రెండు మ్యాచ్‌లను టైగా ముగించినా వారికి దక్కిందేమీ లేదు.ఈ చివరి మ్యాచ్‌లోనైనా ఒత్తిడిని అధిగమిస్తూ భారత్‌కు ఓటమి రుచి చూపించాలని కివీస్ భావిస్తోంది. స్వదేశంలో జరిగిన మూడు అంతకన్నా ఎక్కువ మ్యాచ్‌ల ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో ఈ జట్టు వరుసగా అన్ని మ్యాచ్‌లను ఎన్నడూ ఓడలేదు.

పంత్ వస్తాడా?: టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని తుది కూర్పుపై ఓ అంచనాకు వచ్చేందుకు భారత్‌కు మరో అవకాశమిది. నాలుగో మ్యాచ్‌లో శాంసన్, సుందర్, సైనీలను తీసుకున్నా ఎవరూ రాణించలేదు. ఇక ఈ మ్యాచ్‌లోనూ లైనప్‌లో మార్పులుండే చాన్సుంది. ముఖ్యంగా రిషభ్ పంత్‌ను ఆడించే అవకాశం ఉంది. అయితే అతడి కోసం రాహుల్, దూబేలలో ఎవరికి విశ్రాంతిని స్తారో చూడాలి. మిడిలార్డర్‌లో చోటుకోసం పంత్ నిరూపించుకోవాల్సి ఉంది. స్పిన్నర్ కుల్దీప్ కూడా ఇప్పటిదాకా ఆడలేదు. చాహల్‌ను తప్పించి అతడిని ఆడించవచ్చు. కోహ్లీ రెస్ట్ తీసుకుంటే రోహిత్ జట్టును నడిపిస్తాడు.

టెస్ట్ సిరీస్‌కు పాండ్యా దూరం

న్యూఢిల్లీ: న్యూజిలాండ్‌తో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌కు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా దూరమయ్యాడు. గాయం నుంచి కోలుకోలేదని, అతడింకా మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించలేదని బీసీసీఐ స్పష్టం చేసింది. అయితే ఈ టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టును ఇంకా ప్రకటించాల్సి ఉంది. పాండ్యా అందుబాటులో ఉండేదీ? లేనిదీ తేలకపోవడంతోనే జట్టు ఎంపిక ఆలస్యమైంది. అయితే కివీస్ టూర్‌కే కాకుండా మార్చిలో దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్ కూడా పాండ్యా దూరమయ్యే చాన్సుంది. సర్జరీ తర్వాత మెడికల్ రివ్యూ కోసం ఎన్‌సీఏ ఫిజియో ఆశిష్ కౌశిక్‌తో కలిసి పాండ్యా లండన్ వెళ్లాడు. అక్కడి స్పైనల్ సర్జన్ జేమ్స్ అలిబోన్ సూచన మేరకు పాండ్యాను సిరీస్‌కు దూరంగా ఉంచాలని బీసీసీఐ నిర్ణయించింది. వెన్నునొప్పితో బాధపడుతున్న పాండ్యాకు గతేడాది అక్టోబరులో శస్త్రచికిత్స జరిగింది.

బడ్జెట్‌లో క్రీడలకు రూ. 2826 కోట్లు

న్యూఢిల్లీ: కేంద్ర బడ్జెట్‌లో క్రీడారంగ కేటాయింపులు స్వల్పంగా పెరిగాయి. శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2020-21 వార్షిక బడ్జెట్‌లో క్రీడలకు రూ. 2826.92 కోట్లను కేటాయించారు. గతేడాదితో పోల్చితే ఇది రూ. 50 కోట్లు అధికం. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఖేలో ఇండియాకు నిరుడు రూ. 312.42 కోట్లు కేటాయించగా.. దాన్ని ఈసారి రూ. 890.42 కోట్లకు పెంచారు. అంటే ఖేలో ఇండియాకు నిధులు గతంలోకన్నా రూ. 578 కోట్లు ఎక్కువ. ఈ ఏడాది ఒలింపిక్స్ జరగనున్నా.. ఇతర విభాగాల కేటాయింపుల్లో మాత్రం కోత వేశారు. జాతీయ స్పోర్ట్స్ ఫెడరేషన్ కేటాయింపులను రూ. 300.85 కోట్ల నుంచి రూ. 245 కోట్లకు తగ్గించారు. క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలను రూ. 111 కోట్ల నుంచి రూ. 70 కోట్లకు కుదించారు. సాయ్‌కు ఇచ్చే నిధులను రూ. 615 కోట్ల నుంచి రూ. 500 కోట్లకు, 2010 కామన్వెల్త్ గేమ్స్-సాయ్ స్టేడియాల మర్మతుల మొత్తాన్ని రూ. 96 కోట్ల నుంచి రూ. 75 కోట్లకు తగ్గించారు. క్రీడాకారుల సహాయ నిధికి రూ. 2 కోట్లు, జమ్మూ కశ్మీర్‌లో క్రీడాభివృద్ధికి రూ. 50 కోట్లను యథాతథంగా కొనసాగించనున్నారు. లక్ష్మీ బాయి జాతీయ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్‌కు ఇచ్చే మొత్తం రూ. 5 కోట్లు పెరిగి రూ. 55 కోట్లు కానుంది.

'పారాలింపిక్ కమిటీ' అధ్యక్షురాలిగా దీపా మాలిక్

న్యూఢిల్లీ: భారత పారాలింపిక్ కమిటీ (పీసీఐ) అధ్యక్షురాలిగా ప్రముఖ అథ్లెట్ దీపా మాలిక్ ఏకగ్రీవంగా ఎన్నికైంది. అయితే, ఎన్నికలకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. దీంతో కోర్టు ఉత్తర్వులకు లోబడి ఫలితాలు ఉంటాయని రిటర్నింగ్ అధికారి తెలిపారు. 49 ఏళ్ల దీప 2016 రియో పారాలింపిక్స్ షాట్‌పుట్ విభాగంలో రజత పతకం సాధించింది. జనరల్ సెక్రటరీగా గురుశరణ్ సింగ్, కోశాధికారిగా మహాదేవ ఎన్నికయ్యారు. జాతీయ స్పోర్ట్స్ కోడ్‌ను ఉల్లంఘించినందుకు పీసీఐ గుర్తింపును క్రీడా మంత్రిత్వ శాఖ రద్దు చేసింది. అయితే, ఎన్నికలు చట్టబద్ధమేనని కోర్టు భావిస్తే.. పీసీఐకు మళ్లీ గుర్తింపు రానుంది.

సెమీస్‌కు చెన్నై, వారియర్స్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ (పీబీఎల్)లో నార్త్ ఈస్ట్రన్ వారియర్స్, చెన్నై సూపర్‌స్టార్స్ సెమీస్‌కు దూసుకెళ్లాయి. శనివారం జరిగిన మ్యాచ్‌లో నార్త్ ఈస్ట్రన్ వారియర్స్ 5-0తో పుణె 7 ఏసెస్‌పై విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో చెన్నై సూపర్‌స్టార్స్ 4-3తో అవధె వారియర్స్‌పై గెలిచింది.

కివీస్ 'ఎ' 567/7 డిక్లేర్

క్రైస్ట్‌చర్చ్: భారత్ 'ఎ' జట్టుతో జరుగుతున్న తొలి అనధికార టెస్టులో కివీస్ 'ఎ' భారీ స్కోరు సాధించింది. డేన్ క్లీవర్ (196), చాప్‌మన్ (114) శతకాలతో చెలరేగగా తమ తొలి ఇన్నింగ్స్‌లో 160.3 ఓవర్లలో 7 వికెట్లకు 562 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ఆతర్వాత మూడో రోజు శనివారం ముగిసేసరికి భారత్ 'ఎ' తమ రెండో ఇన్నింగ్స్‌లో 37 ఓవర్లలో 2 వికెట్లకు 127 పరుగులు చేసింది. ఇంకా 219 పరుగులు వెనకబడి ఉండగా క్రీజులో ప్రియాంక్ పాంచల్ (67), గిల్ (33) ఉన్నారు.

ఉరిపై ఉద్దేశపూర్వక జాప్యం

- నిర్భయ దోషుల చేతిలో చట్టం దుర్వినియోగం: కేంద్రం
- ఉరి స్టేపై ఢిల్లీ హైకోర్టులో సవాల్
- వినయ్ క్షమాభిక్షకు రాష్ట్రపతి తిరస్కారం
- జాప్యం తీరుపై చర్చ జరగాలి: కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: నిర్భయ హత్యాచార కేసు దోషుల ఉరి శిక్ష అమలుపై విచారణ కోర్టు స్టే విధించడాన్ని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ హైకోర్టులో సవాలు చేసింది. శనివారం ఉదయమే నలుగురు దోషులనూ ఉరి తీయాల్సి ఉండగా, వారిలో ఒకడైన వినయ్ శర్మ క్షమాభిక్ష పిటిషన్ రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో విచారణ కోర్టు శుక్రవారం ఉరి అమలుపై స్టే విధించిన విషయం తెలిసిందే. దీన్ని సవాలు చేస్తూ కేంద్ర హోంశాఖ శనివారం ఢిల్లీ హైకోర్టులో అత్యవసర విచారణ నిమిత్తం పిటిషన్ దాఖలు చేసింది. నిందితులు ఉద్దేశ పూర్వకంగానే తమ అభ్యర్థనలు దాఖలు చేయడంలో జాప్యం చేస్తున్నారని, చట్టం ప్రక్రియను దుర్వినియోగం చేస్తున్నారని, కోర్టులను, న్యాయవ్యవస్థను అపహాస్యం చేస్తున్నారని కేంద్రం ఆ పిటిషన్‌లో పేర్కొంది. దేశం సహనాన్ని నిందితులు పరీక్షిస్తున్నారని, ఇది దేశ చరిత్రలో ఓ కళంకంగా మిగిలిపోతుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దీనిపై వైఖరి తెలియజేయాలంటూ నలుగురు దోషులకూ, జైళ్లశాఖ డీజీకి, తీహార్ జైలు అధికారులకు జస్టిస్ కె.సురేశ్ నోటీసులు జారీ చేశారు. ఆదివారం విచారణ కొనసాగనుంది. మరోవైపు దోషుల్లో ఒకడైన వినయ్ శర్మ క్షమాభిక్ష పిటిషన్‌ను శనివారం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తిరస్కరించారు. ఈ పరిణామం అనంతరం మరో దోషి అక్షయ్ ఠాకూర్ క్షమాభిక్ష కోసం శనివారం రాష్ట్రపతిని ఆశ్రయించారు. నలుగురు దోషులూ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. వారిలో ముఖేశ్ సింగ్ ఇప్పటికే క్షమాభిక్షకు అన్ని ప్రయత్నాలూ పూర్తి చేసి విఫలమయ్యాడు. తాజాగా వినయ్ పిటిషన్‌ను కూడా రాష్ట్రపతి తిరస్కరించిన నేపథ్యంలో దోషులను ఉరి తీసేందుకు తేదీ నిర్ణయించాలని తీహార్ జైలు అధికారులు పాటియాలా హౌస్ కోర్టును ఆశ్రయించనున్నట్టు జైళ్లశాఖ డీజీ సందీప్ గోయల్ చెప్పారు. కాగా, దోషులను ఉరి తీసేంత వరకూ తన పోరాటం కొనసాగుతుందని నిర్భయ తల్లి ఆశాదేవి స్పష్టం చేశారు. దోషుల మరణశిక్షను సుప్రీంకోర్టు సమర్థించిన తర్వాత కూడా ఉరిశిక్ష అమలులో జాప్యం జరుగుతున్న తీరుపై చర్చ జరగాలని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. క్షమాభిక్ష పిటిషన్ తిరస్కరణకు, ఉరి అమలుకు 14 రోజుల వ్యత్యాసం ఉండాలి, ఒకే కేసులో దోషులకు విడివిడిగా మరణశిక్ష అమలు చేయకూడదు తదితర నిబంధనల కారణంగా ఉరి అమలుపై జాప్యం జరుగుతోంది.

వూహాన్ నుంచి క్షేమంగా..

ఢిల్లీకి 324 మంది భారతీయులు

- ఆరుగురికి తీవ్రజ్వరం.. చైనాలో నిలిపివేత
- తిరిగొచ్చిన 211మంది విద్యార్థులు
- అందరినీ సైన్యం క్వారంటైన్‌కు..
- 2వారాలపాటు ప్రత్యేక పర్యవేక్షణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 : కరోనా గుప్పిట వణికిపోతున్న చైనాలో చిక్కుబడ్డ భారతీయులతో బయలుదేరిన ఎయిరిండియా ప్రత్యేక విమానం శనివారం ఉదయం ఢిల్లీ విమానాశ్రయంలో దిగింది. అప్పటిదాకా ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొన్న ప్రయాణికులు మనదేశ గాలి సోకగానే 'హమ్మయ్య..' అంటూ గట్టిగా ఊపిరి పీల్చుకొన్నారు. ఈ విమానంలో 324 మంది స్వదేశంలో అడుగుపెట్టారు. వీరిలో ముగ్గురు పిల్లలు, కరోనా బయటపడిన వూహాన్ సహా చైనాలోని వేర్వేరు యూనివర్సిటీల్లో చదువుతున్న 211 మంది విద్యార్థులు ఉన్నారు. తీవ్రంగా జ్వరం కాస్తున్న ఆరుగురిని వూహాన్‌లోనే చైనా అధికారులు ఆపివేశారు. వారిని ఐసొలేషన్ సెంటర్‌కు తరలించి.. మిగతావారిని మాత్రమే దేశం దాటనిచ్చారు. రామ్‌మనోహర్ లోహియా ఆస్పత్రికి చెందిన ఐదుగురు వైద్యులు, ఎయిరిండియాకు చెందిన పారామెడికల్ సిబ్బంది వీరందరినీ వెంట పెట్టుకొని వచ్చారు. విమానాశ్రయంలో దిగగానే ఎయిర్‌పోర్టు హెల్త్ అథారిటీ, సైనికదళాల వైద్యసేవల విభాగం అధికారులు వారందరికీ కరోన్ వైరస్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఢిల్లీకి సమీపంలోని మనేసర్‌లోని క్వారంటైన్‌కు తరలించారు. సైన్యం ఏర్పాటుచేసిన ఈ ప్రత్యేక వసతిలో వారిని రెండు వారాలపాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతారు. కరోనా ప్రభావాన్ని బట్టి మూడు భాగాలుగా వీరిని విభజిస్తారు. వైరస్ సోకిందన్న అనుమానం కలిగితే కంటోన్మెంట్ బేస్ ఆస్పత్రిలోని ఐసొలేషన్ వార్డుకు తరలిస్తారు. జ్వరం, జలుబు లాంటి లక్షణాలు లేకున్నా.. వైరస్ వ్యాప్తి కేంద్రాలయిన జంతువుల, చేపల ఆహార మార్కెట్లలో సంచరించినట్టు గుర్తించినవారిని క్వారంటైన్‌లోనే ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచుతారు. శాంపిల్స్‌లో ఏమీ తేలని, చైనాలోనూ అనుమానాస్పద స్థలాల్లో సంచరించని వారిని క్వారంటైన్‌లో సాధారణ పరిశీలనలో ఉంచుతారు. కాగా, మరికొంతమంది భారతీయులను చైనా నుంచి తీసుకురావడానికి మరో ప్రత్యేక విమానం శనివారం బయలుదేరి వెళ్లింది. ప్రత్యేక విమానం కేటాయించి, తరలింపులో సహకరించిన చైనాకు కేంద్ర విదేశాంగ శాఖ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది. కాగా, ఈ వైరస్ బారినపడి చైనాలో ఇప్పటిదాకా 259 మంది మరణించారు. మరో 11,791 మందిలో కరోనా లక్షణాలను గుర్తించారు. వీరిలో 1,795మంది ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని చైనా జాతీయ ఆరోగ్య సంస్థ తెలిపింది. శుక్రవారం నాటికి చైనాలోని వేర్వేరు ఆస్పత్రుల్లో మొత్తం 17,988 అనుమానిత కేసులు నమోదయ్యాయి. భారత్ సహా చైనా బయటి దేశాల్లో ఇప్పటిదాకా 124 మందిలో కరోనా వైరస్‌ను గుర్తించారు. మనదేశంలో తొలి కేసు కేరళలో నమోదయింది.

వూహాన్ నుంచి ఢిల్లీకి చేరిన భారతీయులు

మూతపడిన ఆపిల్

అంతర్జాతీయ కార్పొరేట్ రంగాన్నీ కరోనా కలవరపెడుతోంది. చైనాలోని తమ కార్యకలాపాలను ఈ నెల 9 వరకు తాత్కాలికంగా ఉపసంహరించుకొంటున్నట్టు కార్పొరేట్ దిగ్గజం 'ఆపిల్' ప్రకటించింది. అక్కడి తమ ఆఫీసులు, స్టోరులు, కాంటాక్టు సెంటర్లను మూసివేస్తున్నట్టు వెల్లడించింది. ఆపిల్ స్టోరులకు ఉత్పత్తులన్నీ ఎక్కువగా వూహాన్ నుంచే వస్తున్నాయి.

షాహీన్‌బాగ్‌లో గాల్లోకి యువకుడి కాల్పులు

- సీఏఏ వ్యతిరేక ఆందోళన వేదిక పరిసరాల్లో ఘటన

కపిల్ గుజ్జర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: షాహీన్‌బాగ్‌లో సీఏఏ-వ్యతిరేక ఆందోళన జరుగుతున్న ప్రదేశంలో శనివారం సాయంత్రం ఓ యువకుడు గాల్లోకి కాల్పులు జరిపాడు. అక్కడి నిరసన వేదికకు 250 మీటర్ల దూరంలోని పోలీసు బారికేడ్లకు సమీపంలో నిలబడి... తుపాకీ తీసి 'హిందూ దేశం జిందాబాద్' అని అరుస్తూ రెండు రౌండ్లు గాల్లోకి కాల్చాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వెంటనే పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో అతను "మా దేశంలో కేవలం హిందువుల మాటే చెల్లుతుంది. ఇంకెవరి మాట చెల్లదు" అంటూ అరిచాడు. నిందితుడి వయసు పాతికేళ్లు ఉంటుంది. తన పేరు కపిల్ గుజ్జర్ అని, ఊరు ఉత్తరప్రదేశ్‌లోని దల్లూపురా అని పోలీసులకు తెలిపాడు. స్థానిక కాంట్రాక్టర్ ఒకరు తుపాకీతో వచ్చి ఇక ఆందోళనను విరమించాలని అడిగిన కొద్ది రోజులకే తాజా ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. నెల రోజులకు పైగా షాహీన్ బాగ్‌లో సీఏఏకు వ్యతిరేకంగా ఆందోళన కొనసాగుతోంది. గురువారం జామియా మిలియా ఇస్లామియా వద్ద సీఏఏపై నిరసన తెలియజేస్తున్నవారిపై ఓ మైనర్ కాల్పులు జరపడం తెలిసిందే. షాహీన్‌బాగ్ ఘటనపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. షూటర్ మారాడు తప్ప అప్పుడు 1948లో(నాథూరాం గాడ్సే) ఇప్పుడు 2020లో ట్రిగ్గర్ నొక్కుతున్నది 'గోలీ మారో' అనే భావజాలమేనని కాంగ్రెస్ ప్రతినిధి జైవీర్ షెర్గిల్ ఆరోపించారు. కాగా, షాహీన్‌బాగ్ ఉద్యమకారులతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ వెల్లడించారు.

'గోరఖ్‌పూర్' డాక్టర్ మళ్లీ జైలుకు

అలీగఢ్, ఫిబ్రవరి 1: ఉత్తరప్రదేశ్‌లో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన పిల్లల వైద్యుడు కఫీల్ ఖాన్‌ను మథుర జైలుకు తరలించారు. అలీగఢ్ వర్సిటీలో జరుగుతున్న సీఏఏ వ్యతిరేక ప్రదర్శనల్లో డిసెంబరు 12న కఫీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ కేసు నమోదైంది. 14రోజుల రిమాండ్‌కు యూపీలోని కోర్టు ఆదేశించగా, తొలుత అలీగఢ్ జైలుకు, ఆ తరువాత గంట లోపే మథురకు తరలించారు.

పాక్‌లో మిడతలపై యుద్ధం

ఇస్లామాబాద్: పంటలను పెద్దఎత్తున నాశనం చేస్తున్న మిడతల దండుపై పాక్ సర్కారు యుద్ధం ప్రకటించింది. వ్యవసాయ ఉత్పత్తులకు ప్రధానమైన పంజాబ్ ప్రావిన్స్ ప్రాంతం కొన్ని దశాబ్దాలుగా కీటకాల దాడులతో అతలాకుతలమవుతోంది. ఈ సమస్యను పరిష్కరించే దిశగా జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించింది.

ఆధార్ ఉంటే పాన్ కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ఐటీ రిటర్నుల దాఖలులో కీలకమైన పాన్‌కార్డు కావాలంటే అందుకు దరఖాస్తు చేసుకోవాలి. అది కొంచెం సమయం పట్టే ప్రక్రియ. అయితే.. పాన్‌కు బదులుగా ఆధార్‌ను సమర్పించేందుకు గత ఏడాది అవకాశమిచ్చిన కేంద్రం ఈసారి మరొక అడుగు ముందుకు వేసింది. పాన్‌ను సులభంగా ఇచ్చేందుకు ఆధార్‌ను ఆధారం చేసుకునేందుకు సిద్ధమైంది. అంటే.. ఆధార్ నంబరు ఆధారంగా ఎలాంటి దరఖాస్తునూ నింపాల్సిన అవసరం లేకుండా పాన్‌ను కేటాయించే వ్యవస్థను త్వరలో ప్రవేశపెట్టనున్నట్టు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అలాగే.. సహకార సంఘాలపై ప్రస్తుతం 30 శాతంగా ఉన్న పన్నును 22 శాతానికి (సర్‌చార్జి, సెస్ అదనం) తగ్గించారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.